పోని నీవు చెప్పినా కేమి నష్టము? నామునకేమియు . . . కోటి కో[illegible] భక్తి. మూలములును [illegible] మహానుభావాయములు లేవు. సూర్యుని ప్రతిమాపము నాహృదయాంతర్యమున నెల్లప్పుడును ప్రకాశించుచునే యుండును. అతని బూజించుకొనుచు నాజన్మమును సార్థకపఱచు కొందును. తమునను నానామని నిజస్వరూపమును సందర్శించి మాన్పుచు న్నను, నీవు చేసిన పాపచరిత్రము నొకనాఁడు బహిర్గాటించి సమస్తజనస -ము లోకమునకు వెల్లడించుటకును ప్రయత్నింతును. అంతియ కాని ధనా శచే గాదో" అని పల్కి, మనస్సున నొకసారి భర్తకు నమస్కరించి చిన్నాలున నటనుండి వెడలిపోయెను.

ఆయోగిని ప్రసంగించునంతకాలమును నారాయణరావు స్తంభాకృతి వహించియుండెను. అది విన్నవ్వు డతని దేహము హృదయముతోఁగూడ జలదరించెను. కనులనుండి [illegible] కన్నీటిబిందువులను బహిరంగము సేయ నారంభించెను. కాని రామామణి చూడకుండ వానిని తుడిచికొని ధైర్యము వహించెను. రామామణి ధైర్యవతి యైనను చంచలితహృదయ కాకపోలేదు. [illegible] గడియకాలము నాసమయముదాఁకా [illegible] నిట్టూర్పులచే హృదయసంతాపముల వెల్లడించుచుఁ గూర్చుండెను. అంత నారాయణరావు ధైర్యము తెచ్చుకొని వికలహృదయ యగు రామామణిని జూచి "ప్రియురాలా! ఆమె మొదటనే పిచ్చిది. అట్టి నామె మఱింత భ్రాంతచిత్త యైనది. అట్టివారిమాటలను లెక్కించుకొనరాదు" అని పల్కి యామెతో లోనికిఁ బోయెను.

ఒకనాఁడు కుటుంబరావును శ్యామలరావును నీక్రిందివిధమున సంభాషించిరి.

కు:—శ్యామలా మనప్రయాసము వ్యర్థమైనది. [illegible] నగుకార్య మంతయును చెడిపోయినది.

శ్యా:—అవును. అందులకే నేనును విచారించుచున్నాను. ఆగోపాలరా వంతసాహసించు నని యనుకొనలేదు.

కు:—నేను గృహపరిశీలనమునకై పోక యున్నచో నిట్లు జరిగి యుండక పోవును.

శ్యా:—అవును. మీరు పోకున్నచో గోపాలరావుసాహసమునకుఁ బ్రతిక్రియ నెట్లు చేసి యుందును. అయినను నేఁను [illegible]వించి యుందును. వానివలన మనకార్యము సఫలమగును నే నైన నూహింపలేను. వాఁడు చూపినసాహసమునకు నిర్ఘాంతపోయి వానిని బాధించితిని. కాని వాఁడు విషము నను మన్నట్టుమాత్రము గ్రహింపలేక పోతిని. వాఁ డట్టిఘోర మాచరించు నని స్వప్నమందైనను దలంచి యుండలేదు. అప్పటికిని వాఁడు నమాలు చుండుటల చూచి దేమని యడిగితిని. క్షిప్తి యని వాఁడు ప్రత్యుత్తర మిచ్చెను. సత్య మని నమ్మి యూరకుంటిని. అదినేఁడు మిక్కిలి ప్రమాదించినది.

కు:—వాని కది యెట్లు లభించినది? ఎవ్వరైనను దెచ్చి వాని కావిషము నిచ్చినారా? లేక యది వానియొద్దనే యున్నదా?

శ్యా:—వాని కెవ్వరు నియ్యలేదు. బాధప్రాపునఁ బోవుచున్న వాఁడు పిరపిన్నులనే వాఁడు తనమొలనుండి యెట్లో సంగ్రహించి నోట

[illegible] యున్నాడు. [illegible]

[illegible]

[illegible]

స్వా:— మీరు [illegible] సత్యమే. [illegible]

[illegible]

[illegible]

కా:— నీ వన్నది [illegible]. [illegible] యున్నట్లు స్పష్టమైనది. [illegible]

[illegible]

నా:— [illegible] సత్యము కావచ్చును.

[illegible] మనము నిర్ణయింపలేము.

శా—ఏల నిశ్చయింప లేము? ఆకర్షణశాస్త్రములు [illegible] యించుట. మనకు [illegible] రీతిగ యని నిశ్చయించ లేక పోవుచుంటిమా?

కు—అది నిజము. నీయుక్తి సరే! శాస్త్రములలో [illegible] చిన యుక్తులను బహిర్గతము చేయవలెనని [illegible] గదా? అట్టి నిర్ణయముతోనే గోపాలరావు ఆకర్షణశాస్త్రములను చదువుచు నుండు కోరెను. లేని యెడల శక్తిగని చేయుదును. [illegible] యులను [illegible] యత్నము సల్పితిని. ఇంతకు నా కోరిక ఉద్దేశ ము [illegible] తమ తలిదండ్రులకు [illegible] నెరవేర్చిరాదు కాపుర నే మన మిద్దరి కార్యము నెరవేరు నని గట్టిగ [illegible] వారి [illegible] సహాయము పొందవలసినదే?

శా—అవును.

కు—ఇంక మీరన్న ఆ కోరికలు బహు [illegible] వస్తువులు. వారి [illegible] మనకు [illegible] మేము.

శా—ఆ కోరికలు సిద్ధించుట అనిన గనాయన శాస్త్రమిది [illegible] లేదు మన మనకొరకు [illegible]! ఆ యుక్తములు [illegible] [illegible] లేదు [illegible] కాని అది [illegible] కాదు.

కు—ఇంక నా మనసు నిశ్చయించుట గతి. [illegible] నను. దాని కేమి? కాని—

శా—[illegible].

కు—[illegible] లేదు. అది మనకు [illegible] సంబంధించినది కాదు. [illegible] తరము.

శా—అయినను మీరు చెప్పవలసినది [illegible].

కు—[illegible] రాయుడు [illegible] నను [illegible] ముకొన [illegible]. కాని నా కది [illegible].

14

శ్యా:—అది యంత సంభవ్యము కాదు. ఈప్రపంచములోని తగు మనుష్యులకు సతీసులభముగా సంభవించినట్లు స్నేహము వివాహమాత్రము లభింపదా? కాని వివాహాలోచనము చేయుచున్నదని తోఁచుచున్నది.

క:—ఏమని?

శ్యా:—నారాయణరావుగారిపై మీయనురాగము ప్రసరించుచున్నదని నాయూహ.

క:—కావచ్చును. కాని నేయుద్దేశముతోఁ బ్రసరించుచున్నదని నీయభిప్రాయము.

శ్యా:—(అనుమానించుచు నూరకుండును.)

క:—నీయభిప్రాయము బోధపడినది. నారాయణరావుగారిని నేను కోరినవానిగా భావించుచున్నట్లు నీవూహించుచున్నావు కావా?

శ్యా:—(ఊరకుండును.)

క:—నీ వెప్పుడు నట్టిమాటలు లాడకుము. అట్టితగులమనుష్యుని దొంగయని మన మన్నట్లనిగాదుటే లోకులు మనల నిందింపఁగలరు.

శ్యా:—అవును. నాకితనియందు [illegible] గలదు. అట్టి సత్పురుషునకు మంచి [illegible] నాయభిప్రాయము. కాని మీరాతని [illegible] మాటచే నాకనుమానము కల్గినది.

క:—అతనిమైత్రిని సంపాదించుకొనుటకే యత్నించి యున్నాను. ఎవ్వరితో స్నేహము చేసినను ముందుగా వారిపుట్టుపూర్వోత్తరము తెలిసికొనుట నాస్వభావము. అందుచే నారాయణరావుగారివృత్తాంత మడిగితిని.

శా:—కాని యథార్థము నాకేమియు తెలియదు. నాకే సందేహము. మీ అభిప్రాయ మెట్లుండెనో తెలియదు. ఇంకను [illegible] దూరసంబంధమున [illegible] సంబంధము [illegible] వారిచే సత్యనిర్ణయము [illegible] తెలియదు. ఒకవేళ మనస్సంస్కారములు [illegible] కేమియు నను తెలియునేమో.

క:—[illegible] మాత్ర మెట్లు తెలియును?

శా:—[illegible] సత్యము [illegible] చెప్పబడును.

క:—అట్టియున [illegible] నమ్మకము. దాని కేమి గాని నారాయణరావుగారు [illegible] పూర్వ [illegible] భార్యతో యున్నారట! నీవు విన్నావా?

శా:—లేదు. మీ కెట్లు తెలిసినది?

క:—నారాయణరావు [illegible] దయినట్లు తోచుచున్నది.

శా:—ఆ [illegible] పోల్చుకొన్నారు.

క:—[illegible] పూర్వపు భార్య [illegible] గ్రహించితిని.

శా:—[illegible] చూచితిరా?

క:—చూచితిని.

శా:—ఎక్కడ?

క:—నారాయణరావు [illegible] మొన్న రాత్రి నేను వేషాంతరమున [illegible] చూచుచుండగా [illegible] భార్య [illegible] నాయనకు [illegible] యుండెను. అది చూడ నాకు [illegible] భాగవతము [illegible] జ్ఞప్తికి వచ్చినది.

శా:—ఆశ్చర్యము. ఇది మా కేమియును తెలియదు.

క:—[illegible] నిన్నటి నారాయణ [illegible] కాదని నాయనకు [illegible].

శ్యా:—సాధనములు లేని కార్యము ముగియదు సుబ్బన్న.

సు:—నేను కాను. సుబ్బన్నయును [illegible] నాకు [illegible] అయ్యెను. అందులకే నారాయణరావుగారి [illegible] గురించి యోచించుచున్నాను.

శ్యా:—అతని [illegible] తెలిసిన శ్యామసుందరునకు మాత్రము తెలియవలెను. అయినను మన కార్య [illegible] ములతో నేను [illegible] యత్నించుచున్నాను. [illegible] లోకము వచ్చునా! అని పలికి వెడలి పోయెను.

అప్పుడు సుబ్బారావు తనలో "నేను [illegible] మనసు [illegible] లోకులను మోసగించుచున్నాను. దానివలన నా కేమి లాభము? ఇట్టియెడ [illegible] శ్యామసుందరుడు [illegible] యని తలంచెను.

౫

[illegible] శ్యామసుందరుడు [illegible] ములలో [illegible]. [illegible] లో [illegible] చున్నాడు. [illegible] వివాహము చేసికొనలేదు. అతడు [illegible] నారాయణరావు గారి [illegible]

[illegible] లేదు. [illegible]
[illegible] గలవాఁడు కాఁడు. [illegible]
[illegible]
[illegible] యుండెను. [illegible]
[illegible] చేసెను. [illegible]
[illegible] కాఁడు. [illegible]
[illegible] ననియో [illegible]
[illegible]
ను. [illegible] రాజును [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] అతఁడు [illegible]
[illegible] మను. అయినను [illegible]
[illegible] లేనివాఁడు కాఁడు. [illegible]
[illegible] మనసున్నాఁడు.

అతఁడు [illegible] కాలమున [illegible]
[illegible]
[illegible]
[illegible] కదా. [illegible]
[illegible] చెప్పి "[illegible]! [illegible]
[illegible]" అనియెను! [illegible]
[illegible]! [illegible]! [illegible]. [illegible].
[illegible]
[illegible]

ప్రయాస్య పడెను. కాని నా పితృని ప్రత్యుత్తరము గా తెలియపోదు ను. కావున మా యింటి గ్రామాన్యాలు విడిచి నిర్విచారి గా నటింపవలె లేదు" అనియెను.

శా:—(తన రహస్య మత్తని తెలుసుకొని) అయ్యో! ఇప్పుడు. దాఁచియుండుకయుండి లేదు. పనిపరిహారము చే యవలసి వచ్చినది. అందుచే నిట్లున్నాను. సరియే. దీని కేమి? మీరు ఏ విషయము తెచ్చినది?

క:—ఏమని చెప్పుదును? మున్నిటివలెనే పరిశీలించినగా ప్రేమ సల్లాపమునకు దారితీయునది?

శా:—తపాలానాయకునిగుఱించి కాదా మీరు చెప్పుచున్నది?

క:— అవును.

శా:—అయ్యో! ఆశ్చర్యము. అగ్నిపాలగా నట్టివాని నే నెన్నఁడును వినలేదు.

క:—ఆ సంఘమున నున్నవా రిట్టివారగుట వలననే మాకు మిక్కిలి కష్టముగా నున్నది. ఇట్టివారు మీవంటివారు తగిన సాయము చేసిన పాపుల నందఱను పట్టుకొన వచ్చును.

శా:—మీ పనులకు మీకు నాయము మున్నదా? మేము చేయున దేదో చెప్పుఁడు.

క:—ఏమియును లేదు. మీకుఁ దెలిసినంతవఱకు రహస్య ము మాకుఁ జెప్పవలయును.

శా:—(ఆశ్చర్యముతో) ఆఁ, ఏమీ? మీకుఁ దెలియు నిరహ స్యముల నే నెఱుఁగుదునా?

క:—ఎఱిఁగినచోఁ జెప్పుఁడు.

శా:—(పూర్వప్రసారితలోచనుఁడై) నాయెఱిఁగినంతవఱకు మీకుఁ గావలసినది లేదు.

కు:—పోనిమ్ము. నా వచనమునకు సమాధానము చెప్పుము.

శా:—అభ్యంతర మేమి? అడుగుము.

కు:—మొన్న మనచెంతకు వచ్చిన శవము పోలీసుభటునిదని మీకుఁ దెలియును గదా?

శా:—అవును. మీ రెట్లు నిశ్చయించి రంటిరా?

కు:—అది రామస్వామి యనువానిదే.

శా:—కావచ్చును.

కు:—ఆ రామస్వామి మీ కత్యాప్తుఁ డంటిగదా!

శా:—పోలీసుభటులలో మాకు నాప్తులు గానివా రెవ్వరు?

కు:—అందులో నొకఁడు.

శా:—అతి బాల్యమున వానికిఁ బ్రాప్తించిన యాపదల నొకటి రెండు సమయములు తప్పించి రక్షించితిని. అందుచేఁ దాఁడు నన్ను దైవముగా భావించువాఁడు.

కు:—అతని మీ రేకార్యమున కైన నియోగించినారా?

శా:—ఏకార్య మనఁగా?

కు:—కార్యస్థానమునకు సంబంధింపని కార్యము.

శా:—అట్టిది నా కేమి గలదు?

కు:—కుతూహలమున మీ రాతని తప్పుత్రోవలకు పెక్కు మార్లు పంపిరట, ఎవరికైన—

శా:—ఆఁ, ఏమీ! నాకు సత్యప్రమాణము! అట్టివా రెవ్వరును లేరు.

కాంబరావు పరీక్షములవలన శామ్యూలున కనుమానము తోఁచ నారంభించెను. తనరహస్యములను బయటఁ బెట్టుటకే యితఁడు వచ్చినట్లు గ్రహించెను. అతని కేమియు దెలియనీయరా దని నిశ్చయించుకొని శామ్యూ లంతనుండి యెంతవఱకును బ్రత్యుత్తర మీయక మౌనముఁ జొచ్చెను.

క:—[illegible]మయ్యలుగారూ! నన్ను [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] [illegible].

అది విని [illegible] [illegible]. [illegible] వచ్చి [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] మాత్రము [illegible], ఇప్పుడు [illegible] నాయనగారు [illegible] [illegible] [illegible] [illegible].

క:—(అనేక [illegible]) [illegible]మయ్యలుగారూ! [illegible] [illegible] [illegible]. నేను మీకు మిత్రుడను. [illegible] [illegible] [illegible] [illegible] లేదు. [illegible] [illegible]. నే [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. కాని [illegible] [illegible] [illegible]. [illegible] [illegible]. నే [illegible] [illegible] [illegible] [illegible] మీ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. అది మన [illegible] [illegible] [illegible]. [illegible] [illegible], [illegible] [illegible] [illegible]. [illegible] నే [illegible] [illegible]. [illegible] [illegible], [illegible] [illegible].

అది విని [illegible]మయ్యలు «అమ్మా! నా [illegible] [illegible]. నాకు [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]

ము పూని నా కష్టముల దలంచి యుండ వచ్చును. నా కెవ్వరో నే నెట్లు చెప్పగలను? ఏమైనను మీరు నా కొసఁగినయుపకార మునకుఁ గృతజ్ఞతాపూర్వకవందనము లర్పించు చున్నాను" అని బదులు పలికెను.

స:—అయ్యో? నేను మీ కృతజ్ఞతాపూర్వక వందనములకై రా లేదు. నాకోరినది వేఱు. పోనిండు నాతో నిజముగా మీరుఁ దెలియు నట్లు మీ రేమి చెప్పఁ గలరు? నాచే నేమి? మంచిమాట యొకటి నడుగు చున్నాను. చెప్పుఁడు.

శా:—నాకుఁ దెలిసినంతవఱకు మీకుఁ జెప్పుటకభ్యంతరము లేదు. అడుగుడు.

స:—మీరు రామారావుగారి నెఱుఁగుదురా?

శా:—మీరు చేయుచున్న సరససత్ప్రసంగ మంత తెలుఁ గొనను.

స:—మీరాతనిఁ బ్రేమించిన నేనేమియు ననలేను. ఇది యప రాధము కాదు. ఆతని నెఱుఁగుదురా?

శా:—అవును.

స:—ఆతను మీరు ప్రేమించినవారు వాస్తవమే కాదా?

శా:—(గద్గదస్వరముతో) ఈవిధమైనయనుచిత ప్రసంగమునకుఁ బ్రత్యుత్తర మీయజాలను.

స:—మిత్రమా! ఇం దనుచిత మేమున్నది. బాగున్నఁడు యువకుని ప్రేమించుట తప్పా?

శా:—(ఊరకుండును.)

స:—శ్యామలగారూ! నాప్రశ్నమునకు మీరు సందేహార్థ మును గల్పింపకుఁడు. రామారావువృత్తాంతము మీకుఁ దెలియవ చ్చును. తమన్యాలయమున నారాయణరావుగారిని గూడ మీ రెఱుఁ

గవచ్చును. వారియుక్తమును జెప్పుదు నేనో యని యిట్లడుగుచున్నాను. అంతకంటె నా కేగలయును లేదు.

రామమూర్తి గారీ పలుకు లాలోచించెను. స్వప్నవృత్తాంతములను నెల్ల జెప్పినచో నేను నిజముగ నాతని సంధించునని నా యన్న భయము నందుకొన్నదేమో? అప్పటికా సతీమణి గర్భిణియగుటయే మంచి దని భావించి "కుటుంబరావుగారూ! నాకు నా యుల్లాసమేమి తెలియును? రామామణిని చెన్నపురిలో చదువుకొనుచున్నప్పుడు చూచి ప్రేమించితిని. కాని యామెనన్ను ప్రేమింపలేదు. అనవసరముగా నామెను ప్రేమించుట తగదని నేను నామనస్సును మరలించుకొంటిని. రామామణి సంపన్నగృహస్థుని కుమారిక యని చెప్పుటకు దప్పు నాకితర మేమియు దెలియదు. పిమ్మట నామెను నారాయణరావు పెండ్లియాడెను. ఆనారాయణరావు చెప్పినదే నా కేమియు దెలియదు. నాకాతని పరిచయము మాత్రము గలదు. రామామణి నారాయణరావులు నన్ను గౌరవింతురు. నేను వారిని గౌరవింతును. వారుభయులు మిక్కిలి మంచివారు. అట్టి యోగ్యులు లోకములో నుండరని ప్రజలందురు. నాబుద్ధికి నట్లే తోచుచున్న"దని చెప్పెను.

రామమూర్తి వారి యుత్తరప్రత్యుత్తరము లాలకించుచు చేత నో కప్పిపుచ్చి యసత్యమును బ్రోవుచేసి చెప్పుచున్నాడని గ్రహించి కుటుంబరావు కొంచె మాలోచించి యిప్పుడు నంతకంటె నధికముగా బ్రసంగించుట తగదని యెంచి యాతనియొద్ద సెలవుగైకొని వెడలిపోయెను.

రాజమహేంద్రవరమున గల దేవాలయములలో కోటీశ్వరాల
యము సుప్రసిద్ధమైనది. ఆ దేవాలయమునంటి ధర్మసత్రమొక
టి నిర్మింపబడి యుండెను. అందు యాత్రికులు వచ్చి వసనాదిక
ములన్ని పొంది పోవు చుందురు. అది పుణ్యక్షేత్రము [illegible]
యోగులును సన్యాసులును వచ్చి యందు నివసించి [illegible]
కొను చుందురు. కొన్ని దినములనుండి బాలయోగిని [illegible]
ష్యాదులను నేర్పించి దైవభక్తి ప్రతిభను జూపుచుం గాలము గడుపు
చుండెను.

ఒకనాడు సుందరరావు నాయుండు కాలక్షేపార్థము కోటీశ్వరాల
యమువంకకుం బోయి యచటి సత్రము నా దేవాలయముకుం బ్రవేశిం
చెను. దానికొక ప్రక్క బాలయోగిని సూర్యుండి జపము చేసికొను
చుండెను. సుందరరావు నామెను సమీపించి నిలువబడెను. ఆ బాల
యోగిని చక్రవార్థ [illegible] యము లచ్చటికి
వచ్చియుం గృహస్థుండు కాని మరలి పోయెను. నేడట్లు కాక తన
యదర్శనము లభించినందులకతండు మనమున నానందము [illegible]
ను. కోటీశ్వరుని దర్శనముకంటె నా బాలయోగిని సందర్శనమే
యతని కధికతృప్తిగా నున్నట్లు తోచుచున్నది. అట్లే కానిచో
నాతం డా దేవాలయమును బ్రవేశించియు దేవతాసందర్శనము నకుం
బక యా బాలయోగిని చెంత [illegible] నిలిచి యుండ నేల?
ఆమె పూర్వాశ్రమమున సుబ్బనారాయణరావుగారి భార్యయని
యతనికం దెలిసినది. నారాయణరావు వృత్తాంతము తెలిసికొనుట
కాతండెంతయో ప్రయత్నము చేయుచుండెను. కాని యెన్ని

మిలనను సతినియమ్ముష్ఠము నెఱవేఱ లేదు. మునుపటి జ్యోతిష్యులవల
న శాస్త్రము ననిసృష్టి మరయవచ్చునని యతండు తలంచెను. కాని
యిచ్చటను నతండు కృతకృత్యుండు కాలేక పోయెను. ఈయోగిని
నారాయణదాసుపూర్వప్రభావ్య గావున నామెవలన నసమనోరథ
మీరాడేరవచ్చునని నిశ్చయించుకొనియుండె. యచ్చటికడవరకు వచ్చియుం
గదీయదర్శనము లభింపక హతాశుఁడై కాల్పించి వచ్చెను. ఇప్పు
డట్లు గాక యామె దర్శనభాగ్యము లభించుటచేఁ దన్నుఁ గృతకృ
త్యునిగా భావించికొని యచ్చట నిలచి యుండెను. కాని యామె యెం
తసేపటికిని గన్నులు విప్పకుండుటచేఁ గుణ్ణంబరావు విసుగుచెంది తత్స
మీపమున నున్నయొకశిలాపీఠముపైఁ గూర్చుండెను.

కొంతసేపటికి యోగిని యున్మీలితనేత్రయయి కుణ్ణంబరావును
గాంచెను. కాని యేమియును మాటాడ లేదు. అతఁడు చెప్పుట నెవరు
లక్ష్యము గూర్చుండెనో తెలిసికొనవలసినయవసరము లేదు. ని
హితుడైనరాలగునామె మహాసవకోటితో సమమని ? అంతఁ గుణ్ణం
బరావు కార్యార్థి గావున నామెకు నమస్కరించెను. ఆమె యేమి
యును నీక్షింప లేదు. అతనితో మాటాడ లేదు. అప్పుడు కుణ్ణంబ
రావు నామె నిట్లు ప్రశ్నించెను.

కు:—అమ్మా! మీ దేయూరు?

యోగిని మాటాడ లేదు.

యోగీశ్వరులు లోకముతో సంబంధము లేకుండుదురు గావునఁ దాన
ట్లు ప్రశ్నించుట తగదని తలంచి సమాధానము చేసికొని మరల న
తఁ డిట్లనియెను:—

కు:—తల్లీ! నీ వెచ్చటనుండి వచ్చుచున్నావు? ఎచ్చటికి
బోవుచున్నావు?

యోగిని మాటాడ లేదు.

కు:—అమ్మా! నీ విఁతచిన్నతనములో యోగాభ్యాసము న వలంబింపఁ గారణ మేమి?

యోగినిబదులు చెప్పలేదు.

కు:—అమ్మాయీ! యౌవనమందు వేల? సంసారసుఖము లందు లవలేశ మైనను పరిపక్వమైనవారికి యోగాశ్రమము సుఖప్రదము గా నుండును. అంతియ కాని ప్రారంభదశయం దుండు నీ వేదోత్కర్షని ముఖకాంతియందు చిత్తవృత్తి సకలంకంబై నిస్పృహ తోఁచు చున్నది. నీ ముఖమునందు సామాన్యముగా యోగినులు, శాంతము సంతృప్తియుఁ బొడకానకున్నవి. అనుమోయి వగలు నిరాశ్రయై యిట్లుయు న్నావా? నేనీప్రశ్నము వేసినందుకు క్షమింపుము. దేశాంతరసంచారముచే నీ యాశ్రమమునకు వచ్చి యుండఁగా నిన్నుఁ జూచితిని. నిన్నుఁ జూడఁగానే నాకుండెడి ఆకలి పోయినది. ఇంతచిన్నతనములో నీవు యిట్లుండుటకుఁ గారణ మేమై యుండునా యని నామనస్సు పరిపరివిధములఁ బరితాప మొందు చున్నది. ఎందుచేతనో నీయందు నాకెంతయుమిత వాత్సల్యము గలిగి యున్నది. నీ కేదయినను సాయముచేయవల యు నే మో చెప్పుము. తప్పక చేసెదను. నీదీనావస్థను జూచినప్పటి నామనస్సెన్ని విధముల బాధపడుచున్నది. చెప్పుము. తల్లీ! నీదు నోదుఃఖమును దెలుపు” మని పలికెను.

తనవచనములు కొంత సంతోషించి కష్టసుఖములను దనతోఁ జెప్పు కొని సాయపడఁ దన్నుఁ బ్రార్థించునని కుటుంబరావు తలంచి యా మెప్రత్యుత్తరమునకుఁ బ్రతీక్షించి యుండెను. కాని యామె యే మియును బలుక లేదు.

కుటుంబరావు కొంతసేపూరకుండి మరల నిట్లనియెను:—

కు:—అమ్మా! మౌనంబేల వేమి? ఈయెడ నత్యాశ్చర్యకర

వి ననుభవించు మిస్టరు శ్రీనివాసరాయఁడుగారి ముద్దుభార్య వని—

ఉమారాణి యని యెరుక వెలనే యాబాలయోగిని యచ్చట నున్న తన వస్తువులను, పూజాపరికరమును దీసికొని పటాలున లేచి వెడలిపోయెను. శ్రీరంగరాజు హఠాత్తుగ యింటికి మరలెను.

౭

అరుణకాంతు లింకను బూర్వదిశాముఖము నావరింప లేదు. రాత్రి నుండియుఁ బొడకానన తిమిర మింకను బూర్తిగా నశింప లేదు. గగనతలంబున నున్న నక్షత్రము లన్నియు నింకను నంతర్ధాన మొంద లేదు. నిద్రాపాశబద్ధ మగు ప్రాణికోటి యింకను, బూర్తిగా విముక్తి చెంద లేదు. ఇట్టిసమయమున నొక శివేశ్వరాలయముయొక్క పార్శ్వమున నొకయోగీశ్వరుఁడు పులిచర్మముపైఁ గూర్చుండి నిమీలితనేత్రుఁడై ధ్యానమొనర్చుచుండెను. అతిదీర్ఘ మగునతని జటాకలాపము పశ్చాద్భాగమునంతటి నావరించి యుండెను. అతని ప్రత్యవయవమునను రుద్రాక్షమాలిక లొప్పుచుండెను. అతని దేహమంతటను విభూతిపుండ్రములు వెలయుచుండెను. భక్తకోటి ననుగ్రహింపఁ బ్రత్యక్షమైనశంకరునివలె నతఁడు గానవచ్చుచుండెను. అమ్మహామహునిఁ జూచినవారికందఱకును నాతనియందు భక్తిగౌరవములు అంకురించుచుండెను. ఆతని పేరు కల్యాణానందుఁడు.

నాఁడు బాలయోగిని పాత్రమయ్యెనుఁ దాన మాకి కోటీశ్వరా
లయము జొచ్చినప్పటి కమ్మహాయోగి సంచరించెను. అప్పు డామె
కుఁ గన్నె నిగూఢనంకర మేమనవచ్చును! తాను యోగాగ్నిమ మను
లంబించినది మొదలుకొని పట్టిబాలింపఁగప్పుడి నాది యుండ లేక
క్తిధేమంకరుండగు శంకరుఁడే నాఁడు తన్ననుగ్రహింప
బ్రత్యక్షమయ్యె నని యాయోగిని భావింపఁ జొచ్చెను
నియంత భక్తిసారవము లుబ్బియుండెను. అప్పు
య త్యమమహానందమ్మని బొందె నామె
మొదఁ బరిణమయు లభించనవో వ్యమే
ను దెలిసికొన లేక. ఆయోగీశ్వరుఁ డే
తాత్త్వరాలు కావలె నని యాయోగిని
గాల్యకృత్యములు నిజవేద్యకొని యచ్చట
ననుగ్రహమునకై ప్రతీక్షించి యుండెను.

కొంతసేపటికి యోగీంద్రుఁడు సమాధిని జాలించి కన్ను
విప్పి చూచెను. అతని కా బాలయోగిని ప్రత్యక్షమయ్యెను. అతఁ డా
మెను జూచి యుఁ బాలకనివి కమ్ము నందఁగా నాయోగిని యాదేశము
య మని యతనిని సమీపించి నమస్కరించెను. అప్పటనే యామె
బద్ధాంజలియై నిలువఁబడెను. అతఁ డామెను గూర్చుండుము మని కా
ని యటునుండి లేకపోయె మ్మని కాని చెప్పక స్వల్పసంధిలో నున్న
భగవద్గీతను దీసి యస్పష్టోచ్చారణముతోఁ గాంచెను చదివి స్వస్తి
చెప్పు చున్నసమయమున బాలయోగిని యిట్లనియెను.

బాల:—స్వామీ! మీరాహ లోకానుగ్రహార్థ మవతరించినవారం
కరులని తలంచుచున్నాను. సంసారసాగరమునఁ బడి కొట్టుకొనుచు
దరిచేరలేక శ్రమపడు చున్నా నంటియుదపముసు దీనమునకుఁ జేర్చి

...చుట మీవంటివారికి విహితకర్తవ్యము. కావున గరుణాసము
...గ్రహించి నన్ను శిష్యురాలినిగాఁ జేకొని యుద్ధరింపుడు.

యో:—ఆమె కేమియును బ్రత్యుత్తర మీయ లేదు. కన్నె
...నను జూడ లేదు.

బా:—(కొంచెమునే పూరకుండి) యోగీంద్రా! మీవంటి
...దీనజనవాత్సల్యము సహజగుణము. ఈదీనురాలి యం
...రక్షింపుడు.

...దిక్కులేనిపక్షిని. సంసారము రోసి
...కాని యిందలివిషయ మేమియు నా
...క్కలిపరితపించుచున్నాను. నన్ను శి
...గమార్గము నుపదేశింపుడు.

...ము.

...—స్వామీ! నాప్రార్థనను మన్నింపరా?

...యోగి యూరకుండెను.

బా:—ఈదీనురాలియందు దయ వహింపరా?

యోగి యూరకుండెను.

బా:—నిర్దేతుకబాంధవులు మానవకరుణాహృదయు లగు మీవంటి
వారికి నీయనాధస్త్రీయెడ దయ పుట్టలేదా?” అని గద్గదకంఠ
యయి మిన్నకంటి నీరై పలికెను. అప్పటికప్పుడే యాగాలయోగిని
కన్నులశ్రుపూరితము లయ్యెను. కేతకీగర్భదళముల నిరసించునామె
చెక్కి లశ్రుపూరితము లయ్యెను.

ఆమెదీనావస్థను జూచి యోగి సహింపలేక పోయెను. “అమ్మా
యీ! నీ వెంకల వట్టి గద్గదంతువు: నీమనస్సు పరిపక్వము కాలే
దు. ఇప్పటికి నీకు యోగాశ్రమము చాలదు” అని పలికెను.

శా:—(కన్నులు మూసికొని గొంతు సవరించుకొని) యోగీంద్రా! నామనస్సును పరికింపక పోవుటచేఁ దమ రట్లు సెలవిచ్చుచున్నారు. సర్వసంగత్యాగిని నైతిని. నామనస్సు సంసారమును రోసి పరిపక్వావస్థను జెందినది. ఈదీనురాలికిఁ దగిన విధము నుపదేశించి రక్షింపుఁడు.

యో:—అమ్మాయీ! నీరూప మతిమనోహరము. అది యౌవనవిలాసములచే మిసమిసలాడుచున్నది. ఇట్టి నిన్నుఁ జూచినచో యోగీశ్వరులమనస్సు లయినను జలించి పోక మానవు. ఇట్లుండ నిన్ను శిష్యురాలినిగాఁ జేకొని యెవ్వఁడు ధీరుఁడయి యుండఁ గలఁడు? కావున నీవు యోగాశ్రమమునకుఁ దగ వంటివి. నీ వేదో కోపముచే భర్తను దల్లిదండ్రులను విడిచి వచ్చి యోగిని నయినట్లు తోఁచుచున్నది. నీవు మనస్సును మరలించుకొని పోయి నీగృహ మలంకరింపుము. నీభర్తను సేవింపుము. స్త్రీలకుఁ బతిభక్తిని మించి సత్తరణోపాయము లేదు.

శా:—స్వామీ! నన్నిట్లు నిరసించుట తగదు. నేను కుపితనై యీయాశ్రమ మవలంబింపలేదు. కేవలము వైరాగ్యముచేత నే దీనిని స్వీకరించితిని.

యో:—ఇంతచిన్నతనములో నీకు వైరాగ్య మంకురించుట యాశ్చర్యము.

శా:—ఆశ్చర్యమున కేమున్నది? నాగృహపరిస్థితులు నన్నీ మార్గమునకుఁ గొని వచ్చినవి.

యోగి:—నీకు వివాహమైనదా?

శా:—అయినది.

యో:—భర్త జీవించి యున్నాఁడా:

శా:—చిత్తము.

యో:—అట్లయిన నీ కీమార్గము తగదు. భర్తను సేవించి తరింపుము.

బా:—స్వామీ! నాపతిచరిత్ర మేమిచెప్పుకొందును? అది యత్యద్భుతము. అతఁడు మతాంతరప్రవిష్టుఁ డయ్యెను.

యో:—ఏమతమును స్వీకరించెను?

బా:—క్రైస్తవమతమును.

యో:—అతఁ డట్లొనర్ప నవసర మేమి వచ్చెను?

బా:—అయ్యా! ఆచరిత్రమంతయు నతిహీన మైనది. తమరు వినఁదగినది కాదు.

యో:—అట్లు కాదు వినవలెను. నీచరిత్ర మున్న దున్నట్లుగాఁ జెప్పుము. అప్పుడు నీ వతని విడిచితివో యతఁడు నిన్ను విడిచెనో నిశ్చయింపవలెను. అతఁడే నిన్ను విడిచిన నీ వప్పుడు యోగమునకుఁ దగుదువు.

బా:—ఆదీనచరిత్రమును నాచేఁ జెప్పించి మఱచి పోవుచున్న నాదుఃఖమును మరల హెచ్చింపఁ జేయుట తగునా?

యో:—భయపడకు. నీవు నిర్దోష వయినచో నీకు నుత్తమ మార్గ ముపదేశించి నీదుఃఖమును తత్కాలములోనే నశింపఁ జేసెదను. నీ వింతేనియు దాఁపక నీగృహచరిత్ర మంతయు వెల్లడింపవలెను జెప్పుము. సందేహింపకుము.

బాలయోగిని తనవృత్తము నిట్లు చెప్పఁ దొడఁగెను.

చుండువాఁడు. అవి గని మాతృంఢ్రిగా రనేకవిధముల నాభర్తను మందలించుచుండివారు. మఱియు నా జనకుఁడు తనయల్లుని కింకను స్వతనము వదలలే దనియు, దారతనమువారియుద్యోగమునందుఁ బ్రవేశించినచో నతనిప్రవర్తనము తప్పక చక్కఁబడు ననియు నాయెదుట నప్పుడప్పుడు ననుచుండెడివాఁడు. అంత మాతృండ్రిగారు కూడ స్వర్గస్థు లైరి. ఆయన మరణకాలమందుఁ దనకున్న స్థిరచరాస్తు లన్నియు నాపేరఁ బ్రాయించి యిచ్చివేసెను. ఇఁక … నాభర్తయుఁ గృహకార్యభారము వహింపవలసి వచ్చెను.

నేను బతినే దైవముగా భావించి నానంపదల నన్నిటిని బతిదేవతకు నివేదించి సర్వకాలములందు నతని కనుసన్నల మెలఁగుచు నతని కమందానందము గల్గించుచు నుపచరించుచుంటిని. ఇట్లుండ నాభర్త పరదేశముల కరిగి యున్నతవిద్య నభ్యసించి వచ్చెద నని మాటిమాటికి నాతో ననుచుండెను. చిన్నప్పటినుండియు మిమ్ము బాహ్యప్రాణముగా నెంచుకొను నేనిప్పట్టున మిమ్ము విడిచి యుండఁ జాల నని కంటఁ దడిపెట్టుకొనుచుండెడిదానను. అయినను నా భర్త తనపంతమును విడువ లేదు. నా క…
ట్లయిననేమి నన్నొప్పించి పశ్చిమఖండమున…
మన దేశమునకు వచ్చునప్పటికి నాలుగేండ్లు…
గనాదాయ మేమియు లేకుండ నున్నది…
యుండుటచే మాచరాస్తియు స్థిరములోఁ…
పోయెను. నాభర్త యున్నతవిద్యావంతు…
చేరినందునఁ దదానందముతో ధనవ్యయ…
గష్ట మనిపింప లేదు. పశ్చిమఖండమునుం…
…ర్తను నేను సర్వకాలములందును సేవించి

సంపూర్ణ ప్రేమ కాస్పదురాల నయి సుఖముగా దినములు గడుపు చుండెడిదానను.

నాథుఁడు వైద్యాదివిద్యలయందుఁ జాలినంతచాతుర్యము సంపాదించినను, పశ్చిమఖండమునుండి వచ్చిన కెంపుమూఁతిండ్లవఱకుఁ దనతోడివారలతోఁ గూడి నిరుపయోగముగాఁ గాలము పుచ్చుచుండెనేకాని స్వజీవనార్థ మొక్కకాసైనను గడించినపాపమునఁ బో లేదు. ఇంతేకాక యత్తఁ జొక్కొక్కప్పుడు గారిమాంకరమున కరిగి నాలుగయిదుదినములదాఁక రాకుండెను. ఒక్కఁడ కేగితి రని నేనెప్పుడయిన నడిగినచో "ప్రియురాలా! రాజమహేంద్రవరమున నున్నా స్నేహితులను జూడఁ బోయితి" నని చెప్పుచుండెడివారు. మాజనకుఁ డీపురమునఁ జిరకాలము న్యాయాధికారిగా నుండుటచే నాథుఁడు చిరకాల మిచ్చటనే విద్యాభ్యాస మొనర్చెను. అందుచేఁ దనసహాధ్యాయులను జూడఁబోవు చున్నారు కాఁబోలు నని మనస్సమాధానము చేసికొనుదానను. మఱియు నాథుఁడు సర్వదా కార్యాతురుఁడై వర్తించుచున్నట్లగుపడుచు వేళకు భోజనమునకైనను

నిం... కతనియుద్దేశ మేమియును బోధపడలేదు.

...పము వచ్చునో యని తదభిప్రాయము నడి... నే సాహసింపలేదు. నేనప్పుడయిన ...దువుకొని వృథాకాలయాపనము చేయుట ...ఉద్యోగమును సంపాదింపరాదా!" యని ఇంతవిద్య నేర్చుకొనియు శ్వవృత్తి నంటి సే...ను. స్వతంత్రజీవనము చేయవలె నని యు...లను స్థాపించుట తప్ప నితరమార్గము లే" ...డెడివారు. అది యుక్తమార్గమే యని నే...ను.

ఇట్లుండ నొకక్రైస్తవకాంత విద్యాభ్యాసమునకై యప్పుడప్పుడు మాయింటికి వచ్చుచుండెను. ఆమెను మనయింటికి రానీవలదనియు, నామెసంపర్కము వలదనియు నే ననేకపర్యాయములు భర్తను బ్రార్థించుచుండెడిదానను. దాని కాయన యిష్టపడెను. తరువాత నా కాంత మాయింటి కెప్పుడును రాలేదు.

కొన్నిదినములు లేగిన పిమ్మట నాభర్త “ప్రియురాలా! వైద్యశాలాస్థాపనము చేయ నెంచితిని. దానికిఁ గావలసిన ధన మిమ్మని యడుగ నానగలలోఁ గొన్నింటి నమ్మివేసి మూఁడువేలరూపాయ లిచ్చితిని. అందుల కాతఁ డానందించి రాజధాని కరిగి మందులు గొని తెచ్చెద నని చెప్పి వెడలిపోయెను. పిమ్మట నాభర్త మఱి మాయింటికి రాలేదు. దినములు, వారములు, పక్షములు, మాసములు, గడచెను. కాని నాపతి మాయింటికి రానే లేదు. అందుచేత నాకు మనోవ్యాధి హెచ్చిపోయినది. సర్వకాలములందును దుఃఖితస్వాంతనై నిద్రాహారములు మాని వర్తించుచుండెడి [illegible] నేమి? నాదుస్థితిని జూచి పాలించువా రెవ్వరు [illegible] నాభర్తజాడలు దెలుపువారైనను లేకపోయిరి. కొన్నా [illegible] క్రైస్తవమతప్రవిష్టుఁడయి యొకకాంతను వివాహ మాడె నని తెలియవచ్చెను. అప్పుడు నాదుఃఖావస్థ యెట్లుండునో యెవ్వరు వర్ణింపఁగలరు? వెంటనే దేహపరిత్యాగము చేయవలె నని నిశ్చయించుకొంటిని. కాని నాపతియందు దృఢముగా నెలకొని యున్న నామనస్సు నాకు స్వాధీనము కాలేదు. మృతి నొంది యీకష్టపరంపరను నశింపఁజేసికొనను నా కవకాశము చిక్కినది కాదు. ఆకష్టము లనుభవింపక తీఱదని విధి నానుదుట లిఖించి యుండ నెట్లు తప్పించుకొనఁ గలను? నా కున్నసంపద లన్నియు ధర్మార్థము వినియోగించి సర్వసంగపరిత్యాగము చేసి యోగాశ్రమ మవలంబించి

దేశాటనముచేయ నారంభించితిని. నాపతిసందర్శనము చేయవలె నన్నయభిలాష మిక్కిలిగ నాకుండెను. అందులకే యాతనిని వెదకుకొనుచు నీపురికి వచ్చితిని. అతనిని సందర్శించితిని. ఇంక నా కెట్టికోర్కియును లేదు. ఇంక నేను యోగాశ్రమమునకుం బోవుదునా! తగనా? సెలవిండు. మిక్కిలివిరక్తి చెంది యున్నా నాకు జ్ఞానమార్గ ముపదేశించి యిహలోకపుకష్టపరంపరనుండి తప్పించి రక్షింపుఁడు. ఇదే నా ప్రార్థనము.

అని తనచరిత్రమును చెప్పి యోగిని కేలుల జోడించి నిలువం బడెను. అది విని యోగి జాలిపడి "అమ్మాయిరా! సత్యమే. ఇంక నీవు యోగాశ్రమ మవలంబించుట కర్హురాలవని చెప్పుట కాటంకము లేదు. నీకుం దగినమంత్రోపదేశము చేసెదను. రాంబోవు మాఘపౌర్ణమినాఁడు చంద్రగ్రహణము. ఆనాఁడు నీకు మంత్రరాజము నుపదేశించెదను. దానితో నీవు సకలకష్టములును మరచెదవు. నీవు విచారింపకుము. నీభర్త యీపురమునందే యున్నాఁడా?" అని యడిగెను.

బా:—అవును.

యో:—అతఁ డెవ్వఁడు.

బా:—డాక్టరునారాయణరావుగారు.

యో:—అతనిని పెండ్లాడినకాలతవృత్తాంతము నీకుం దెలియునా?

బా:—తెలియదు.

అనంతరము యోగి "అమ్మాయీ! నీ విచ్చటనే యుండుము. పదిదినములలో నే నిచ్చటికి వచ్చెదను. అప్పుడు నీ కుపదేశించెదను. అంతవఱకును నీపతిదేవతాప్రతిమ నారాధించుకొను చుండు" మని చెప్పి వెడలిపోయెను. బాలయోగిని యాదేశప్రకారముగా నడచుకొను చుండెను.

శామ్యూలు క్రూరహృదయుఁడు; మిక్కిలిపట్టుదల కలవాఁడు. తనరహస్యోద్దేశములను దనకుఁ దనమిత్రులకయినను దెలియనిచ్చు వాఁడు కాఁడు. తాఁ దలంచినకార్యము విఫలమైనచో నతఁడు హతాశుఁడై యూరకుండువాఁడు కాఁడు. అతఁ డొకకాంతను ప్రేమించినట్లును, నామె యతని నిరసించి వే ఱొకని బెండ్లి యాడి నట్లును, వెనుక చెప్పఁబడినది. అతఁడు ప్రేమించినకాంత రామామ ణి యనికూడఁ జదువరులకుఁ దెలియును. ఈశామ్యూలు కుటుంబ రావుతోఁ దాను రామామణిని బ్రేమించుట వాస్తవమైనను దన యందనురక్త యగుటచేఁ దద్విషయమై నిరాశుఁడ నైతి నని చెప్పెను. కాని యది యథార్థము కాదు. రామామణి నారాయణ రావును బెండ్లి చేసికొన్న దని విన్నప్పటినుండి [illegible] విషాద క్రోధములొక్కసరి విజృంభించి జ్వాలాకరా[illegible] మువలె నాతనిహృదయము మండింపఁ జొచ్చెను. అంతటఁ సౌందర్య వతిని సామాన్యుఁ డగునారాయణరావు వరింపఁ గల్గె నని యతనిపై శామ్యూ లత్యంతమత్సరగ్రస్తుఁ డయ్యెను. శామ్యూలు రామామ ణిని జిన్నప్పటినుండియు నెఱుంగును. రామామణికిఁ గలపైతృకధన మంతయు శామ్యూలుచేతిలోఁ జిక్కి యుండెను ధనముతోఁ గూడ రామామణిని దక్కించుకొనవలె నని శామ్యూలు ప్రయత్నము చేయుచుండఁగా నతనినోటిముందుఫలమును నారాయణరా వెగురఁ దన్నుకొని పోయెను. కావున నారాయణరావును వధింప నతఁడు నిశ్చయించుకొనెను. వధించుటయే కాదు. నారాయణరావును బర లోకగతుని గాఁ జేయఁగల్గినచో విధవావివాహమును సమ్మతించిన

క్రైస్తవమతప్రకారముగఁ దాను రామామణిని వరింప వచ్చు నని కూడ నతఁ డాలోచించు చుండకపో లేదు. హృదయశల్యము నూడఁబెఱికి ప్రియురా లగురామామణి సుందరవదనారవిందమును సందర్శింపకున్నఁ దనకు సుఖ మబ్బ దని తలఁచియే స్థలాంతరమందుఁ దన కున్నతాధికారపదవి లభించు చున్నను, దానిఁ ద్రోసిపుచ్చి రాజమహేంద్రవరమునకు వచ్చి యున్నాఁడు.

శామ్యూ్యలు రాజమహేంద్రవరమునకు వచ్చినప్పటినుండియు దనభటవర్గము నధికముగాఁ బ్రేమించుచు మంచిమాటలచే వారికి సంతసము గొల్పుచు, వారల యపరాధము లున్నచో మన్నించుచు వారిమనస్సుల నవలీలగా నాకర్షించెను. అదివఱకు శామ్యూ్యలుకఠినచర్యలను విన్నవా రగుటచే బోలీసుభటు లతనివలనఁ దమ కెట్టి యిక్కట్టు మూఁడు నో యని మొదట భయపడిరి. కాని యతఁడు చూపుచున్నగౌరవాదరములఁ గాంచి యంతటి మంచివాఁడు మఱియొకఁడు లేఁ డని వా రందఱును విశ్వసించిరి.

అందులో నిద్దఱుభటులు శామ్యూ్యలునకుఁ బరమాప్తులైరి. వారిలో నొకనికి దగినధన మిచ్చి నారాయణరావును రహస్యముగా సమయింపఁ బంపెను. కాని యాభటుఁడు మరల నాతనికి గన బడనే లేదు. ఆభటుఁ డకస్మికముగా మాయ మగుటకుఁ గారణము శామ్యూ్య లెఱుఁగును. దానివలన శామ్యూ్య లత్యాశ్చర్యచకితుఁ డయ్యెను. అతనియత్నము లేమియును గొనసాగలేదు. దానితో నతనివిచార మతిశయించెను. ఆభటునిశవమును బయటఁబెట్ట నతఁడు ప్రయత్నించెను. కాని కృతార్థుఁడు కాలేక పోయెను. నారాయణరావు భవనమును బరిశోధింప నతనికిఁ దలంపు పొడమెను. కాని యాపురములో నతనియధికారము నారాయణరావుగౌరవముముందు తృణప్రాయముగాఁ గానవచ్చు చుండెను. అందుచే నతఁ డాతలం

పును విడిచి పుచ్చెను. ఇంతలో నాపోలీసు భటుని యంతర్ధానమునకుఁ గారణ మరయ వలయు నని పైయధికారు లతని కుత్తరువులు పంపిరి. ఎట్లయిన నావిషయమై పనిచేసి యధికారుల సంతృప్తి పఱుపకపోయినఁ దనకు మాట దక్కదని యెంచి శామ్యూయ్యాలందుల కొకతంత్రము పన్ని యదివఱకుఁ గారణాంతరములచేఁ బోలీసు వారికి విరోధు లగువారి పై నాయాపరాధములను మోపి వారిని కారాబద్ధులను గావించెను.

అనంతరము శామ్యూయ్యాలు తనయభిలషితమును దీర్చుకొనను సామమే కాని దండోపాయము పనికిరాదని నిశ్చయించుకొనియెను. అతఁడు నారాయణరావును వధింపఁ గపటోపాయములు పన్నుచున్నను నప్పటప్పట నతనిమందిరమునకుఁ బోవుట మానలేదు. వారు తనరహస్యము తెలియఁగ రని శామ్యూయ్యాలు నమ్మకము. శామ్యూయ్యాలు మనుద్దేశము రామారావునకు నారాయణరావులకుఁ దెలిసినను, నతనికిఁ దగినశిక్ష చేయఁ దగినశక్తి తమకున్నను, శామ్యూయ్యాలువలనఁ దమకు రావలసినధనము నాకర్షించుకొనువఱకు వారతని కేహానియుఁ జేయఁ దలఁచుకొన లేదు. ఈరహస్యమును శామ్యూయ్యాలు తెలిసికొన లేక వారలు దనమాయావాగురలోఁ జిక్కుచున్నారని తలంప సాగెను.

వాడుక చొప్పున నొకనాఁడు శామ్యూయ్యాలు నారాయణరావుగారి మందిరమున కరిగెను. అతనిఁ జూచి యాదంపతులు గౌరవించి యగ్ర్యాసన మిచ్చి యాదరించిరి. అతఁడును యథోచితముగాఁ గూర్చుండెను. నారాయణరావు శామ్యూయ్యాలునుఁ గాంచి యిట్లు సంభాషించెను.

నా:— శామ్యూయ్యాలుగారూ! పురమున వింత లేమి?

శా:— ఏమి గలవు! ఎక్కడఁ జూచినను మీదంపతులపేరులే వినఁబడుచున్నవి. అదృష్టమన మీదే యదృష్టము.

నా:—మీ రుత్తమపురుషులు గావున గోరంతదానిని గొండంతగాఁ జేసి చెప్పెదరు. అంతియకాని మాయందంతగొప్పతన మెక్కడ నున్నది?

శా:—అట్లు కాదు. మీరు మహామహులు. మీకుఁ దగినది యీరామామణి. మీవంటివిద్వాంసులు క్రైస్తవమతమును స్వీకరించుటచే దాని కెంతో గౌరవమును గల్గిన దని నాతలంపు. (అని రామామణిని జూచి) ఇదంతయు నీయదృష్టము. మీతండ్రిగారిసంకల్పము నెఱవేఱినందులకు నాకు సంతోషము గా నున్నది. నిన్నుఁ దగినవాని కిచ్చి వివాహము చేయవలయు నని నాతో ననేకపర్యాయము లాయన యనుచుండు వాఁడు. తుద కట్లే జరిగినది.

రా:—అయ్యా! ఈనాయభివృద్ధియంతయు మీది. మీరు నాకుఁ బాలకజనకులు. మాజనకుఁడు పోయిన యనంతరము మీరే నన్నుఁ జేరఁ దీసి పోషించి యింతగాఁ జేసినారు. అట్టిమీయనుమతి పొందకుండ నేను వివాహ మొనర్చుకొన్నందులకు క్షమింపుఁడు.

పాలకజనకు లన్నమాట శాస్త్ర్యులునకు గష్ట మనిపించెను. అతఁ డామెను వరింప దలంచియుండ నాసంబంధ మసందర్భము కాదా? ఆవచనము ఖండింపఁ దలంచి పైకి వినయముట్టిపడున ట్లితఁడు, “రామామణీ! నీ వన్నది యసత్యము. నేను నీకుఁ జేసిన మే లేమిగలదు? మంచిస్వభావము గలదానవగుటచే నీ వంటివి నట్లు భావింతువు. అంతియ కాని నేను నీకుఁ జేసిన పాలన మేమున్నది? వివాహమునకు మ దాజ్ఞను బొందలే దన్న వచనము నన్ను గౌరవింప నంటివి; కాని వేఱుకాదు. వివాహమునకు వధూవరులయిష్టమే ముఖ్యము; కాని తక్కినవానితోఁ బ్రయోజన మేమి!” అని పలికెను.

నారాయణరావత నిదు యభిప్రాయమును గ్రహించి “మీ రట్లనుట న్యాయమా? మీరు రామామణికిఁ బాలకజనకులుగారు కేవలము

జనకులనియే నాయభిప్రాయము. దామోదరరావుగారు తనమరణ కాలమున ధనముతోఁ గూడ రామామణిని మీకప్పగించి మీకె న్నపుత్రికగా భావింపుఁ" డని పల్కి రఁట. మీ రవ్వచనము వృధ చేయకుండఁగనే ప్రవర్తించితిరి. ఆమేలును మారామామణి యెన్న టికిని మఱవఁ జాలదు" అని వెకకటివచనమును దృఢపఱిచి పలికెను.

ఆవచనము శ్యామయ్యహృదయమున గాఢముగా నాటుకొనెను. రామామణిధనము నామె కొసఁగలేదన్న కోపముతో నతఁ డట్లనుచు న్నాఁ డని గ్రహించి తనలోపమును గప్పిపుచ్చఁ దలఁచి "నారాయ ణరావుగారూ! ఇది నాకు మిక్కిలి విచారకరముగా నున్న [illegible] మామణిధన మామె కియ్యఁ దలంచి నిధిలోని ధనమును [illegible] ఆరాత్రియే నేను గ్రామాంతరమునకుఁ బోవలసి వ[illegible] [illegible]న మప్పు డందఁజేయ లేక పోయితిని. ఏమైన నేమి? నే[illegible] నను రామామణిధన మప్పగింప లేకపోయితినిగదా యని [illegible] రంగమునఁ జెందుసంతాప మాదేవునకే యెఱుక. రామామ[illegible] అంశులను నీవు వేఱువిధముగాఁ దలంపకుము" అని పలికెను.

అది విని రామామణి యతనికపటవాక్యముల నెఱింగియుఁ దదా శయమును వెల్లడింపక యుచితముగా సంభాషించి ధనము రాఁబట్టు కొనుటయే యవశ్యాచరణీయ మని భావించి "అయ్యా! మీ రట్లు భావింపకుఁడు. ఆలోపము నాది కాని మీది కాదు. నావివాహావా ప్తి మీకుఁ దెలియఁ జేసినచో నానాఁటికి నాధనము తెచ్చి యియ్య కపోవుదురా? పోనిండు. ఇంతలోఁ బోయెడి దేమి? ఇప్పుడు తెచ్చి యీయవచ్చును." అని యాలోప మంతయుఁ దనపై నిడుకొని మాటాడెను.

శ్యా:—ఆధనము నేఁడు తేవలయు నని యే భావించితిని.

కాని నిన్ను సందర్శింప సమయము చిక్కునో చిక్కదో యని మానివేసితిని.

రా:—మీ రట్లు భావింపకుఁడు. మీ రెప్పుడు వచ్చిన నప్పుడే సమయ మగును. మీవంటి యుత్తమపురుషులు మావంటి వారి సమయమునకు వేచి యుండవలయునా?

శా:—అట్లైన సంతోషమే?

రా:—నాధనము నా కిచ్చివేసినను మీరు నాయందు నింతటిదయ యుంచి యప్పటప్పట నాకు దర్శన మొసఁగుచుండ వల ...ు మీరు వాగ్దానముచేసినఁ గాని నామనస్సు సంతో

...(సంతోషించుచు) అందుల కభ్యంతరము లేదు. తప్ప ...సమునకు వచ్చుచుండెదను ఇఁక నేఁ బోవుదునా?

రా:—చిత్తము. దయ యుంచుఁడు.

అనంతరము శామ్యూలు నారాయణరావుగారొద్దఁ గూడ సెలవు గైకొని మరలి వచ్చుచుఁ దనలో "వీరు నిజముగా నామాయకు లోఁబడి పోయినారు. నేను తప్పకుండ ధన మిత్తు ననియే భావించుచున్నారు. చేఁ జిక్కినధన మిచ్చుటకు శామ్యూ లంతవివేకహీనుఁడు గాఁడు. ధన మిచ్చునెపమున వీరియింటికి వచ్చుచుఁ బోవుచు నేనోసమయము కనుగొని దొంగవస్తువులను వీరియింటఁ బడవైచి యపరాధము మోపి నారాయణరావును గారాగారబద్ధుని గావించి తుదముట్టించి నాకోర్కె దీర్చుకొందును." అని యాలోచించుకొనుచు వెడలి పోయెను.

నాఁడు శామ్యూ లొనరించినప్రసంగము హృదయపూర్వకము కాదనియు, సాధారణముగా నతఁడు ధన మియ్యఁడనియు, మంచిచే

నతనిఁ దమ యింటికి రప్పించుకొనుచు నేదో సమయము చూచి మాయోపాయముచే వాని జంపి కసి దీర్చుకొనవలె ననియు నాడం పతు లాలోచించు చుండిరి

౧౦

కుటుంబరావు కార్యాలోచనపరుఁ డై యున్నసమయమున శ్యామ లుఁడు వచ్చి నమస్కరించి కూర్చుండెను.

శ్యా:—గురువరా! నిన్న యోగివేషము నవలంబించుట యెందుకు?

కు:—ఆ వేష మెట్లున్నది?

శ్యా:—నే నేమియును గుర్తింపలేక పోయితిని. యోగి యను టకు ఫలము చెప్పుఁడు.

కు:—సరియే. చెప్పెదను. కాని నేఁ జెప్పినట్లు చేసితివా?

శ్యా:—చేసితిని.

కు:—ఏమయినది?

శ్యా:—మీ రూహించినదే సత్యము.

కు:—నెల కాదాయ మెంత?

శ్యా:—రెండువందలకంటె నెక్కుడు లేదు.

కు:—చూచితివా! బాహ్యాడంబరమే కాని ధనాదాయము సున్న. ఎట్లు తెలిసికొన్నావు?

శ్యా:—నారాయణరావుగారిగుమాస్తా చెప్పినాఁడు, నే నత

నిఁ గాంచి యాహాయ మింతతక్కువ యేమి” యని యడిగితిని. దాని కతఁడు డాక్టరు గారును భార్యయు నిరువురును ధర్మాత్ములే. మందులు చాలవఱ కుచితముగా నిచ్చివేయుదురు. అందుచే రాఁబడి తక్కువ యని చెప్పినాఁడు.

కు:—నే నది మొదటనే యూహించితి.

శ్యా:—అయిన నేమి' రామామణి మిక్కిలి ధనవంతురాలఁట. నారాయణరావుగారు లక్షాధికారి యఁట. వారి కీరాఁబడితోఁ బని యేమి ?

కు:—ఇది నీయూహయా ? గుమాస్తా చెప్పినాఁడా ?

శ్యా:—గుమాస్తా చెప్పెను. ఇంతకును నాదంపతుల విషయము మీ రెందుల కింతపరిశ్రమ చేయుచున్నారో తెలియకున్నది ?

కు:—(నవ్వుచు) చెప్పితిని గాదా ? మహాత్ములచరిత్ర తెలిసికొనవలె ననియు, వారితో మైత్రి చేయవలె ననియు.

శ్యా:—అది కాదు. మీ కేదో దురుద్దేశ మున్నది.

కు:—దురుద్దేశము కాదు. సదుద్దేశమే. గొప్పవారిచర్య లరయుట మంచిది కాదా ?

శ్యా:—మీరు మాటిమాటికిని నారాయణరావువృత్తాంత మరయుటచూడ మీ రేదో తప్పుదారిని బడిపోవుదురని నాభయము.

కు:—భయపడకుము. నే నంతవెఱ్ఱిని గాను.

శ్యా:—నాప్రశ్నమునకుఁ బ్రత్యుత్తర మిచ్చినారు కారు.

కు:—యోగివేష మేలధరించినా రన్నదానికా !

శ్యా:—అవును.

కు:—(నవ్వుచు.) మోసపుచ్చుటకు.

శ్యా:—ఎవ్వరిని.

కు:—పాపము. అమాయికురా లగునొకయువతిని. బాలయోగినిని. నారాయణరావుగారిమొదటిభార్యను.

శ్యా:—నారాయణరావుగారి మొదటిభార్యనా ?

కు:—అవును.

శ్యా:—మీ రామెను మోసపుచ్చ నేల?

కు:—నేను మొదట బాలయోగినితో సంభాషించిన నారాయణరావుగారిస్మృత్త మె ఱుఁగవచ్చు నని తలంచి యామెను సందర్శించితిని కాని యామె నావైపు చూడ లేదు. మాటాడ లేదు. తరువాత యోగి నై పోయితిని. ఆమె నన్ను నిజమైన యోగి యనుకొని తన్ను శిష్యురాలినిగాఁ జేసికొని యోగాశ్రమవిధులు నేర్పుఁడని ప్రార్థించినది. ఆమె నట్లు వశపఱుచుకొని డాక్టరుగారి వృత్తాంత మామెచేఁ జెప్పించితిని.

శ్యా:—(ఆత్రముతో) ప్రవర్తన మెట్లున్నది?

కు:—అతిచిత్రము, అతిఘోరము, అతికఠినము.

శ్యా:—నా కాశ్చర్య మొదవు చున్నది?

కు:—నీకే కాదు. విన్నవారి కందఱకు నట్లే యుండును.

శ్యా:—ఆవృత్తాంతము నాకుఁ జెప్పవలెను.

కుటుంబరావు సవిస్తరముగా నంతయుఁ దెలిపెను.

శ్యా:—నారాయణరావామెవిషయమై దుష్టుఁడైనను, ఇప్పుడు మంచివాఁడు కాఁ గూడదా? మొదటఁ జెడ్డవా రగువారు తరువాత నతిసాధువులుగా మాఱినవారి నెందఱను జూడ లేదు.

కు:—నీ వన్నది కా దనను.

శ్యా:—అట్లయిన మన మాతనిపైన నుపైఁ జేయుపరిశీలనము వ్యర్థము.

కు:—కట్టకడపటికిఁ గాని నీ వన్నది నిశ్చయింప లేము. మనము పరిశీలించున వన్నియు యథార్థము లగునా? అట్లని పరిశోధనము మానుదుమా!

శ్యా:—సత్యమే.

కు:—నేను శామ్యూ్యాలుతో సంభాషించితిని. శామ్యూ్యాలు చర్యను డాక్టరుగారిచర్యను బరిశీలింప నా కొకటి తట్టుచున్నది.

శ్యా:—ఏమది?

కు:—శామ్యూ్యాలు రామామణిని బ్రేమించెను. ఆమె యతనిం బ్రేమింపక నారాయణరావును బెండ్లాడి నెల్లూరునుండి యిచ్చటికి వచ్చినది. రామామణిసుందరరూప మందలిమోహమును విడువం జాలక శామ్యూ్యాలామెకు దాసానుదాసుండై వర్తించు చున్నాఁడు. రామామణి నెట్లయినను దాను దక్కించుకొన శామ్యూ్యాలు యత్నము చేయుచున్న ట్లున్నది. అతఁడు డాక్టరు గారిని దుదముట్టింప నెంచి పోలీసుభటుల నాజ్ఞాపించి యుండవలెను. అది తెలిసి నారాయణరావుస్వయముగానో యితరసహాయముచే తనో యాభటులను సంహరించి యుండవలెను. అనంతరావు మొద లగువారి కీహత్యలతో నెంతమాత్రమును సంబంధ ముండి యుం డదు. ఇది నాయూహాపోహలచే వేసినపందిరి. ఇది యెంతవఱకు నిలుచునో చూడవలెను. మనము వీరివిషయమై యహోరాత్రములు జాగరూకతతో, సూక్ష్మదృష్టితో నాలోచించుచుండవలెను.

శ్యా:—అట్లే చేయుదము.

కు:—నీ వొక్కపని చేయవలసి యున్నది.

శ్యా:— సెలవిండు.

కు:—నెల్లూరునకుం బోయి రామామణివృత్త మెట్టిదో తెలిసికొని రావలయును.

శ్యా:—చిత్తము. అట్లే చేసెదను. గోవిందరావునుగుఱించి ఏమియును దెలియరాలేదుగదా?

కు:—లేదు ఈచోరసంఘమును గుఱితించినం గాని మనము వానిజాడ లరయ లేము. ఈపోలీసుభటులను వధించిన వారిని ముందు గనుగొన్నచో పిమ్మట యోజింతము.

శ్యా:—వెడలి పోయెను.

అనంతరము కుటుంబరావు గడియారము చూచి రాత్రి పదియవ గంట గొట్టుచున్నట్లు తెలిసికొని ప్రచ్ఛన్నవేషధారి యై పురములోని కరిగెను.

౧౧

రాత్రి ద్వితీయయామము ముగియుచుండెను. తిమిరము గాఢముగా నలముకొనెను. ఆచీకటిలో మినుకుమినుకు మని వెలుగుచున్నపుర పారిశుద్ధ్యమువారిదీపములు తమోవరుద్ధులు, సంసారబద్ధులు నగు జీవుల ననుకరించుచుండెను. ఊరంతయు మాటుమడంగినను నంగడి వీథియం దొకటిరెండుమిఠాయిదుకాణములు మాత్ర మింకను మూయబడలేదు. అక్కడమిఠాయికొనుట కరుదెంచినయొకరిద్దఱు సరసాగ్రేసరులుమాత్రము చుట్టఁ గాల్చుచు మెలఁగుచుండిరి. కుటుంబరావు వారినందఱను జూచుచు ముందున కరిగెను. అచ్చటికి సమీపముగానే శామ్యూలు నివసించుభవన ముండెను. కుటుంబరా వచ్చటి కరిగెను. ఆచీకటిలో నల్లనివస్త్రములు తొడిగికొని నల్వురుపురుషు లాగృహమునుండి సందులోని కరుగుచుండిరి. వారు నిశ్శబ్దముగాఁ బోవుచుండిరి. కుటుంబరావునకు వారియం దనుమాన మంకురించెను. అట్టిసమయమున వారేదో దురుద్దేశముతో బోవుచున్నారని గ్రహించి వారిని వెంబడించెను. వారు తిన్నగా గోదావరిగట్టునకుఁ బోయిరి. వారచ్చట నిలుచఁబడి రహస్యముగా నేదియో సంభాషించిరి. కాని యామాటలు కుటుంబరా

వున కేమియు వినబడఁ లేదు. వారు ముందునకు సాగిరి. కుటుంబ రావును వారి ననుగమించెను. వారు కోటిలింగక్షేత్రమువైపున కరిగిరి. అక్కడ నొకచెట్టునీడను నిలిచి మెల్లగా నిట్లు సంభాషించిరి.

ఒకఁడు—మనము గంతవ్యస్థానమును జేరితిమి. చేయవలసిన దిక్కడనే నిర్ణయింపుఁడు.

రెం—మన మనుకొన్నయువతి యాసత్రములో నున్నది. ఆమె యిప్పుడు నిద్రించుచుండును. చప్పుడు చేయకుండ నామె నిచ్చటికిఁ దీసికొని వత్తురేని యీవెల్లు పొదలనడుమ నామెను జంపి మన మనుకొన్నచోటికిఁ దీసికొని పోవుదము.

ఒకఁడు—మనము వెళ్లునప్పుడుకూడ నీమార్గముననే పోవుదము. ఇది నిరపాయ మైనది.

రెం—మంచిది అట్లే చేయుదము.

చెట్టుచాటున నిలువబడి యుండుటచేఁ గుటుంబరావున కీమాటలు వినఁబడెను. తా ననుకొన్నట్లు వా రేదోపాపనిశ్చయు లైరని భావించి వారిచర్యలు గనిపెట్టఁ దలంచెను.

అనంతరము వారు కోటీశ్వరునిసత్రమును బ్రవేశించిరి. అచ్చట నరుగులపై నెవ్వరోకొందఱు నిద్రించుచుండిరి. గోదావరీతరంగములనుండి వచ్చి మలయమారుతము లానిద్రాళువులను జోకొట్టుచుండెను. ఆపురుషులలో నిద్దరు లోని కరిగిరి. తక్కినవారు బాహ్యద్వారముకడ నిలిచి యుండిరి. అచ్చటఁ బండుకొన్నవారి నందఱను బరిశీలించి వచ్చి యాపురుషులు తమసహచరులతో "ఆమె యిచ్చట లేదు" అనిరి.

అట నిలువఁబడినవారిలో నొక్కఁడు. "ఆఁ, లేదా? ఈసాయం సమయమున నామె నిచ్చటనే చూచితిని. ఆమెతో సంభాషించి

తిని. ఆమె యెచ్చటికిఁ బోయినదో” అని విచారగ్రస్తుఁడై పలికెను.

“పోనిండు” ఆమె యెప్పుడు వచ్చిన నప్పుడే కార్యము సాధింతుము. ఇప్పు డేమితొందర” అని మఱియొకఁ డనెను.

“అట్లు కాదు తొందరయే. ఆమెశవము నెట్లయిన నేఁటిరాత్రి చూపెద నని ప్రతిజ్ఞ చేసితిని. అట్లు చేయనియెడల నామొగమును జూడలేను” అని యందులో నొకఁ డనెను.

“అట్లయిన గతి యేమి?”

ఆమొకటిపురుషుఁడు గొంచె మాలోచించి “ఆఁ ఉపాయము తట్టినది. నాతో రండు. బుద్ధిచాతుర్య మున్నచోఁ గార్యములు కొనసాగుటలో వింతయే మున్నది. రం”డని మహోత్సాహముతో నడువ సాగెను. అనుచరులు వానిని వెంబడించిరి. కుటుంబరావు వారిని వెంబడించె నని వేఱ చెప్పవలయునా? కాని యతని కొక్క చిక్కు తటస్థించినది. ఆపురుషులు గొంతదూర మేగి యేమియో సంభాషించుకొని విడిపోయి మువ్వు రొక్కమార్గమునఁ బోయిరి. ఒక్కఁడు వేఱొకమార్గమునఁ బోవు చుండెను. ఇప్పు డెవ్వరిఁ దారి ననుసరించి పోవుటో యతని కేమియును బోధపడ లేదు. ఆవిషయము త్వరగా నాలోచించి నిర్ధారణ చేయవలెను. లేనిచో నతని దృష్టిపథమునుండి యిరుకక్షులువారు తొలఁగి పోవుదురు. అప్పు డతనిప్రయాస మంతయు వ్యర్థ మగును. ఒంటిగాఁ బోవు చున్నపురుషుఁడు తక్కినవారితో మాటాడునప్పుడు “మాయింటివెనుకప్రక్కకు రం” డన్నమాట కుటుంబరావునకు వినిపించెను. తా నాపురుషుని వెంబడించినచో వారిరహస్యము నరయ నవకాశము కలుగక పో దని నిశ్చయించెను. ఆపురుషు ననుగమించెను. వారు బయలుదేరినస్థానమునకు వచ్చిరి. ఆపురుషుఁడు లోపలి కరిగెను. ఆయిల్లె

వ్వరిది? శామ్యూలుని. ఆపురుషుఁడు శామ్యూలని యెఱిగినప్పుడు కుటుంబరావున కాశ్చర్య మునయించెను. అతఁ డాతనిగృహము చుట్టును ఫారాయిచ్చు చుండెను.

కొంతసేపటికి కా మువ్వురుపురుషులు భుజములపై వేసికొని యొకశవమును గొనివచ్చి శామ్యూలుయింటి వెనుకభాగమునఁ బెట్టిరి. వారినిమిత్త మెదురుచూచు చున్న శామ్యూలు వారిని సమీపించి మెచ్చుకొనుచుఁ దాను లోపలనుండి గొనివచ్చినవస్త్రము నాశవమునకుఁ జుట్టఁబెట్టెను. అనంతరము వా రాశవమును మోసికొని గోదావరిగట్టెక్కి మఱియొకవంక కరుగు చుండిరి. అప్పట్టునఁ గుటుంబరావునకుఁ గల్గినయాశ్చర్యమునకు మేర లేదు. ఆదురాత్ము లెవ్వరినో చంపి తీసికొని పోవు చున్నట్లు గ్రహించినప్పు డతని మనంబున విషాదక్రోధంబులు ముప్పిరిగొన నారంభించెను. అట్టి ఘోరకృత్యములను నివారింపవలసినశామ్యూలే యట్టిపనులకుఁ బ్రోత్సాహించు చున్నందుల కతని కధికసంతాపము గల్గెను. అయిన నతఁ డావికారములను వెంటనే యడంచుకొని వారి ననుగమించి పోవఁ జొచ్చెను.

అప్పురుషులు శవమును దీసికొని పోయిపోయి యొకతోఁటను సమీపించిరి. ఆతోఁటలోనే రామామణీనారాయణరావులు నివసించు చుందురు. ఆచోరులు మెల్లగా లోపలి కేగిరి. కుటుంబరావును రహస్యముగా లోపలఁ జొచ్చి యొకచెట్టుచాటున నిలువఁబడి కాఁగలకార్యమును జూచు చుండెను.

కొంతవడికి మేడదిగి యొకయువతి వచ్చెను. మినుకుమినుకు మనెడియాదీపపువెలుతురున నాయువతి రామామణి యని కుటుంబరావు గ్రహించెను. ఆమె యాశవమును జూచి "చచ్చితివా ముండా, చచ్చితివా? నీకుఁ దగినశాస్తి యైనది. రామామణితో కక్ష వహిం

మణికిఁ దెలియునేమో, కాని నా విషయమంత మాత్రము తెలియ దని యధికారులతో ననఁ గలఁడా? తనకుఁ బ్రాణపద మగు రామామణి నపరాధినిగా నిరూపింప నతనికి నో రెట్లు వచ్చును? తన యందవ్యాజప్రేమ గలయా యువతి తనయాజ్ఞ నతిక్రమించి యంతఃపని చేయ దన్న నమ్మిక మొక్కొక్కమాఱు సందేహమును ద్రోసిపుచ్చుచుండెను. అతఁ డావిషయమును నానావిధముల యోచించి యది రామామణిపని గాదని నిశ్చయించుకొనెను. అతఁడు తనలో "మమ్ము బాధించుటకై మా శత్రువులు చేసినపని యిది. మా కీపురమున శామ్యూయాలుతప్ప మఱి శత్రువులు లేరు. అతఁడు నాతో మొదటినుండియు లోలోన విరోధము వహించి యున్నాఁడు. అతఁడే యీ ఘోర మాచరించి యుండును. అనియనుకొనుచుండు వాఁడు. ఏ మనుకొన్నను బ్రయోజన మేమి! శామ్యూయాలాపని చేసినట్లు లేమి యాధారము చూపఁ గలఁడు! అందుచే నతఁడు మిక్కిలి విచారపరీతుఁడై నిరాశుఁడై కాఁగలపని కెదురుచూచుచుండెను.

పురరక్షకభటాధికారి నేరమును నిరూపించి తన్ను బంధించు నపుడు రామామణి యాశ్చర్యాతిశయమున నిశ్చేష్టితురాలై మాటాడలేకపోయినది. దురాత్ముఁడగు శామ్యూయాలే తన్ను మోసపుచ్చి తమకుఁ దీఱనికష్టమును దెచ్చిపెట్టెనని యామె యెఱుఁగును కాని యామె యిప్పు డేమిచేయఁ గలదు? కామాక్షిని జంపుటకుఁ దానా శామ్యూయాలు నెంతయుఁ బ్రోత్సాహించినది. ఆదుష్కృత్యమును జేయించుటలో నామెయే యెక్కుడు ప్రయత్నించినది. ఆహత్యకుఁ బ్రధానకారణము తానై యుండఁగా నామె శామ్యూయాలు నేమని నిందింపఁ గలదు? తన్నును దనభర్తను బాధింపవలెనని సంతతప్రయత్నములు చేయుశామ్యూయాలు తన కారాత్రిచూ

శనమును దమయారామునుండే కప్పిపుచ్చి యింతయుపద్రవము కల్గించె నని యామెకుఁ దెలిసినను దొంగలతల్లుల కేడువభయ మన్నట్లు దద్విషయ మెవ్వరితోను జెప్ప వలను పడకుండెను. తమకుఁ బ్రత్యక్షవిరోధి యని తలంచుచున్న తానాశామ్యూలుచే నాపని చేయించుట పెద్దపొరపాటని యామె విచారింపఁ జొచ్చెను. తానారహస్యమును వెలిపుచ్చకుండఁ దన్నును దనభర్తను చెఱ నుండి తప్పించుకొనుట కేదయినను సాధన ముండునా యని యామె యాలోచింపఁ దొడఁగెను. కాని యట్టిసాధన మేమిగలదు? శామ్యూలొకవేళ గంటఁబడినచో నేదో విధమున నాయాపద తొలగించుకొనవచ్చు నని రామామణి తలంపు. అందుచే నామె తన కగపడినభటులతో నెల్ల శామ్యూలును గుఱించి ప్రస్తావించుచుండెను. వారందఱును బోధింపఁబడినట్లు "శామ్యూలుగారూరలే" రని సమాధాన మిచ్చుచుండిరి. శామ్యూలూరనుండియే యట్లు చెప్ప భటుల కాజ్ఞాపించె ననియు, నారాయణరావు నిరదీయునంతవఱకును దాను రామామణికంట బడకుండ నుండవలె నన్నదురుద్దేశ మాతనికిఁ గలదనియు రామామణి తెలిసికొనలేక సంతతమును శామ్యూలుస్మరణతోనే కాలము పుచ్చుచుండెను.

బగ్గువారి సైరోపాదేశస్థుఁడు. అతఁడు పోలీసుశాఖకుఁ బ్రధానాధికారిగాఁ బనిచేయుచున్నవాఁడు. అతఁ డున్నతవంశసంభూతుఁడు కాని విద్యాధికుఁడు కాని కాఁడు. అతఁ డింగ్లండులోఁ జిరకాలము యంత్రాగారములందుఁ బనిచేసి తనదుస్స్వభావముచే నచ్చటివారితోఁ గలహించి నిరుద్యోగియై కొంతకాల మచట వృథాగాఁ గాలము గడపి కడపట నొకమహానాయకుని సాయమును సంపాదించి తన్మూలమున నీదేశమునకువచ్చి పోలీసుశాఖలో నొకచిన్నయుద్యోగమును జేకొనెను. అట్లుండు కొంతకాలముపనిచేసి క్రమముగాఁ బ్రధానోద్యోగులను సందర్శించి "ఆఙ్గ్లేయుఁ డొకఁడు హిందువులకు లొంగి పనిచేయుట తనకే కాక తనజాతివారి కందఱకును గూడ నవమానకర" మని బోధించి మఱికొన్నిదినములలో నేతత్సహాయముచే నాశాఖయందుఁ బ్రధానాధికారి యయ్యెను. అతఁడు స్వల్పకాలములోనే తనశాఖయందుఁ బెక్కుమార్పులు చేసెను. చదువునందును బుద్ధియందును కార్యనిర్వహణమునందును, సమర్థులు కాకపోయినను ముఖస్తుతులం దందెవేసినవారి నందఱను నున్నతపదవులలోనికిఁ గొనివచ్చెను ఇట్లుగొనివచ్చినవారిలో శామ్యూలొకఁడు.

బగ్గువారి కార్యనిర్వహణార్థము గ్రామాంతరమున కరిగి మరలి వచ్చెను. అతఁడు రాఁగానే నారాయణరావువృత్తాంతమును దెలిసికొని స్వయముగానే విచారణ సలిపి నారాయణరా వపరాధి యని నిర్ణయించెను.

అనంతరము దొరగారు రామామణిని బిలిపించిరి. మూర్తీభవించిన దుఃఖమేమో యన్నట్లామె వచ్చి దొరగారిసముఖమున నిలిచెను. సంతతవిచారముచేతను, సుపవాసములచేతను దేహము మిగుల వాడి కృశించి పోయినను దుఃఖాతిశయమున నామె సుస్నిగ్ధకపోలములు మిక్కిలి యెఱ్ఱనాఱి యున్నను, సంతతబాష్పధారాప్రవాహమువలనఁ గన్నులు తళుకుబెళుకులులేక యున్నను, సంస్కారరహితమగుటచేఁ గేశపాశము చెదరి పోయినను, రామామణి సుందరరూపమును జూచి యాదొర చంచలితహృదయుఁ డయ్యెను. సహజసౌందర్యము సర్వావస్థలయందును మనోహరము గానే యుండునుగదా. అట్టిసౌందర్యవతురాలు దుఃఖవివశయై తన చెంత నిలువబడి యుండుట చూచి దొరగారు సహింపలేకపోయిరి. అతనిహృదయ మామెయవస్థను గాంచి ద్రవించి పోవుచుండెను. అతనికన్నులామెముఖమండలమునుండి మరలి రాలేక పోయినవి. అప్పటి కప్పుడే యతనిచిత్తము కొంతమార్పు చెందెను. పుష్పకోమలగాత్రి యగునాయువతి యొకసుకుమారిని జంపుటకుఁగాని, చంపింప యత్నించుటకుఁగాని సమర్థురాలు గాదని యాతఁడు నిశ్చయించుకొనెను. సుందరకోమలశరీరమునకుఁ గ్రౌర్యగుణసంబంధ ముండుట యసంభవమని దొరగారి నమ్మకము. శరీరమునకు సౌందర్యసౌకుమార్యము లలవడి యున్నను, మనస్సునఁ గ్రౌర్యకాఠిన్యము లుండవచ్చు ననియు నతిమృదుల మగు పుష్పకళాంతరమునఁ బ్రాణాపాయకరమగువిషక్రిమిసమూహ ముండవచ్చు ననియు, విషపుష్పములు నేత్రానందకరము లయ్యు నాఘ్రాణించినమాత్రముననే ప్రాణము లపహరింపఁజాలిన వనియు, నాతఁడు గ్రహింపలేక పోయెను.

అనంతర మతఁడు రామామణిని గొన్నిప్రశ్నము లడిగెను.

ఆమె యందుల కేమిమో సమాధానములు చెప్పెను. ఆసమాధానములు తృప్తికరముగా లేవు. ఆమె తనభర్తకూడఁ దనవలెనే నిర్దోషియని మొంతో నేపు చెప్పినది. ఆమె యెంతచెప్పినను దొరగారికి నారాయణరావు మహాపరాధుం డనియు రామామణి యనపరాధురా లనియు దోఁచెను. అనపరాధను బాధించుట తగ దని కాంబోలు దొరగారామెను విడుదలచేసి యింటికిఁ బంపివేసిరి. ఆహా! న్యాయ మెంత చక్కఁగా నున్నదో చూతము. నొప్పి యొకచోట రక్ష మఱియొకచోట నన్నట్లు నేరముచేసినవా రొకరు. దానిఫల మనుభవించువారు వే ఱొకరు. సాధారణముగా న్యాయస్థానములం దిట్లే న్యాయము విపరీత మగుచుండును. నందిని బందిని జేయఁ జాలు న్యాయవాదుల గంభీరోపన్యాసములలోఁ జిక్కుకొని న్యాయాధికారులు భ్రమచెంది యాదార్థ్యనిర్ణయము చేయలేక తుదకు విపరీతముగా దీర్పుచెప్పు చుందురు.

రామామణి కారాగారము విడిచి యారామమందిరమునకు వచ్చి చేరినది. రామామణి పతియందు గాఢానురాగమే కల దైనచో నిష్కల్మషహృదయురాలే యైనచోఁ దనవలన భర్తకు సంభవించిన యాపదకు నింతదుఃఖము చెందుచున్నచో యథార్థవృత్తాంతము నధికారులయెదుటఁ జెప్పి తనపతిని విడిపించి తానే కారాగారనివాసము చేసి యపరాధఫలితము నొంద సంసిద్ధురాలై యుండవలసినది. కాని యామె కట్టి సుగుణము లేదు. ఆమె కంతసాహసము లేదు. ఆమె కట్టిన్యాయబుద్ధి లేదు. ఆమె కంతనిష్కల్మషపతిప్రేమ లేదు.

౧౪

అతిసౌందర్యవతు లగుయువతులశళుకుబెళుకుచూపులు ధైర్యవంతు లగునుత్తమపురుషులచిత్తములనె యవలీల జలింపఁ జేసి తనువంక కాకర్షించు నని చెప్పవలసి యుండగా, రామామణిమనోహరచంచలాక్షులు, నిరావరణప్రదేశమున నుంచినదీపకళికవలె నల్లాడుబగ్గుదొరఘుహృదయము నాకర్షించుటలో వింతయే మున్నది? ఆదొర ప్రతిదిన మేదోయొకవేళ వచ్చి రామామణిని సందర్శించి కొంతసేపే మేమియో ముచ్చటించి పోవు చుండెను.

పాపము రామామణి బగ్గుదొరసాయమునఁ బ్రాణములు దక్కించుకొని బయటఁ బడినను, నామె వెనుకటియారామమందిరముననే నివసించినను నాభవనము తోటివలె రాత్రులందు విద్యుద్దీపములతో మిగులఁ బ్రకాశించు చున్నను, మనోహరము లగుస్వదేశవిదేశ వస్తుసముదాయ మానిలయము నలంకరించి నేత్రపర్వము లొనర్చు చున్నను నామెకు నారాయణరావుతోఁ గలిసి యందు నివసించి నప్పటిసుఖము గాని యానందము గాని లేదు. తనకు విరోధిని యగుకామాక్షిని జంపువిషయమున నారాయణరావు తన మనోరధమునకు విరుద్ధముగా వర్తించుటచే రామామణి యతనియందుఁ గొంచెమువిముఖత వహించినను నిప్పు డది మఱచి తద్వియోగమునకు మనస్సునఁ గుందకపో లేదు. కొలఁదిదినము లొక్కచో నివసించి దర్శనసంభాషణాదులచే నొండొరులమానసముల రంజింపఁ జేసికొనుమిత్రు లొకరినొక రెడఁబాసి పోవలసి వచ్చినప్పు డెంతయోవిచారింతు రని చెప్పవలసి యుండగా తనకు విద్యోపదేశ మొనర్చినగురు వై సహచారి యై పలువిధముల సుఖము గల్గించు

వగకా డై యుండిన నారాయణరావు దూరమై, దూరము కుటయే కాదు, లోకాంతరగమనమునకు సిద్ధుడై యుండగా, రామామణికి దుఃఖము పొంగిపొర్లక మానునా?

“ రామామణి యింటికి వచ్చి యూరకుండలేదు. తనభర్తను విడిపించుటకనేకవిధములఁ బ్రయత్నించెను. శ్యామాక్షిహత్యతో సంబంధమున్న శ్యామ్యూల్ తనయింటఁ బట్టుబడెనో యుపాయ మాలోచించి తనభర్తకు సంభవించిన గూపమును గడవ బెట్టవచ్చునన్న నమ్మక మామెకు గలదు. కాని శ్యామ్యూల్ సందర్శన మామెకు లభించుటయెట్లు? వెనుక, దినముగ పెక్కుతిరుగుచు పర్యాయములు తమ్ముఁ జూడవచ్చుచుండ దనకసహ్యమునన్నులు మొదలగవలసిన శ్యామ్యూల్ దర్శనము తనకు దుర్లభమైనందున నామె మిక్కిలి పరితపింప నారంభించెను. ఆమె యాతనికై యెన్నిసారులు వార్త పంపినను గ్రామాంతరమునుండి యతడు రాలేదని యే ప్రత్యుత్తరము. అంతతో నామె సంతృప్తిచెందక స్వయముగా శ్యామ్యూలు మందిరమునకరిగి యతనినిఁ జూచి ప్రశ్నించెను. కాని యేమియును బ్రయోజనము లేక పోయెను శ్యామ్యూలు వచ్చువరకు ప్రతీక్షించి యుండనున్నను దనభర్త సంతకాలము ప్రాణముతో నుండనిత్తురో లేదో. శ్యామ్యూలరిగినగ్రామమునకుఁ బోయి యతనిఁ జూచిరావలెనని యనుకొనెను, గాని యాగ్రామమును జెప్పువారులేరైరి. శ్యామ్యూలు పైగ్రామమున కరిగినకదా చెప్పవలెను. తనకుఁ దెలిసినరహస్యము నధికారులతోఁ జెప్పి యాఘోరకృత్య మాచరించినవాఁడు శ్యామ్యూలే యని వాదింపవలంచెను. కాని యందులకామె యాధార మేమి చూపఁగలదు? అంతవఱకు వచ్చి నచో శ్యామ్యూలు తా నాహత్య చేసినట్లు రామామణి యెదుట

నంగీకరించిన నధికారులమోశ్రీల నంగీకరించునా! కావున శ్యామ్యా లువలనఁ దనకార్యము నెఱవేఱు నన్నయాశ యామెకు లేదు.

రామామణి యిఁక నాప్రియత్నము విడిచి ప్రతిదినమును దనయింటికి శునకమువలె వచ్చిపోవు చున్నబగ్గుదొరవలనఁ దనకార్యము నిర్వహించుకొన నిశ్చయించెను. అదిమొదలాయువతి తనయింటికి వచ్చుచుదొరను పలువిధముల గౌరవింపఁ జొచ్చెను. తొంటికంటె నెక్కుడు చనవిచ్చి మాటాడ నారంభించెను. తనతళుకుబెళుకులచేతను, మందహాసాదులచేతను, హస్తస్పర్శాదులచేతను నాదొర కామె యమందానందము గలిగింపఁ దొడఁగెను. సమయముచూచి తనభర్త నెట్లయినను విడిపించు మని యతనిఁ బ్రార్థింపఁ దొడఁగెను. కాని యందుల కేమియును బ్రతిఫలము లేకపోయెను. ఆదొర యామెను జూచి “యువతీ! ఈవిషయమై నీ వంతగాఁ బ్రార్థింప నవసరము లేదు. అవకాశము చిక్కినచో నతని విడుదల చేసియే యుందును. నా కేమాత్రము వీలున్నను నిన్నుఁ దప్పించిన వాఁడను, నతనిమాత్రము తప్పింప లేకపోవుదునా? మాచేతులలో నున్నప్పుడే నీ వీప్రియత్నము చేసిన కొనసాగునేమో. ఇప్పు డేమియును లాభములేదు. పైయధికారులుగూడ నతఁడు హత్యా సల్పెనని సిద్ధాంతము చేసిరి. ఇఁకఁ గొలఁది దినములలో నాతని నురిదీయుట నిశ్చయము. ఇఁక నీ వతనిపై నాశ వదలుకొనుము. అతఁడు విముక్తుఁడై వచ్చి యీయారామమందిరమున నీతో విహరించును ని తలంపకుము. నీ కతనితోడి సహవాస మబ్బుట యసంభవము. మృత్యుముఖాంతర్గతుఁ డగునారాయణరావుపై నభిలాష విడువుము. చచ్చినవారితోఁ జావము గదా. ఎట్లో ధైర్య మవలంబించి వర్తింపుము. కావలసినచో నతఁడు జీవించి యున్న నాల్గుదినములును నిన్నుఁ దీసికొనిపోయి యతని సందర్శనమును జేయింతును. ఇదియే నేఁ జేయు నుపకారము” అని పలికెను.

రామామణి యది మొదలుకొని ప్రతిదినమును బతిని సందర్శించు చుండెను. గంటలకొలంది కాల మతనితో సంభాషించి తన దుఃఖమును వెడలంబోయు చుండెడిది. కాని యొకప్పు డైనను, దనపతితో రామాక్షిహత్యనుగూర్చి తత్వమును దెలిపినది కాదు. అట్లు చేసినచో తాను వల దన్నపని యేలచేసితి వని పతి కోపించు నేమో యని యామె భయము. ఆహత్యకుం బ్రధానహేతు వగు తన్నుం బోలీసువారు దండించి ప్రాణము పుచ్చుకొందు రేమో యని రెండవ భయము. కలకాల ముట్టికట్టుకొని యుండవలె నన్న రామామణి ప్రాణత్యాగమున కంగీకరింపం గలదా?

న్యాయాధికారులు నారాయణరా వపరాధమును విమర్శించిరి. అతండు దోషి యని యంద ఱేకగ్రీవముగా నంగీకరించిరి. ఏమి చెప్పుకొందు వని నారాయణరావును వారడిగిరి. కాని "నే నామెను జంపలేదు. నా కావిషయమే తెలియదు" అని మొఱపెట్టుకొనుట తప్పం దాను నిర్దోషుం డైన న్గాధార మేమియును జూపలేక పోయెను. అధికారు లతని కే మరణదండనము విధించిరి.

౧౫

నాంటిరాత్రి వర్తిల్లిన ఘోరకృత్యమును దలంచుకొనం గుటుంబరావు హృదయము కంపించు చుండెను. అతండు దనలో "అహా! అధర్మ మెంతగాం బ్రబలి పోవుచున్నది. వధింపందగిన కామాక్షి సుక్షితమై స్థలాంతరమున నున్నది. ఆమెకు బదులుగా మతి

యొక దురదృష్టవతి యెవ్వతెయో చంపఁబడినది. చంపినవాఁడు శామ్యూలు. చంపించినది రామామణి. తద్దుష్ఫల మనుభవించుచున్నవాఁడు నారాయణరావు. రామామణి తనసవతిని జంపవలయునని శామ్యూలును బ్రోత్సాహించినది. తదీయానుగ్రహ మభిలషించు నీతఁడా యోగినిఁ జంపనెంచి యామె లభింపక పోవుటచే వేఱొకయువతిని జంపి తెచ్చి కాషాయవస్త్రమును గప్పి రామామణికిఁ జూపెను. అదిచూచి యామె యాశవము కామాక్షిదే యని తలంచి సంతసించి శామ్యూలును బొగడి లోని కరిగెను. పిమ్మట శామ్యూలాశవమును రామామణియింటికోఁటలోఁ గప్పిపుచ్చి కామాక్షిని నారాయణరావు జంపె నని వాదు పుట్టించినాఁడు. ఇదంతయును శామ్యూలు దుస్తంత్రము కాని వేఱు కాదు. ఈనెపమున నారాయణరావును జంపించి యాదుష్టుఁడు రామామణిని దక్కించుకొనఁ జూచుచున్నాఁడు. నారాయణరా వెట్టివాఁ డయినను నీవిషయమున నిరపరాధుఁడు. నిరపరాధుఁడు వధింపఁబడుచుండఁ జూచి యూరకుండుట ధర్మము కాదు. నేను వీనిని రక్షించెదను. ఎంత శోధించినను శామ్యూలు చంపినయువతి యెవ్వతెయో తెలియకున్న" దని యోజించుచుండ శ్యామలుఁడు వచ్చి నిలిచెను. కుటుంబరా వతనినిఁ జూచి "శ్యామలా! ఉదయమునన వచ్చితివి? నీ యుత్తరమువలన నీపరిశ్రమయంతయుఁ దెలియ వచ్చెను. ఏదీ! రామామణివృత్తాంతమును వివరింపుమా!" అని పలికెను. అది విని యతఁడు తాను వ్రాసికొని వచ్చిన రామామణిచరిత్రము నతని కిచ్చెను. దాని నతఁ డిట్లు చదువఁ దొడఁగెను.

"నెల్లూరుపురమున రాజవీథిలో మాధవరావు నాయుఁడనునతఁ డుండువాఁడు. అతఁడు దొరతనమువారి కొలువునుండి విశేషధనము

నార్జించెను. అతనికుమారుఁడు దామోదరుఁడు. అతఁడు తండ్రివలె నాంగ్లభాషాకోవిదుఁడు కాకపోవుటచే తగినయుద్యోగమును సంపాదింపలేకపోయెను. కొంతకాలమునకుఁ దండ్రి గణించిన చరసంపదయంతయును వ్యయమయ్యెను. ఆదిన్యాసాన మొక్కటియే మిగిలెను. దానిలోఁ గొంతభాగ మద్దె కిచ్చెను. ఆయద్దెధనము తనకును భార్యకును జాలకపోవుటచే దామోదరుఁడు స్వయముగాఁ గష్టపడి కొంతధన మార్జింపవలసి వచ్చెను. కాని యందులకుఁ దగినయుపాయమేదియు నతనికి లభింపలేదు.

స్వమతాభివృద్ధికై ప్రతిమతమువారు మిక్కిలి పాటుపడి రన్నమాట సత్యమే కాని వారిలో క్రైస్తవమతమువారు చేసినంతపరిశ్రమను వెచ్చించినంతధనమును వేఱొకరు చేయలేదు, వెచ్చింపలేదు. క్రైస్తవమతబోధకులకుఁ జాలినంత ధనముండుటచే వారు మొదట మనదేశమునఁ బాఠశాలలు స్థాపించి రాజకీయభాష యగు నాంగ్లమును నేర్పునెపమునఁ గ్రైస్తవమతమును నేర్ప నారంభించిరి. కాని యందువలనఁ దమమతము నెక్కువమంది స్వీకరింప లేదు. పిమ్మట వారు తమమతమును స్వీకరించినవారికి నుద్యోగముల నిచ్చుచుండిరి. పెక్కురు హిందువులు క్రైస్తవమతస్వీకారమును గావించిరి. వారిలో దామోదరుఁ డొకఁడు. అతని కాంగ్లభాషాపాండిత్యముకంటె ముఖప్రీతివచనములం దెక్కుడుచాతుర్యము కలదు. దానివలన నతఁడు దొరలప్రీతి కాస్పదుఁడై కొలఁదికాలములోనే పోలీసుశాఖలో గొప్పయుద్యోగమును సంపాదింపఁ గలిగెను అతఁడు క్రైస్తవుఁడైననాలుగేండ్లకు భార్య మరణించెను. అతఁడు రెండేండ్లకాలము బ్రహ్మచారిగా నుండెను. కాని పిమ్మట పెద్దయుద్యోగి యగుటచేఁ దన్నుఁ బ్రేమించుచున్నస్వదేశక్రైస్తవకాంతలలో నందరకత్తెయనఁ దగినయొకయువతిని నిజమతానుసారముగాఁ బెండ్లియాడెను. ఆకాంత

కిది మూఁడవపెండ్లి మొదటివివాహమైనసంవత్సరములోనే యామె భర్త కాలధర్మము నొందెను. తరువాత నామె మఱియొకపతిని వరించెను. అతనివలన నామె కిరువురు పుత్త్రులును నొకపుత్త్రికయును గల్గిరి. అనంతర మామె యేదో కారణమునఁ బతితోఁ గలహించి వివాహసంబంధమును ద్రెంచికొని కుమారుల నతనిచెంత వదలి పసిపిల్ల యగు కూఁతుతో లేచి వచ్చెను. దామోదరుఁ డా ముగ్గురు బిడ్డలను గన్న ముద్దరాలిని పెండ్లాడి యామెతోఁ గాపురము చేయుచుండెను. అనంతర మాకాంత దైవవశమున రోగపీడితయై కాలధర్మము నొందెను. చనిపోవునప్పటి కామె రెండవభర్తవలనఁ బడసినకూఁతురు దక్క వేఱుసంతానము లేదు. అందుచే దామోదరుఁ డాపిల్లనే తనకన్నకూఁతురుగా భావించి యత్యంతప్రేమతోఁ బోషించుచుండెను. తల్లి చనిపోవునప్పటి కాపిల్ల పదుమూఁడేండ్లప్రాయము గలది. పెంపుడుజనకుఁ డామెకు రామామణి యని పేరు పెట్టెను. ఆబాలిక మిక్కిలిబుద్ధిమతి సౌందర్యవతి. ఆమె చిన్నప్పటినుండియు నధికాసక్తితో నాంగ్లవిద్యాభ్యాసము జేయుచుఁ దన బాల్యమును మించినవిద్యాపరిశ్రమచేతఁ దండ్రినే కాక పాఠశాలయందలి యుపాధ్యాయులను గూడ మెప్పించుచుండెడిది. ఆమె తెలివితేటలకుఁ దండ్రి దామోదరుఁ డధికానందము నొంది యామె కున్నతవిద్యాభ్యాసము చేయింప నారంభించెను. తనవిద్యాభ్యాసమున కెట్టిలోపమును లేకుండుటచే రామామణి కడుంగడు శ్రద్ధతోఁ జదివి ప్రవేశపరీక్షలయందుఁ గృతార్థురా లయ్యెను. ఇంకఁ బట్టపరీక్షకుఁ జదువ వలసి యుండెను. కాని దానికిఁ గావలసినంతధన మామెకు లభ్యము కాకుండెను. దామోదరుఁడు ముసలివాఁ డయినందున నిప్పు డుద్యోగము చాలించుకొని యుపకారవేతనముమాత్రమే పడయుచుండుటచే వెనుకటివలెఁ గుమారికచదువునకుఁ దగినంతధన మీయఁ జాలకుండెను.

దానంజేసి యామె కొంతకాలము విద్యాభ్యాసము మాని వృథాగాం
గాలక్షేపము చేయవలసి వచ్చెను. అందులకు రామామణి మిక్కిలి
విచారపరీతమనస్కురాలు కాం జొచ్చెను.

కుమారి విచారమును జూచి సహింపంజాలక దామోదరుం
డాయూరిని విడిచి చెన్నపురి చేరి కళాశాలాధ్యక్షు నాశ్రయించి యత
నియందు సంపాదించి తనకూంతునకు విద్యార్థివేతన మొసంగునట్లు
చేసెను. రామామణి మరల విద్యాభ్యాసము చేయ మొదలిడి
ప్రవేశపరీక్షకుం జదివెను. ఆమె దురదృష్టవశమున మొదటిపర్యా
యము ప్రవేశపరీక్షయందుం గృతార్థురాలు కాలేక పోయినను మఱు
చటిసంవత్సరము మొదటితరగతిలోనే కృతార్థత చెందెను. అనంతర
మామె వైద్యశాస్త్రమును జదువ నుత్సాహాలాయత్తచిత్తయై యం
దులకుం దగినప్రయత్నములు సలుపుచుండ దామోదరుండు
దైవవశమున రోగగ్రస్తుండై మంచము పట్టెను. అందుచే నాప
మరలం దమయూరు చేరెను. పితృభక్తి గలరామామణి విద్యాప్రసం
గము మాని జ్వరపీడితుండగుజనకున కుపచారములు చేయ నారం
భించెను. ఎట్టిమందులు దెచ్చి పోసినను దామోదరునిరోగము
తగ్గక క్రమక్రమాభివృద్ధి చెందం జొచ్చెను. మఱి రెండుదిన
ములు గతించునప్పటి కతనికి మరణకాలము సమీపించెను. అప్పుడు
దామోదరుండు తనకుం జిరకాలపరిచితుండును, నాప్తమిత్రుండును,
నానగరమందే పోలీసుశాఖలోం బనిచేయుచున్న కృష్ణశాస్త్ర్యులును
బిలిచి తనకుమారి నప్పగించి రాజకీయనిధిలోం దనపేర నున్నరూ
పాయలు తెచ్చి తనకుమారి కిచ్చి యామె కెట్టిలోపమును గలుగ
కుండం జేయవలెనని ప్రార్థింప నతండందుల కంగీకరించెను. దా
మోదరుండు మరణించెను.

ఇట్లు రామామణిరక్షణభారమంతయు శాస్త్ర్యులు వహించెను.

అతఁడు రెండుపూటలును వచ్చి యామెక్షేమ మరసి పోవుచుండెడి వాఁడు. క్రమముగా శ్యాములునకామెయందు మోహ మంకురిం చెను. ఆమెను దానే పెండ్లియాడ నిశ్చయించి తగు ప్రయత్నములు చేయుచుండెను. కాని యారామామణి కతనియందు సుంతేని యు వలపు లేదు. అంతట నామె శ్యాములునకుఁ దెలియకుండ నారా యణరావనువతనిని రహస్యముగాఁ బెండ్లియాడి యాయూరు విడిచి పోయెను. మఱి కొన్ని దినములకు వచ్చి యిక్కడి యాస్తి వంతను దీసికొని పోయినది. ఈసౌధమును గూడ నమ్మికొన్నది."

కటుంబరావది చదివి శ్యాములునితో నిట్లనియె. "శ్యాములా! నీకిప్పుడు బోధపడినదా? నారాయణరావెంతధనవంతుఁడో, రామామణియు నట్టిధనవంతురాలే. చరిత్రము నుబట్టి వారిరువు రును దంపతులు కాఁదగినవారే?

శ్యా—అవును. వీరిట్టివారని నే నెన్నఁడును దలంప లేదు.

క—సరియే. దాని కేమి? ఈయూర జరిగిన ఘోరకృత్య మును వింటివా?

శ్యా—వింటిని. డాక్టరుగారికి మరణదండన మఁట!

కు—కాని యది కేవల మసత్యము.

శ్యా—ఎందుచేత?

క—కామాక్షి చావలేదు.

శ్యా—ఆశవ మెట్లు వచ్చినది?

కు—అది శ్యాములుని హస్తతంత్రము.

శ్యా—అట్లయిన కామాక్షి సజీవురాలై యున్నదా?

క—అవును. నిరపరాధునికి మరణశిక్ష!

శ్యా—పోనిండు. నారాయణరావును దుష్టగణములోఁ జేరి

నట్లే యున్నది. ఒకదుష్టుఁడు హతుఁడయినచో మనకుఁ గొంతపని తగ్గిపోవును గదా!

కు—అట్లు గాదు. మన మీనారాయణరావునే ప్రధాన పాత్రిగాఁ జేకొని నాటక మాడింపవలసి యున్నది. నాయకుఁడు లేని నాటక మెట్లుండునో తెలియునా?


శ్యా—(ఆశ్చర్యముతో) నారాయణరావు కథానాయకుఁడని యే మీయభిప్రాయమా?

కు—అవును.

శ్యా—అట్లయిన నతనిని బ్రస్తుతమున రక్షించుటయే యుత్తమము. రక్షణోపాయ మున్నదా?

కు—అవును. కామాక్షి యున్నది కాదా?

అని చెప్పి కుటుంబరావు శ్యామలునితో "ఓయీ! నారాయణరావు నఱిదియునాటికి మరలివచ్చెదను. అంతవఱకు నీవు జాగరూకతతోఁ బురరహస్యము లరయుచుండు" మని పల్కి యానాఁడే గ్రామాంతరమున కరిగెను.



నారాయణరావు నురిదీయుటకు నిర్ణీత మగుదిన మేతెంచెను. తలారులతని వధ్యస్థానమునకుఁ గొనిపోవనుండిరి. తనపతికి సంభవించిన యాదుర్దశను గాంచి రామామణి గొంతెత్తి యేడువఁ జొచ్చెను. అది విని నారాయణరావును మిక్కిలి దుఃఖింపఁ దొడఁగెను. ఆహా! ఏమిచిత్రము! నిన్నమొన్నటివఱకుఁ దత్పురవాసుల యసాధారణగౌరవమునందుచు మూర్తీభవించిన సౌఖ్యమువలె వర్తించిన రామామణీనారాయణరావుల కెంతలో నెట్టి దీనావస్థ సంభవమైనది! తన్నుఁ జేరవచ్చిన రామామణినిఁ జూచి నారాయణరావు "ప్రియురాలా! నిజముగా నే నిందు నిరపరాధుఁడను. ఇట్టి నేను దురంతశిక్ష నొందవలసి వచ్చినది. దైవము పంతముపట్టి మనకు వియోగము గల్గించుచుండ దానినిఁ దప్పించువా రెవ్వరు! అక్రమముగా నాపై నిట్టియపరాధము మోపి యింతచేసిన వారుమాత్రము శాశ్వతముగా నుండిపోవుదురా? వారును నావలె నేఁడో రేపో యమలోకమునకుఁ బయనము కట్టవలసినవారే! పోనిమ్ము. ఇఁక నట్టివిచారముతో నేమి లాభము. మనరహస్యములను, బెఱవారికెవ్వరికిని దెలుపకుము. మనమైత్రిని, మనసహవాసమును యావజ్జీవమును మఱవకుము. ధైర్యముతో నుండుము. ఇవియే నాకడపటి వాక్యము" లని చెప్పి యామెకు సెల విచ్చి వధ్యస్థానమునకు నడచి పోయెను.

ఆమాటలు రామామణి విని యెక్కుడుగా దుఃఖించుచుండెనే కాని, యెవ్వఁడైనను గామాక్షిహత్యవిషయమై తత్వమును



డించినది కాదు. తనమూలమునఁ బతి మరణము నొందుచుండ సహించుటఁ జూడఁగా రామానుజునికిఁ బతియం దున్నభక్తి యెట్టిదో సరిగా నిర్ణయింపఁ జాలము. మఱియు రామానుజునికిఁ బ్రాణములం దాతతీపు! తనభర్తమరణమును గన్నులారఁ జూడలేక కాంబోలు నామె మోటారుబండినెక్కి వధ్యస్థానమును విడిచి పోయెను.

నారాయణరా వురిపగ్గమును సమీపించినప్పుడు చూపఱులు మిక్కిలి దుఃఖించిరి. అతనివలన మహోపకార మొందినవారిమాట చెప్పవలయునా? ఈసమాచారమును దూరమునుండి చూచు చున్న శ్యామ్యూలు పొందినయానందమునకు మేర లేదు.

నారాయణరావు దైవమును బ్రార్థించి నిలువఁ బడెను. తలవరు లతనికి ముఖాచ్ఛాదనము గావించిరి. ఉరిపగ్గములు మెడకుఁ దగి లించిరి. చూపఱు లాహాకారములు చేయుఁదొడంగిరి. ఇంతలో గంభీరస్వరముతో "అయ్యా చంపకుఁడు. నారాయణరావు నిరప రాధుఁడు చంపవలదు. తొందరపడవలదు" అని దూరమునుండియే కేకలిడుచు నొకవ్యక్తి యచ్చటఁ బ్రత్యక్ష మయ్యెను. ఆవ్యక్తినిఁ జూచి యచ్చటివా రందఱు నాశ్చర్యచకితులై స్తంభాకృతి వహిం చిరి. ఆవ్యక్తి యెవ్వరు? నారాయణరావు పెన్నతెను జంపె నని న్యాయాధికారులు మరణదండనము విధించిరో యాబాలయోగి నియే వచ్చి యచ్చట నిలిచెను. ఆమె యచ్చటివారినిఁ జూచి "అయ్యా, నారాయణరావు నిరపరాధుఁడు నన్ను జంపలేదు. అతని విడిచి పుచ్చుఁడు అని యెలుఁగెత్తినురల కేక వేసెను.

అది విని తత్కార్యనిర్వాహకు లగునధికారు లాశ్చర్యము నొందుచు, నతని వదలుఁ డని తలవరుల కాజ్ఞ యిచ్చిరి. తలవ రులు నారాయణరా వురిపగ్గములను వదలించిరి. ముఖాచ్ఛాదన మును దీసి వైచిరి. నారాయణరావు కనుఁగవ విప్పెను. కాషా

యాంబరధారిణి యై, కృష్ణపక్షచంద్రరేఖవలెఁ గృశాంగి యై, యాగుల్ఫలంబమానజటాకలాప యై, యున్న కామాక్షి కంటఁబడెను. కంటఁబడుటయే తడవుగా నారాయణరావు పెద్దయెలుఁగుతో వాపోవుచు " కామాక్షీ! నీకు మహోపకారము గావించిన యీపాపాత్ము నేల బ్రిదికించితివి? చిన్నప్పటినుండియు నన్ను మనసారఁ బ్రేమించి నీసర్వస్వమును నాకు ధారపోసి సర్వావస్థలందును నన్నే నమ్ముకొని, నాకష్టసుఖములనే నిజకష్టసుఖములుగాఁ దలంచుచు, నుండిన నీ కిట్టివికృతరూపము గల్గించిన యీకఠినహృదయునకుఁ బునర్జీవ మేల పోసితివి.? నీవు చేసినయుపకృతిని మఱచి, నీవు చూపుచున్న యద్వితీయపతిభక్తిని మఱచి, కామాంధుఁడై వేశ్యాకయువతిని జేపట్టిన యీకృతఘ్నుని నీచంచలచిత్తు నేల బ్రదికించితివి? అని వెఱ్ఱికేకలు వేయుచు విలపింప నారంభించెను. తాను జేసినమహోపకారమును మఱచిపోయి కామాక్షి తన్నట్టిమహాపద నుండి తప్పించినందున నతనిహృదయము మార్పుచెంది ద్రవించి పోయెను. అందువలన నారాయణరా వట్టివికృతచిత్తుఁ డాయెను.

నారాయణరావు వచనములు వినగా నచ్చటివారి హృదయములు దుఃఖాకులము లయ్యెను. నారాయణరావు కృతఘ్నతను నిందింపనివారును, కామాక్షియద్వితీయపతిభక్తికి మెచ్చనివారును, నచ్చట నొక్కరును లేరు. జగత్ప్రళయము గావింప రేచిన గాలివాన వెలిసిపోయినట్లు నారాయణరావునాపద క్షణములో మాయ మయ్యెను.

ఈయుదంతమును విని న్యాయాధికారు లచ్చటికి వచ్చిరి. ఆయోగిని వారికి నమస్కరించి " అయ్యా! నేను బ్రదికియే యున్నాను. నారాయణరావు నన్నుఁ జంపలేదు. అతఁడు నిరపరాధుఁడు. నా కీసమాచారము నేఁటియుదయముననే తెలిసినది. తెలియగానే

యన్యాయముగా నాప్రియుఁడు వధింపఁబడుచున్నాఁడని విచారించి పర్వెత్తుకొని వచ్చితిని. నాకోర్కి దీఱినది. నాయత్నము సఫలమయ్యెను. ఇఁక నేఁ బోయెదను." అని చెప్పి యంటనుండి లేచి పోయెను.

అది విని న్యాయాధికారు లన్యోన్యముఖవీక్షణము సల్పుకొనిరి. పురరక్షకశాఖవారు చేసినమోస మని వారు గ్రహించి బగ్గుదొరను దదనుచరులను బరిపరివిధముల నిందించి నారాయణరావును వదలి వెడలి పోయిరి.

అనంతరము బగ్గుదొర నారాయణరావుచేయిపట్టుకొని "అయ్యా! నిన్నన్యాయముగా నవమానించి కష్టములపాలు గావించినందులకు మమ్ము క్షమింపుఁడు. ఇది పొరపాటున జరిగినది. కాషాయవస్త్రధారి యగుశవమును జూచి మావారు భ్రమ చెందిరి. మీరు నట్లే భ్రమ చెందియుండ నోపుదు, లేక మీ రాశవము కామాక్షిది కా దని చెప్పి వాదించినచో నీబాధలు మీకు లేకపోయియే యుండును. ఇది యంతయు దైవసంఘటన" మని చెప్పి మోదార్చి విశేషముగా గౌరవించి మోటారుబండిలోఁ గూర్చుండఁ బెట్టి భర్తకై విషాదపరీతురాలై విలపించుచున్న రామామణి కప్పగించి వెడలి పోయెను.

ద్వితీయభాగము



167

తృతీయభాగము

౧

నాఁడు వక్షస్థానమందుఁ దనపతివలనఁ గడపటిసొవు గైకొని పతి చావును గన్నులారఁ జూడఁ జాలక రామామణి యారామభవనమునకుఁ దిరిగి వచ్చి, భావికాలమునఁ దాను వర్తింపవలసిన విధమును గుఱించి యాలోచించుచుండెను. కాని యంతలో బగ్గుదొర నారాయణరావును గొనివచ్చి యామె కప్పగించెను. వచ్చినభర్తను గాంచి రామామణి నిశ్చేష్టురాలయ్యెను. అప్పుడు యామెం కాశ్చర్యము ననా! ఆశ్చర్యాతిశయమునా ననా! అని యామె మనస్సునకే తెలియవలెను. దొరగారు నారాయణరావు విముక్తికి కారణమును జెప్పి రామామణి నోదార్చి వెడలి పోయిరి.

మృత్యువుకోఁటిలోఁ బడి వచ్చినతనప్రాణాధిపతితోఁ గూడి మరల సుఖింప గలభాగ్య మబ్బినందులకు రామామణి యెట్టియానందమును జెందునో చెప్పవలయునా? కాని యామెముఖమండలమున నట్టి యానందకళ లంకరింప లేదు. తమకోటలోని కాళవ మెట్లు వచ్చినదని భర్త తన్నడిగినప్పుడు యాథార్థ్యమును గప్పిపుచ్చి తానేమియు నెఱుఁగ నని సమాధాన మిచ్చుచుండెను. అసత్యమే కాఁబోలు నని నారాయణరావూరకుండెను. తాను పతిని మోసపుచ్చుచున్నందులకు రామామణిమిక్కిలిచింతలపాలగుచుండెను. తత్త్వమును తెలిపినచోఁ దనదుష్ప్రవర్తనము భర్తకుఁ దెలిసిపోవు నని భయపడుచుండెను. అందుచే భర్తతోఁ గాపురము చేయుచున్నను నామెకుఁదొంటియానందము గాని తొంటిసౌఖ్యముగానికలుగలేదు. అందులకుఁ గారణము తదీయమానసము నానావిధవిచారములపా

22



లకట తప్ప వేఱేమియును లేదు. రామామణిచిత్తమునందు మోద ఖేదక్రోధములు మూఁడును గఫవాతపిత్తనాడులవలె నుద్రేకించి యామె కున్మాదమును గల్గించు చుండెను. ఈసన్నిపాతావస్థయే ప్రాణికి మిగులబాధాకరము. మృత్యుదేవతగర్భకుహరమును బ్రవేశించి వచ్చినభర్తను జూచుటవలన నొకమూల యానంద ముప్పతిలుచుండెను. ఎవ్వతెనామాక్షరములు వినుటకైనను దా నోర్వలేకున్నదో యాకామాక్షి జీవించి యుండుటయే కాక యామెయే తనపతిని జీవింపఁజేయుటచే నామెకు ఖేద మతిశయించు చుండెను. శామ్యూయలు తనకార్యమును దప్పక నిర్వహించెద నని నమ్మించి యాశాభంగము గల్గించుటయే కాక తమ్ముఁ బలుకష్టములపాలు గావించినందున జనించినక్రోధాగ్నిచే నామెమొద లంతయును గుతకుతయుడికి పోవు చుండెను. ఇట్లుదయించినవికారత్రయ మామెకుఁ జెప్పనలవికాని బాధను గల్గింప నారంభించెను. క్రమక్రమముగాఁ గఫవాతములతిశయించి పిత్తనాడిని శమింపఁజేసినట్లు ఖేదక్రోధములు ద్రేకించి యామెమోదమును నిర్మూలము గావించినవి. మఱికొన్నిదినములకుఁ దక్కినభావము లంతరించి యొక్కక్రోధముమాత్రమే మిగిలెను. ఇప్పుడామెహృదయకుహరమునంతయు నాక్రమించుకొని కోపము విజృంభింపఁ జొచ్చెను. ఆక్రోధాగ్నివలన నామెశరీరము నఖశిఖపర్యంతము నుడికిపోవు చుండెను. శామ్యూయలు గనఁబడినచో నాతని నొకగుక్కను మ్రింగవలె నని యామె కాచికొని యతికష్టమున దినములు పుచ్చు చుండెను.

ఆపురములో సుప్రసిద్ధి గాంచినరామామణీనారాయణరావులకు సంభవించినయాపదకు మిగులవిచారించుచుఁ బౌరులలోఁ బెక్కండ్రు వచ్చి వారిని బరామర్శించి పోవు చుండిరి. ఆపురజనుల కాదంపతులు మహోపకార మొనర్చియుండుటచే వారు వారియం దెక్కు

డుగౌరవము గలవారై తమసానుభూతిని దెలియ బఱుచుట విహిత కార్యముగదా? అందుచే నారామమందిరము కొన్నిదినములు తిరునాళయందువలె వచ్చి పోవుజనులతో నిండి యుండెను. నిరపరాధుఁ డగుటచే నారాయణరావు పౌరులుచూపు గౌరవమువలనను వారిపరామర్శవచనములవలనను నూఱట చెంది స్వస్థచిత్తుఁడయ్యెను. కాని రామామణి కట్టిస్వాస్థ్యము సంభవింపదు. అపరాధులకు స్వస్థచిత్త మెటు?

౨

కుటిలహృదయులవర్తనము లతివక్రములు. వారియాలోచనములు లోకోపద్రవకరములు. వారిపను లతిభయంకరములు. కుటిలులు తమకార్యమును సాధించుకొనఁ బెక్కుమాయోపాయములు పన్నుదురు. లోకుల కన్న బ్రామితి మని భావింతురు. తమకార్యములు సఫలము లైనట్లే నిశ్చయింతురు. కాని యట్లెప్పటికిని గాదు. ఒకవేళవారు తమమాయాచాతుర్యముచే లోకుల మోసపుచ్చఁ గల్గినను, దమయుపాయములచేఁ బ్రజలను బాధింపఁ గల్గినను, గార్యసాఫల్యమునుమాత్రము పొందలేరు. మీఁదుమిక్కిలి వారికాశాభంగమును, తజ్జనితదుఃఖాతిశయమును మాత్రమే గలుగును.

నాఁడు శ్యామ్యాలు రామామణిని సందర్శించినప్పు డామె తనకు హృదయశల్య మగుయోగినిని జంప వలయు నని ప్రోత్సాహించినది. అసహాయురా లగుయోగినిని జంపు టతిసులభ మని తలంచి

రామామణి నొప్పు వడయుటకై "అదెంతపని? అవలీల నెఱ
వేర్చెదను" అని చెప్పి పోయెను. ఆమె చెప్పిన కార్యమును ద్వరగా
నిర్వహింపకున్నచో నామె తన్నసమర్థునిగాఁ దలంచు నేమో
యని యనిభయము. కావున నెట్లయిన నారాత్రియే తన్మనో
రథ మీడేర్పఁ బంతము పట్టి పోయెను.

శాముర్యులు రామామణ్ణి పీడొ్కన్నదిమొగలు తత్ప్రయత్న
మందే యుండెను. తన కాప్తులగు సేవకులతో నాకార్యమాలో
చించి నాఁటిరాత్రి రెండవ యామమున రహస్యముగా నప్పని నొనర్ప
నిశ్చయించెను. యోగిని పవటిపూట యచ్చటచ్చటఁ దిరిగినను
సాయంసమయమునకు ధర్మసత్రమునకు వచ్చు ననియు నప్పుడతి
సులభముగాఁ దనకార్యము నిర్వహింప వచ్చు ననియు దలంచి
యథాకాలమునకు భటులతో ధర్మసత్రమున కేగెను. కాని
యోగిని యచ్చట లేక పోయెను. శాముర్యాలు కార్యము విఫల
మైనందులకు మిక్కిలి విచారించెను. రామామణి కోర్కె దీర్చుట
యెట్లో యతనికి బోధపడ లేదు. తదీయాభిలాషమును దీర్పకుండ
నామె సన్నిధి కరుగ నతని మనస్సంగీకరింప లేదు. ఒకవేళ న
య్యంగీకరించినను దత్సన్నిధి నంతలేసిపంతములు పలికి యిప్పుడు
కార్యము నిర్వహింపకుండ నామెను సందర్శింపఁబోవుట యతనికిఁ
జిన్నతనము కాదా? కొన్నిదినములు వేచి యుండి యాయోగిని
యాపురమునకు రాఁగానే చంపి తదీయమనోరథ మీడేర్పవచ్చును.
కాని నారాయణరావు పూర లేపన్నుడాపని చేయవలెనని రామా
మణి కోరుటచే మరలఁ దన కట్టిన సమయము లభించునో లభింపదో
యని శాముర్యా లూహింపఁ జొచ్చెను. మఱియు యోగిని యచ్చటి
కెన్ని దినములకు వచ్చునో తెలియదు. ఒకవేళ రాక పోయినఁ
బోవచ్చును. అట్టితఱి తన ప్రియురాలికోర్కె దీర్చుట యసాధ్యమే.

అది తీర్చకుండ రామామణిని సందర్శింప నేగుట యుక్తం బౌనంగనే పోనంగదు. దినమున కొక పర్యాయ మైనను రామామణిముఖకమలమును జూచినం గాని సంతృప్తి చెందని శామ్యూలున కది యెంత కష్టమో చెప్ప వలయునా? తుద కిట్లతం డాలోచించెను. అయ్యో! అతిసులభ మనుకొన్నకార్య మతిక్లిష్ట మయ్యెను. అయినం గానిమ్ము. నాబుద్ధిచాతుర్యముచే దానిని నేటొకవిధముగా నెఱవేర్చెదను. ఈదినముననే మాక్రైస్తవకాంత యొకతె మృతి నొందినది. ఆమెశవమును సమాధిలోం జేర్చి తద్బంధువులు సాయంకాలమందే మరలి వచ్చిరి. ఆశవముచే నాటక మాడించెదను. రామామణిమనోరథమును దీర్చుటయు నారాయణరావు నాపన్నునిం జేయుటయు నాకు ప్రధానములు. ఆవాంఛితములను దీర్చుకొన యోగినిధనమే యక్కఱ లేదు. మఱియొకదానిచేం దీర్చుకొన వచ్చును. ఈస్వల్పమునకు నే నెంతో విచారించితిని. బుద్ధిబలమున కసాధ్యముండునుకదా! ఒకప్పు డాయోగిని మనపురమునకు వచ్చినచో నా రహస్యము బయలుపడును. అట్లు గాకుండ నప్పటి కేదోయుక్తి పన్నెదను. లేనిచో నాయోగిని రాంగానే దానిని బంచత్వ మొందింతును. ఇప్పుడు చంపవలసినయోగిని నప్పుడే చంపెదను. ఇందువలన నష్టమేమి!" అని శామ్యూలు పరిపరివిధముల నాలోచించి తనభటులకుం గొంచెముధనాశ చూపి కుటిలభ్రుకుటిభీకరం బగు మృత్యుదేవతాముఖమువలె నున్ననిశీథమునందు శ్మశానమున కరిగి సమాధినుండి యాశవమును దీసి చూచువారి కనుమానము గల్గకుండ సమాధి నెప్పటియట్లు చేసి తాను గొనివచ్చిన కాషాయాంబరమున నాశవమును గప్పి భుజములపై వహించి యచ్చటికి సమీపముగా నున్న యారామమందిరమునకుం గొనిపోయి రామామణికిం జూపి "ఏకక్రియా ద్వ్యర్థకరీ" యన్నట్లు దానిచేతనే తన రెండవకార్య



ముగూడ నిర్వహింప నెంచి రామామణి లోపలి కరుగఁగానే యా శవము నాతోఁటలో నొకచెట్టుకింద (పాతి వెడలిపోయెను. ఆమ అనాఁడే యాశవమును బయటఁ బెట్టించినచో నారాయణరావు దానిని గుర్తించి తనమనోరథము వ్యర్థము గావించు నేమో యని యూహించి శామ్యూల్యాలు భూసంపర్కమునఁ దదూపము కొంచెము చెడిపోవునందాక నూరకుండి తనసహోద్యోగిచే నాశవమును వెల్లడి చేయించి నారాయణరావుపై నభియోగము దెప్పించెను. అతఁడు కేవలము నారాయణరావునకే యాపద గలిగింప సమకట్టె నను, నది రామామణికిఁగూడ దగులక పోలేదు. శామ్యూల్యాలు చేసినప్రయత్న మంతయు విఫల మగుటయే కాని తనప్రియురాలి కాశాభంగ మొదవుటయే కాక, మీఁదుమిక్కిలి తా బగ్గు దొర గారిచేఁ జీవాట్లుగూడ దినవలసి వచ్చెను.

శామ్యూల్యాలుస్వాంత మిప్పుడు దురంతచింతాక్రాంతమై పలు విధముల బాధ నొందు చుండెను. నాఁటిరాత్రి యతఁడు పడినశ్రమ యంతయు వితథమై పోయెను. అతనిశత్రు వగునారాయణరావు బ్రతికి యాపురమున మఱింతగౌరవ మందు చుండెను. అతని యధి కారి యగుబగ్గుదొరకూడ నాతని నెక్కుడుగ గౌరవించు చుండెను. అతఁ డొనర్చినదురాలోచనములకుఁ దగినదుష్ఫల మాతనికే లభించెను. అతఁ డతికష్టపడి నిర్మించినహర్మ్యము మునుముట్టఁ గూలి పోయి యతనితలపైనే పడినది. అయినను శామ్యూల్యాలు తన శ్రమవ్యర్థ మైనందుల కంతగా విచారిప లేదు. బగ్గుదొర పెట్టినచీవాట్ల కంతలక్ష్యము చేయు లేదు. తక్కిన దేదియు నతని కంత దుఃఖకరము కా లేదు. కాని యాశాభంగ మొందిన ప్రియురాలి మొగము చూచుట యతనికి మిక్కి లికష్ట మనిపించు చుండెను. ఆమెమనోరథ మీడేర్ప లేక

పోవుటయే కాక యామెకుఁ గారాగృహవాసముఁ కూడఁ గల్గించెను. ఇట్లు ప్రత్యక్షముగా మహోపకారము గావించి యామెసందర్శన మెట్లు చేయఁగలఁడు? చేయకుండ నెట్లుండఁగలఁడని ఈవిషయమును నిశ్చయింప నశక్తుఁడు దీర్ఘాలోచన మొనర్చెను. తుదకతఁడు తనలో "బుద్ధిమంతుల కుపాయములే లభింపవా! నాకు మంచియుక్తి లభించినది. దైవ మేదియోమార్గము చూపక మానఁడు. ఈయభియోగము వచ్చుటకు నాసహోద్యోగిని నియమించుటయు నేను గారాగారమున కరిగినట్లు ప్రవాదము పుట్టించుటయు మిక్కిలి మేలయ్యెను. కారాగారబద్ధుఁడగు నారాయణరావుకు దప్పింప రామామణి నన్ను బాధించు నేమో యని నే నాయుక్తి పన్నితిని. నాకిప్పుడదియే ప్రియురాలిముఖసందర్శనము గల్గింపఁ దోడగుచున్నది. యుక్తియుక్తము లగుమాటలాడి యనునయముచేతను, నాశ్చర్యసంతాపాభినయములచేతను, రామామణికి నాయందనుమానము లేకుండఁ జేసికొందు నని యాలోచించి తన కట్టియుపాయము లభించినందుల కానందించి రామామణి దర్శనార్థ మరిగెను.

3

నాఁటిరాత్రి శాముయ్యా లొనరించిన ఘోరకృత్యమును జూచినప్పటి నుండియుఁ గుటుంబరావున కతనియం దనుమానము హెచ్చ నారంభించెను. పరు లొనర్చు ఘోరకృత్యముల వారింప వలసినపురరక్షాధికారియే యిట్టియకార్యముల నాచరించుట కచ్చెరు వందె

యతఁడదిమొదలు సర్వదా శామ్యూ్యాలు నంటి తిరుగుచుండెను. కాని యది శామ్యూ్యాలున కెంతమాత్రమును దెలియనీయ లేదు.

ఒకనాఁటిరాత్రి పదునొకండుగంట లప్పుడు కుటుంబరావు బిచ్చగానివేషముతో నూరఁ దిరుగుచు శామ్యూ్యాలింటి కరిగెను. ఆయింటివీధితలుపు బంధింపఁబడి యుండెను. ఆచుట్టుపట్ల మనుష్య సంచార మేమియును లేదు. అతఁ డచ్చటియరుగుపైని గూర్చుండి యుండ మేడపై నుండి యెవ్వరో దిగి వచ్చుచున్నచప్పుడు విననయ్యెను. కుటుంబరావు జాగరూకుఁడై వారుతలుపు దీసికొని పైకి వత్తు రేమో యని తలంచి గోనెగుడ్డ ముసుఁగువైచికొని పండుకొనెను. కాని యతఁడు తలంచినట్లు వారు పైకి రా లేదు. చావడిలో గూర్చుండి వా రేదో సంభాషించుచున్నట్లు పొడకట్టెను. కుటుంబరావు లేచి యెత్తుగా నున్నకిటికీపై కెగఁబ్రాఁకి లోనికిఁ జూచెను. అచ్చట నొక యువతి యుండెను. ఆమె శామ్యూ్యాలుతో సంభాషించుచుండె. గోడచేర్పుగా నున్నకుర్చీపైఁ గూర్చుండుటచే శామ్యూ్యా లతనికిఁ గనఁబడ లేదు. ఆయువతి వాగ్ధోరణి పరిశీలింపనామె మిక్కిలి కుపిత యైనట్లు కానవచ్చుచుండెను. కుటుంబరావు కిటికీవంక చెవి నిడి జాగరూకుఁడై వినుచుండెను. ఆకాంత యిట్లు సంభాషించెను.

యు:—మీరు సత్యవాదు లని నమ్మి చెడిపోయితిని.

శా:—నీవు చెడిపోయిన దేమి?

యు:—పతిని జంపుకొని పండువంటికాపురము కూల్చికొంటిని. ఆదొంగముండదాలిమాటలు నమ్మి, యున్నతోద్యోగమునందున్నమి మ్మాశ్రయించిన నెక్కుడుసుఖ మనుభవింపఁగల నని యెంచి కులభ్రష్టనుగూడ నైతిని.

శా—అవును ఇప్పుడు నీకుఁ గల్గినయిబ్బంది యేమి?

నీరహస్యమును బయలుపఱుతును. నన్ను మీరు మోసపుచ్చిన నేను మాత్రి మూరకుందునా?

శా—యువతీ! నిన్ను నమ్మినను నన్నిట్లాపదల పాలొన రింపకుము. (అని బతిమాలుకొనెను)

యు—అట్లయిన నాకిప్పుడు నూఱురూపాయలు కావ యును. తెండు!

శా—ఇప్పు డంతసామ్మ్ము లేదు.

యు—లేక యే మగును మొన్న నేకదా జీతమునిచ్చినది? నన్ను మీ రెక్కుడుగా నాదరింతు రనియేకదా యీసాహసమున కొడఁబడితిని.

ఇఁక శామ్యూలునకుఁ దప్పినది కాదు. ఏబదిరూపాయలు యువతి కిచ్చి బతిమాలుకొనెను. ఆమె వానిని దీసికొని "యిఁక నేఁ బోయెద" నని చెప్పెను. శామ్యూలు తలుపు దీసెను. ఆయువతి ముసుగు వేసికొని నడువ నారంభించెను. ఈలోపున కుటుంబరావు గోనె కప్పుకొని యెప్పటియట్లు నిద్రింపఁజొచ్చెను. శామ్యూలు దీపము గొని తనయరుగు పైఁ బండుకొన్నవానిని గాంచి బిచ్చగానిగా భావించి తలుపు వేసికొని లోని కరిగెను.

అంతలోఁ గుటుంబరావు లేచి యాయువతి యెవ్వరో కనుగొనఁ దలఁచి యామెను వెంబడించెను. ఆయువతియుఁ గటికిచీఁకటిలోఁ బడి నిర్భయముగా పురవీధులను గడచి పోయెను. ఆమె యొకసందునఁ బడి నడచినడచి యొక చిన్నగృహమును బ్రవేశించెను. కుటుంబరావు నామందిరమును గుఱుతించి వెనుక శామ్యూలావీధిలోనే దెబ్బలు తిన్నట్లు గ్రహించి నాఁడు శామ్యూలాయువతినిమిత్తమే దాలితో నావీధికి వచ్చి యుండు నని తలపోసి యింటికి మరలి పోయెను.

యు—ఇఁక నేమి గావలయు? నన్నుఁ బెండ్లాడెద నని చెప్పి వాగ్దానము చేసినారు. ఇప్పుడు మరల రామామణికై యత్నించు చున్నారు. ఇది మీవంటి సత్పురుషులకుఁ దగునా?

శా—నీవు విన్నది కల్ల!

యు—అట్లయినచో నారాత్రి యంతశ్రమపడి శపథప్రదర్శన మొనర్ప నేల?

శా—(అచ్చెరువుపడి తనలో "ఆఁ ఇదేమి! ఆరహస్యము భగవంతునికిఁగూడఁ దెలియ దనుకొంటిని. ఈమె కెట్లు తెలిసినదో యని సందేహించుచు) నీవు విన్నది యసత్యము.

యు—వినలేదు. కన్నులారఁ గాంచితిని.

శా—ఎట్లు!

యు—నే నారాత్రి యిచ్చటికి రహస్యముగా వచ్చితిని. మీరు సహచరులతో మాటాడు చున్నారు. అది తగనిపనియ మని మీ రెంతకు [illegible]రా లేదు.

శా—యువతీ! నీ వనుమానింపకుము. చిరకాలస్నేహముచే రామామణివాక్యమును ద్రోసివేయఁ జాలక యట్లొనర్చితిని. ఆమెను బెండ్లాడనుద్దేశము నా కెంతమాత్రమును లేదు. నీవే నాప్రాణేశ్వరివి. నమ్ముము.

యు—అట్లయినప్పుడు వివాహ మొనర్చుకొనఁ జాల మేల? నే నింకెంత కాల మర్ధరాత్రియందు నిశాచరివలె నిచ్చటికి వచ్చుట?

శా—ఇఁక నెంతో కాల మక్కఱ లేదు. నేనుఁ దత్ప్ర యత్నమునే చేయు చున్నాను.

యు—మనము దాంపత్యము నొందుట కెంత ఘోర మాచ రించితిమో తెలియునుగదా? మీరు నన్నుఁ జేపట్టనిచో నవలీల

రాజమహేంద్రవరమున మార్కండేయస్వామియాలయమున కొక పరిశ్ర శిథిలగృహ మొకటి యుండెను. అది శ్రీనివాసరావు గారిది. శ్రీనివాసరావు పురాణవిద్యాభ్యాసము చేసి పరీక్షలయందు తీర్ణుఁడైనను దొరతనమువారికొలువునఁ బ్రవేశింప లేదు. సేవావృత్తిని నిరసించుటయే యందులకు గారణము కావచ్చు. అతఁడు వార్తాపత్రికలు చదువుకొనుచు సుఖముగఁ గాలము పుచ్చువాఁడే కాని కష్టపడి పనిచేయువాఁడు కాఁడు. అతని కొక మోటారుబండి కలదు. సాయంసమయమున నతఁడు మిత్రులతో నందుఁ గూర్చుండి విహారము సల్పివచ్చును. అతఁడు భాషాభివృద్ధికిఁ గాబోలును గొన్ని పుస్తకములతో నొక భాండాగారమును స్థాపించెను. కొన్ని వార్తాపత్రికలనుగూడఁ దెప్పించుచుండెను. అతఁడు మిత్రులతోఁ గలసి యాశిథిలగృహమునఁ గొంతసేపు చదువుకొను వాడుక గలదు. అది పవటిపూట యెప్పుడును మూయఁబడియే యుండును. రాత్రి పది గంటలకది తెఱవఁబడును. పవటిపూటఁ గార్యాతురులై తీరుబడ లేనివారియుపయోగార్థమయి రాత్రియందు దాని నట్లు తెఱచి యుంచిరు కాఁబోలు! పెక్కురు చదువరు లచ్చటికి వచ్చుచుందురు. కాని యం దొక్కఁడు నెలనెలకుఁ జందా యిచ్చుచున్నట్లు లేదు. అది శ్రీనివాసరావు స్వీయధనముచేతనే పోషింపఁబడు చున్నదని వాడుక. అచ్చటికిఁ జదువుకొనవచ్చువారు సామాన్యులే కాని పెద్దయుద్యోగు లెవ్వరును వచ్చు చున్నట్లు లేదు.

ఒకనాఁడు రాత్రి పదిగంటలప్పుడు కుటుంబరావు బిచ్చగాని వేషముతోఁ బురమున విహరించుచు మార్కండేయస్వామియాలయము

చేతఁ గూర్చుండెను. అప్పటి కాపఠనమందిరమునఁ బదిమంది కూరుచుండి లోకవృత్తములను ముచ్చటించుకొనుచుండిరి. కొంత సేపటికి శ్రీనివాసరా వచ్చటికి వచ్చి వార్తాపత్రికను జదువఁ దొడఁగెను. మఱికొంతసేపటికి డాక్టరు నారాయణరావు గూడ వచ్చెను. అతఁడు నొకవార్తాపత్రికను జేతఁ బట్టుకొని పుటలు తిరుగవేయు చుండెను. తక్కినవారు ప్రియవచనము లేవియో చెప్పుకొని నవ్వుకొనుచుండిరి. కొంతసేపటి కాపఠనమందిరము వీధితలుపు మూయఁబడెను. అది చూచుచున్న కుటుంబరావున కేమియుఁ దోచక యట్లే కూర్చుండి యుండెను. ఒకయరగంట యైనపిమ్మట నారాయణరావు తలుపు తెఱచుకొని పయికి వచ్చి తనయింటికిఁ బోసాగెను. తక్కినవారు నట్లే చేసిరి. కాని యిరువురుమాత్ర మా దుండిపోయిరి. తమగృహము లచ్చటికి మిక్కిలిదూరమం దుండుటచే నర్ధరాత్రిసమయమునఁ దమయిండ్లకుఁ బోఁజాలక యందు నిదురింప నిశ్చయించుకొని వీధితలుపు మూసి లోని కేగిరి.

నాఁడు వా రేదో ఘోరకృత్య మాచరింప నున్నట్లు కుటుంబ రావునకుఁ దట్టెను. వారిచర్య లరయ సంకల్పించుకొనెను. ఆవీధి నిర్జనము కాఁగానే పఠనమందిరద్వారముకడకుఁ బోయి లోనికిఁ జూచెను. అతని కెవ్వా రగపడ లేదు. కుటుంబరావు దేవాలయమును బ్రవేశించి గోడపై నుండి పఠనమందిరపు పెరటిలోనికిఁ దిగెను. అక్కడి కామందిరమునుండి మినుకుమినుకు మనెడిదీపకాంతి యగపడెను. ఆదీపకాంతిలో నాపురుషులు శయ్యాగతు లగుచున్నట్లు పొడకట్టెను. గాలి వచ్చునిమిత్తము వారు పెరటితలుపును మూయ లేదు. అందుచేఁ గుటుంబరావునకు వారు చేయుచున్నదంతయుఁ దెలియవచ్చుచుండెను. ఇంతలో దీపమార్పఁబడెను. అంధకారావృత మగు నామందిరమున నాతని కేమియును గోచరింప

లేదు. కాని యాపురుషు లేదియో సంభాషించు చున్నట్లు వినఁబడెను. అది వినవలె నని కుటుంబరావు నేలను బ్రాకికొనుచుఁ బోయి వారిని సమీపించెను. వా రిట్లు సంభాషించుకొను చుండిరి.

ప్ర:—మనప్రభువు మిక్కిలి మంచివాఁడు.

ద్వి:—కాకపోయిన గోపాలరావుకుటుంబమున కంత ధనమియ్య నాజ్ఞాపింపఁడు.

ప్ర:—అవును. సత్యమే.

ద్వి:—అతఁడు మిగులబుద్ధిమంతుఁడు. తక్కినవారి కంత తెలివితేటలు లేవు. అతఁడు మిక్కిలి దూరాలోచన గలవాఁడు.

ప్ర:—ఎందుచేత నట్లను చున్నావు?

ద్వి:—కుటుంబరావును బరాభవింప శీఘ్రమును బంపుదమని మనవా రందఱును జెప్పిరి. "దానివలన మనరహస్యములు శత్రువునకుఁ దెల్పిన ట్లగును. దానివలన మనకుఁ బ్రమాదము సంభమించు" నని యితఁ డనెను. తుద కితఁడు చెప్పినట్లే యయినది. కుటుంబరావు శిరస్సు పోలీసుభటుని దని పోల్చుకొనెను. దానివలన నతఁడు కార్యములచేఁ గారణముల నూహించి మన కెట్టిప్రమాదము గల్గించునో యని మనవా రిప్పుడు భయపడు చున్నారు.

ప్ర:—మొండెమును బంపకపోవుట కిదియే కారణమా?

ద్వి—అవును.

ప్ర—శామ్యూల్‌గారియింటి కొక మొండెము పెట్టెతోఁ గూడ వచ్చె నని విన్నావా?

ద్వి—విన్నాను.

ప్ర—అ దెట్లు వచ్చెను?

ద్వి—తెలియదు. ఎక్కడనో పొరపాటు జరిగి యుండును. దానిని బరిశీలింపవలె నని శామ్యూల్‌గారిచెంత కది పంపఁబడెనేమో?

పి—కా వచ్చును.

అనంతరము వారు నిదురింప నిశ్చయించుకొనిరి. వారిలో నొకఁడు పెరటిలోనికి వచ్చు చున్నట్లు చప్పుడు కాఁగాఁ గుటుంబ రావు చటాలున దూరముగాఁ బోయి యొకమూల దాగియుండి యాపురుషుఁడు లోనికిఁ బోఁగానే వీధిలోనికి వచ్చెను. వారిప్రసంగమును విన్నప్పటినుండియుఁ గుటుంబరావాశ్చర్యమునకు మితి లేదు. "వీ రెవ్వరు? వీరియజమానుఁ డెవ్వఁడు? ఇక్కడికి వచ్చినవారిలో వీరినాయకుఁడుండి యుండునా? లేక వే ఱొకఁ డున్నాఁడా? ఇప్పుడు వీరి నేమి చేయుట? బంధించినచో వీరివలన రహస్యములు వెల్లడి కాక మానవు. త్వరపడి పోలీసుభటులను గొనివచ్చి బంధించెదను. వీరివలన మన కార్యములు చాలవఱకు ముగియు" నని తలపోసి వెంటనే పోలీసుకార్యాలయమున కరిగి నల్వురుభటులను గొని వచ్చెను. వారంద ఱాపఠనమందిరమును సమీపించి చూచిరి. వీధితలుపునకుఁ గప్పతాళము వేయఁబడి యుండెను. కుటుంబరావందుల కాశ్చర్యపడుచుఁ బెరటిదారిని పోయి చూడ నచ్చటితలుపును బంధింపఁబడి యుండెను. ఆదురాత్ములు తన్ను మోసపుచ్చి తప్పించుకొని పోయి రని కుటుంబరావు విచారించుచు నింటికి మరలి వచ్చెను.

X

పతనమందిరవృత్తాంతమును స్మరించుకొనఁ గుటుంబరావున కాశ్చ ర్యవిషాదములు మల్లడి గొనుచుండెను. పరుల కనుమానము లేకుండుట కై పతనమందిర మని పేరుపెట్టి దుష్టు లందఱును రహస్యాలోచనమందిరముగాఁ జేసికొను చున్నందుల కాశ్చర్యము. నాఁ డామందిరమున శయనించినవారిని బంధింప లేక పోవుటకు విచారము. తా నప్పుడు పోలీసువారినిమిత్త మరుగక వీధినై పునఁ గాచి కొని యున్నచో నాదుష్టులు పట్టుపడి యుందురు. కాని యట్లు జరిగినది కాదు. అతఁడు శ్యాములునిఁ గాంచి యిట్లు సంభాషించెను.

కు—శ్యాములా! నీవు నాచెప్పినట్లు చేసితివా?

శ్యా—చేసితిని. నాకు నారాయణరావువర్తన మనమానాస్పదముగా నున్నట్టే తోఁచినది.

కు—వారిపరిచారకుఁడు మన కనుకూలుఁడై యుండుట కంగీకరించెనా?

శ్యా—అంగీకరించుటయే కాదు. అచ్చటిరహస్యములను గూడఁ దెలుపు చున్నాఁడు.

కు—వింత లేమి?

శ్యా—నారాయణరావు లోపలిపెరటిలో నొకసాల యున్నదఁట! దానిలోనికిఁ బరిచారికల నెవ్వరిని పోనీయ గట! ఒకవేళ వారు శవమును గప్పిపుచ్చి యున్నారేమో యని నేను సందేహపడు చుండ నాసాల యాకస్మికముగా భస్మ మయి పోయెను.

కు—ఎట్లు?

శ్యా—ఆదంపతులలో నౌకరు దానిని గాల్చివేసిరా యని నా సందేహము. ఆసేవకుఁడు నట్లే చెప్పినాఁడు.

కు—అయిన నేమి? మనుష్యునియెముకలు తునుక లుం డుండకపోవే?

శ్యా—అప్పుడు దాని కాదంపతులు చెప్పినసమాధానమును విన్నారా?

కు—ఏమని?

శ్యా—తాము వైద్య మభ్యసించుటకై యొకమనుష్య కంకాళమును సంపాదించి యందుంచుకొన్నట్లును, నది కాలిపోయి నట్లును జెప్పినారు.

కు—నేను మొదటనే చెప్పితినిగాదా? ఆదొంగలు మిక్కిలి యూహాపోహలు గలవా రని.

శ్యా—పోలీసుభటులహత్యకు రామామణీనారాయణరావులే కారకు లని నాకుఁ బొడకట్టుచున్నది.

కు—ఆభటులనిర్వురను వారు హత్య చేయలే దని నా నమ్మకము,

శ్యా—అట్లయినచో నిప్పుడు మనము చేసినప్రసంగము నిరాధారము.

కు—ఏమి?

శ్యా—వారొక్కరినే చంపినచో వానిశిరస్సును మొండెమును బయటికి వచ్చినవి. ఇక నారాయణరావు సాలలో మనుష్య కంకాళ మున్న దనుట యెట్లు?

కు—అది కాదు. ఉన్నది. బయటికి వచ్చినశిరఃకబంధములొక్కనివి కా వని యిప్పుడు చెప్పవలసి యున్నది.

శ్యా—ఏమీ! ఎందుచేత?

కు—మనకుఁ బంపినశీర్షమును జోరాచార్యులే పంపియున్నారు. కాని శామ్యూల్యాలునింటికి వచ్చినది వారు పంపినది కాదు.

శ్యా—(ఆశ్చర్యముతో) మఱి యదెట్లు వచ్చినది?

కు—అది శామ్యూల్యాలు చేసినకపటతంత్రము.

శ్యా—నాకేమియును బోధపడ లేదు.

కు—మనము మొకట నొకతెల్వితక్కువపని చేసితిమి. నాఁడు సిరస్సు వచ్చినప్పుడు మన మూరకుండక చోరు లట్లుచేయుటయే మనకు మహోపకార మని చెప్పితిమి. అది చోరు లెట్లో తెలిసికొని మఱియుండెమును బంప మానివేసినారు? అట్లయిన శామ్యూల్యాలుగృహమున కది యెట్లు వచ్చెనని నీకు సందియము కలుగవచ్చును. అది శామ్యూల్యాలు పన్నినపన్నుగడ.

శ్యా—ఎట్లు?

కు—శామ్యూల్యా లొకపోలీసుభటుని సంహరించినాఁడు.

శ్యా—(ఆశ్చర్యముతో) శామ్యూల్యాలా?

కు—అవును.

శ్యా—మీవచనమందు నాకు నమ్మకము లేదు.

కు—అట్లయిన వినుము. శామ్యూల్యాలు కామాంధుఁడు. రామామణిపై నున్నమోహమువలన నితరకాంతను బెండ్లాడ లేదు. రామామణి నారాయణరావును బెండ్లియాడినపిమ్మటఁ గొన్నాళ్లు శామ్యూల్యాలు నిరాశుఁడయి యుండెను. అప్పు డతఁడొకవింతచర్య నడపెను. పోలీసుభటులలో రామస్వామి యనునతఁ డొకఁ డుండెను. వాని మొదటిభార్య మరణించెను. వాఁడు రెండవపెండ్లి చేసికొనెను. రెండవభార్య మిక్కిలియందకత్తె. నవయౌవనవిలసిత. ఆమెను గాంచి శామ్యూల్యాలు మోహించెను. అదియు వానిని జూచి చంచలచిత్త యయ్యెను. దాలిసహాయమున నిరువురకును రహస్య

సమావేశము గల్గుచుండెను. అది కొన్నిదినములకు రామస్వామికిఁ దెలియవచ్చెను. ఇఁక వారిరువురస్నేహమునకును భంగము గలుగ నుండెను. శామ్యూ లది తెలిసికొని యాయువతిసాయమున రామస్వామిని జంపి యథేచ్ఛగా వర్తించుచుండెను. ఆ రామస్వామిశవమును దాఁవకమున నుంచి తనగృహమున నొకచో దాచి యున్నాఁడు. అతని కెవ్విధమునకైన నాశవమును స్థలాంతరమునకుఁ జేర్ప నవకాశము లేక పోయెను. రహస్యకృత్యముల కనుకూలముగా నున్న దనియే శామ్యూ లాపెద్దగృహమున నివసించి యున్నాఁడు. చోరాచార్యులు నాకు వ్రాసినయుత్తరముసంగతులు విని శామ్యూలాశవమును ఖండించి శీర్షమును దాచివేసి మొండెము నొకపెట్టెలోఁ బెట్టి చోరాచార్యులు తనకు మొండెమును బంపినట్లు ప్రకటించినాఁడు. ఈనెపమున శామ్యూలు తనయపరాధమునుగప్పిపుచ్చుకొన్నాఁడు శిరస్సు నెప్పుడో యెక్కడనో పాఱవేయించి నిరుపద్రవముగా నుండవచ్చు నని శామ్యూలుద్దేశము. ఈహత్య తుదకు దాలికిఁగూడ దెలియనీయ లేదు. అతఁడు రామస్వామిభార్యను వివాహమాడెద నని నమ్మించి యిట్టిదుర్మార్గములోనికి దింపినాఁడు. కాని యతఁడింకను రామామణిపై చిత్తమును మరల్చుకొనలేక తత్ప్రయత్నమును విడువ లేదు. ఈమాటు నీసందేహము తీఱినదా?

శ్యా—ఆఁ ఏమీ! శామ్యూలిట్టిఘాతుకుఁడా?

కు:—ఘాతుకుఁడే కాఁడు. కామాంధుఁడు. మోసగాఁడు. నీచవర్తనుఁడు.

శ్యా:—ఈవృత్తాంతమును వెల్లడింపరాదా?

కు:—ఏమిలాభము? అందులకుఁ దగినసాక్ష్య మేదీ?

శ్యా:—ఆహా? శామ్యూ లెట్టితంత్రమును బన్నెను. అది సత్యమనియే నమ్మి యుంటిని.

కు:—అట్లు నేనును నమ్మి యున్నాను. రాత్రిసంచారము వలన నీగూఢచర్యలు తెలియవచ్చినవి. పరిశీలించినకొలంది నీపుర మున నద్భుతము లగురహస్యములు వెలువడుచునే యున్నవి.

శ్యా:—శామ్యూయేలుమందిరమును బరిశోధించిన లాభ మం డునేమో?

కు:—శీఘ్రము దొరకు ననియా?

శ్యా:—అవును.

కు:—శామ్యూ లంతబుద్ధిహీనుఁడు కాడు.

శ్యా:—పోలీసుభటులమరణమునకు శామ్యూలే కారణము కాదా?

కు:—అన్నమాటయే. ఒకదాని కతఁడు ప్రత్యక్షకారణము. రెండవదానికిఁ బరంపరాకారణము.

శ్యా:—అనఁగా?

కు:—శామ్యూ లొకపోలీసుభటుని దనచేతులతోనే సంహ రించినాఁడు. రెండవవానిని దనశత్రువగు నారాయణరావుచే జంప నియమించి యతనిచే వాఁడు మరణించునట్లు చేసెను.

శ్యా:—అట్లయిన మనవిహితకృత్యమును గొంత నెఱ వేర్చినట్లే?

కు:—ఏమిలాభము? ఘాతుకులను దెలిసికొంటిమి. కాని వారే ఘాతుకు లని నిర్ణయింపఁదగినసాక్ష్యమును తేలే కున్నాము.

శ్యా:—ఆఘాతుకులు జాగరూకులై వర్తించుటచే మనకు నిదర్శనములు లభింప కున్నవి.

కు:—కొలఁదిదినములలో నొకటి ప్రకటితము కావచ్చును.

శ్యా:—ఏమది?

కు:—ఆయువతికిని శామ్యూలునకును విరోధము కాక

మానదు. శామ్యూ్యాలాయువతిని నిరసించి రామామణివంకకుఁ దిరుగు చున్నాఁడు. అప్పు డాయువతి కలహింపక మానదు. దాని నుపాయముచే మనపక్షమునకుఁ జేర్చుకొంటిమేని తన్మూలమున శామ్యూ్యాలు ఘాతుకుఁ డని స్థాపింప వచ్చును. రెండవదానిఁగుఱించి యాలోచింతము. మొన్న పతనమందిరమున నాయిరువురను బంధించి నచో మనకార్యము చక్కఁ నగును. కాని వ్యర్థ మయ్యెను. వారు తెల్లవాఱునందాక నక్కడ శయనింతు రని నమ్మి యున్నాను. నే నామందిరమున వెనుకప్రక్క దాగికొని యుండ నాపురుషులలో నొకఁడు పెరటిలోనికి వచ్చెను. అప్పుడు వాని కేదోయనుమానము తట్టినది. వాఁడు సమయము చూచి నేను బోలీసువారినిమిత్త మరిగి నప్పుడు రెండవవానితో వెడలిపోయి యుండును. అదిమొదలు పతనమందిరము తెఱవఁబడనేలేదు. ఒకవేళఁ దెఱవబడినను నాన భ్యులు వెంటనే పోవు చున్నారు. కాని యచ్చట నిదురింప లేదు. ఇట్లే ఫలోన్ముఖము లగుకార్యములు చెడిపోవుచున్నవి. అందుల కాదుష్టులజాగరూకతయే కారణము. శ్యామలా! ఇఁక నీ వొకటి చేయుము. ఈపురమున వేశ్యావాటికకొరయం దున్నమందిరములో నాయువతి యున్నది. నీవు రహస్యముగా నామె ప్రవర్తన మరయు చుండుము. తగినసమయము చూచి శామ్యూ్యాలునకు నామెకును భేదము గల్పింపుము. భేదోపాయమే మనకిప్పట్టున నవలంబనీయము. నేను బతనమందిరమును, డాక్టరుగారి దివ్యమందిరమును గాచికొని యుండి కార్యమును జక్కబెట్టయత్నించెదను" అని చెప్పి యతనిఁ బంపివేసి కుటుంబరా వుచితవస్త్రములు దాల్చి పురములోని కరిగెను.

నారాయణరావింట లేనిసమయమున రామామణి యొక్కతెయు దనగదిలోఁ గూర్చుండి యేదియొగ్రంథమును బఠించుచుండెను అట్టిసమయమున శామ్యూలారామమందిరమును బ్రవేశించి వాకిట నిట్టటు పచారుచేయుచుండెను. రామామణి వచ్చినశామ్యూలును జూచి మేడపైకి రావార్త పంపెను. శామ్యూలు మెల్లమెల్లగా నడుగు లిడుచు నాఁడు తన్ను రామామణి యెంతనిందించునో యని సంశయించుచుఁ బోయి వినయవినమితగాత్రుఁడయి యామెకు సలాము చేసి తదీయానుమతిని నొకయాసనమునఁ గూర్చుండెను. రామామణి యవనతముఖియై యూరకుండెను. అప్పుడు శామ్యూలు ధైర్యము తెచ్చుకొని "ఓరామామణీ! ఎంతకష్టము. లోకములో భగవంతుఁడు మంచివారికే యాపదలను గల్గించుచుండును. ఆహా! పాపము, నీవంటిసుకుమారాంగికి, నీవంటివిద్వాంసురాలికి, నీవంటిపరోపకారిణికిఁ గారాగృహవాసమా! అక్కటా! ఎంతపని జరిగినది! తగినసమయమున నీకు సాయము చేయుభాగ్యము నాకు లభించినది కాదు. గ్రామాంతరమున కరిగి నేడే వచ్చితిని. ఈ వార్త నాచెవిని బడెను. అప్పటినుండియు నేనొందుసంతాపమునకుఁ బరిమితి లే"దని పలికెను.

అతనివాక్యములు చెవిని బడగానే రామామణి కోప మొక్కపరి విజృంభించెను. అతని నానావిధముల నిందించి కసితీర్చుకొనవాగింద్రియము మిక్కిలితొందరపడఁ జొచ్చెను. కాని యామె దానిని మరలించి మిక్కిలిశాంతమును వహించి "అయ్యా! ఆయవ ప్రాణముగాఁ జూచుకొనుచుఁ ద్రికరణశుద్ధిగా విశ్వసించి యున్నమా

స్నేహితులే మమ్ము మోసపుచ్చుచుండ మాకుఁ గష్టములు గాక సుఖము లెట్లు వచ్చును" అని పలికెను.

అత్యంతకోపాక్రాంతస్వాంత యగురామామణినోటినుండి యట్టి మృదువచనములు వెలువడినందులకు వినువార లాశ్చర్యము చెందక పోరు. కాని కపటచిత్త యగునామెస్వభావమును బరిశీలించినవా రట్లు వింత పడరు. తనమనస్సులోని కోప మంతయు నొక్కపరి వెడలఁబోసినఁ దద్భయముచే శామ్యూయాలు తనయింటికిఁ దొంటివలె రాఁడనియు నందువలనఁ దననిశ్చితకార్యము ఫలింప నేర దనియు గ్రహించి రామామణి యట్లు గావించినది. కాని యామె యభిప్రాయమును స్థూలబుద్ధి యగుశామ్యూయాలు గ్రహింపఁ గలఁడా? తా నొనర్చిన యపరాధమునకు రామామణి యెంతకోపించునో, యెట్టినిందావాక్యములు పలుకునో, తనయింటికి రావల దని యెక్కడ నిషేధించునో యని శామ్యూయా లెంతయో భయపడుచు నచ్చటికి వచ్చెను. ఆమె మృదువచనములు వినగానే యతనిగుండె కుదుటఁబడినది. ఇఁక గండము గడచిన దని సంతసించి యతఁ డామెతో నావాక్యమును సావధానచిత్తముతో నాలకించి యందు నాయపరాధ మున్నచో శిక్షింపుము. నీయాజ్ఞకు బద్ధుఁడను. నాఁడు నీయభిలషితకార్యమును దీర్ప నా కాజ్ఞాపించితివి. నే నందులకు నిండుమనంబుతో నంగీకరించి యింటి కరుగునప్పటికి రాజధానికున్నపాటున రావలసిన దని పైయధికారు లుత్తరువు చేసిరి. మఱునాఁ డుదయముననే నేను ప్రయాణమై పోవలసి యుండెను. నేను దిరిగి వచ్చుదాఁక నీకార్యము ను నిలుప నిష్టము లేక నాప్రయాణమునకుఁ గావలసిన వస్తువులను, రాజకీయము లగుకాగితములను సవరించుకొనుచు నాకత్యంతాప్తుఁ డగునొకసేవకు నందుల కాజ్ఞాపించితిని. నిశీథ సమయమునకు వాఁ డాశవమును దెచ్చి నాకుఁ జూపెను. కాపా

యవస్త్రావృత మగునాశవము యోగిని దనియే నమ్మి నీకుఁ దెచ్చి చూపితిని. నీవును జూచితివి. కాని నీవును నావలెనే మోసపోయితి వి. ఆశవమును గుర్తింపలేక పోయితివి. నాయాప్తసేవకుఁడు న న్నె ట్లు మోసపుచ్చెనో చూడుము. వాఁడు చేసిన మోసమును చినవెంటనే యాకపటశీలునిఁ బనినుండి తప్పించివేసితిని త్మ నిపు డెంతశిక్షించిన నేమిలాభము? ఆనీచుని ఖం లు చేసి పాఱవైచినను మీ రనుభవించినకష్టములు పో అని శామ్యూలు తనయపరాధమును గప్పిపుచ్చ దీ మొనర్చెను.

రా:—కావచ్చును. మీ భటుఁడు చేసినమోస మాకు నష్టము లేదు. ఆశవమును మాతోఁటలోఁ బూడ్చి చేతఁ గదా మా కింతకష్టము సంభవించినది. మీరు సమీపమున నుండియు నిట్టిపని చేయించుట ధర్మమా? మా కాప్తమిత్రులు మీ రున్నా రనియే నేను వెంటనే లోనికిఁ బోయితిని. లేనిచో నాశవమును గొనిపోవునంతదాక నచ్చట వేచియుండనా? అట్లున్న మా కీయాపద సంభవించునా? ఆ మా యాపదకు మీరే కారణ మనుటకుసందియ మున్నదా?" అని పలికెను.

తనదీర్ఘోపన్యాస మంతయు రామామణిమాటలవలన వ మ్మగు టయే కాక తా నపరాధి యైనట్లు స్థిరీకృత మగుటచే శామ్యూలు కొంచెముకళవళపడి కలఁగినమనస్సును జక్కచేసికొని రామామణిని జూచి "అదే చెప్పఁబోవు చున్నాను. అది యెట్లు సంభవించినదో చూడుము. నీవు లోపలి కరుగగానే నే నాసేవకునితో నాశవమును గొనిపోవఁ బ్రియత్నించు చుండ నామార్గమునఁ గొందఱుమార్గ స్థులు వచ్చు చుండిరి. వారికిఁ దెలిసినచోఁ బ్రమాదించునేమో యని మేము కొంతసే పచ్చటనే వేచి యుం

మాకుఁ దగ్గినది కాదు. అందుచే నే నాసేవకుని కాపని నియో గించి ప్రయాణత్వరచే నే విడలిపోయితిని. నే వెళ్ళునప్పుడు వాని ంతయో చెప్పి పోయితిని. ఆతెల్లవాఱుజాముననే నేను గ్రామాం ఛుఁ బోవుటచే నా కీభటునివృత్తాంతము తెలిసికొనుట కే చిక్కినది కాదు. నిన్ననే నావృత్తాంతము వాని మార్గస్థులు పోవునప్పటికిఁ జాలకాలము పట్టె ననియు, డాశవమును వల్లకాటివఱకును గొనిపోవుట కష్టమనియు ునవలె సాంద్రముగాఁ బెరినినతోఁటలో దాచిపెట్టిన తెలియ దని యట్లొనర్చితి ననియు వాఁడు చెప్పెను. మి చేసిన నేమిలాభము? ఆనాఁడు నాకాప్రయాణత్వర నింతప్రమాదము పుట్టక పోవును. నే నే యున్నచో మీ కీయాపదను రానిత్తునా? నావంటివాఁడు నీకు స్నేహితుఁడై యుండియు సమయమునకుఁ బనికిరాక పోయితినిగదా యని మిక్కిలి విచారించు చున్నాను. ఇంతయేల? ఆపద వచ్చినదే యనుకొనుఁడు మీరు కారాగృహమునకు వెళ్ళవలసినట్లు తెలియగానే నా కొక తంతివార్త నంపిన నిముసములలోవచ్చి మీచెంత వ్రాలనా? వారిలి మీయాపద పటాపంచ లగునట్లు చేయనా? ఇప్పు డేమి యాలోచించినను లాభ మేమి? ఆపదలం దట్టియోజన ముండ వలెనను? అని తనలోపమును గప్పిపుచ్చ మరల నుపన్యసించెను.

రామామణి వానికపటవాక్యచాతుర్యము నంతయు విని తల యూఁచుచు నూరకుండెను. శామ్యూ లూరనుండియే లేఁడని పించు కొన్నట్లు రామామణికిఁ దర్వాతఁ దెలిసినది. అతఁడు చెప్పు చున్న దంతయుఁ గల్ల యని యామె యెఱుఁగును. ఒక్కమాటచేతనే యామె శామ్యూలుమోసమును వెల్లడింప గలదు. కాని యామె ుఁరాలివలె నూరకుండెను. ఆమె తనవచన

ములను బూర్తిగా విశ్వసించిన దని నమ్మెను. ఆయిరువురు నొక్క-నిమిషము మౌనముద్ర వహించి యుండిరి. అప్పుడు రామామణి యిట్లనియెను. "శాస్త్ర్యులుగారూ! విచారింప నేల? మాకీయాపద తెచ్చిపెట్టినది దైవము గాని మ రెవ్వరును గారు. ఇంక గతమును ద్రవ్వకుఁడు. దానివలన లాభము లేదు. ఈసాయంసమయమున మీరు నాకు దర్శన మిప్పింపవలెను. మీతో నొకరహస్యము మాటాడవలయును. మఱియొక మనవి. ఇదివఱకు మాకు ధనమంతయవసరము లేకపోయినది. మొన్న మాకు సంభవించినకష్టములచే మాధన మంతయు వ్యయ మైనది. మీ రిచ్చెడిధన మిప్పట్టున నిచ్చినచో నుచితముగా మీ రిచ్చినట్లు సంభావించెదను." అని పలికెను.

అది విని శాస్త్ర్యులు "నాంటిసాయంసమయమునకుఁ దప్పక వచ్చెద"నని చెప్పి యామెయొద్ద సెలవు గైకొని వెడలి పోయెను.

౭

బగ్గుదొరగారికిని రామామణీనారాయణరావులకును స్నేహము క్రమ్ముగా ముదురుచుండెను. దొరగారును వారును గలిసి యొకమాఱు నారాయణరావు మోటారుబండిలో విహారార్థము పోవుచుండురు. ఒకమాఱు వా రందఱును గలిసి దొరగారిబండి యెక్కి-పోవుచుండురు. మొదట దొరగారు నారాయణరావునకు విరుద్ధ

ముగానే వర్తించెను. కాని యతఁడు నిరపరాధుఁడని తెలిసినప్పటినుండియు నతని కతనియం దధికవిశ్వాసమును దయయు జనించినవి. ఆపురమున నున్న శిగౌరవ మందుచు వైద్యమునం దద్వితీయుఁడని పేరొందినవర్తించునారాయణరావునకుఁ బరాభవమును, మహాదుఃఖమును, గల్గించినందుల కతనియంతరాత్మలో సంతాప మొదవియుండ వచ్చును. తనవలన నతనికిఁ గల్గినయపకృతిని మఱపింపఁ జేయుటకే దొరగా రతనితో సంతమైత్రి వహించి వర్తించుచున్నారనుట యనాలోచితము కాదు. కాని దొరగారిమనస్సు నంతగా నాకర్షించినది నారాయణరావునందలిదయ యనుటకంటె రామామణిసౌందర్యవిలాస మనుటయే సముచితము.

ఒకనాఁడు దొరగారు తనకార్యస్థానమున నుండఁగాఁ గుటుంబరావు పోయి సందర్శించెను.

దొ—ఓహో! కుటుంబరావా! వింతలేమి? మీరిచ్చటికి వచ్చి చాలకాలమైనది. కార్యము ఫలించుచున్నదా?

కు—...కార్యప్రయత్నము ఫలించినది. ఆఫలము ననుభవించుటయే ...

దొ—పరిశోధనవలన గూఢచర్య లేమైనను దెలియవచ్చెనవా?

కు—అవును.

దొ—తగిననిదర్శనము లున్నవియా?

కు—ఆదుష్టులు మిక్కిలియూహాపోహాలు గలవారు. ఎంత జాగరూకతతోఁ బరిశోధించుచున్నను నా రెట్లో తెలిసికొని తప్పించుకొని పోవుచున్నారు. గోపాలరావును బట్టుకొన బహుశ్రమ చెందితిమి. కాని యతఁడు ప్రాణత్యాగము చేయుటచే మాప్రయాసము వ్యర్థమైనది.

దొ—సరియే. దాని కేమి? ప్రస్తుత మేమి?

కు—అయ్యా! చోరాచార్యులవారిని గుర్తించితిని. చోర సంఘములోనివారని కొందఱను స్థిరపఱచితిమి. వారంద ఱీపుర మునందే యున్నారు.

దొ—(ఆశ్చర్యముతో) వా రెవ్వరు?

కు—మీ రిది రహస్యముగా నుంచవలెను.

దొ—సరియే. చెప్పుము.

కు—డాక్టరునారాయణరావుగారే చోరాచార్యులు.

దొ—(నవ్వుచు) బాగు బాగు. ఇంక నెవ్వరు?

కు—శ్రీనివాసరావు మొదలగువారు.

దొ—రామామణియో?

కు—ఆసంఘములోనిదే.

దొ—పోలీసుభటులను జంపినవారు వారే కారా!

కు—అందొకని వారు చంపిరి. రెండవవానిని రామయ్యా లుగారు. (అని చెప్పి తనకుఁ దెలిసినయంశములన్నియు వినిపించెను.)

దొ—(అది వినియు నతనివచనములను నమ్మక) బాగు. కుటుంబరావూ! దొంగలను బాగుగానే పట్టుకొంటివి. నీవు పెద్ద వాఁడ వగుటచే యుక్తాయుక్తజ్ఞానము నీకు నశించిన ట్లున్నది. వారు దొంగలా? వా రెంతమంచివారో, ఎంతగౌరవాస్పదులో నీకుఁ దెలియునా?

కు—తెలియును. సుగుణము నంటిపెట్టుకొనియే దుర్గుణము లుండును. లోకానందకరుఁ డగుచంద్రునియందు మచ్చ లేదా?

జగ్గు—(విసుగుదలతో) అదిగో, నీవు మరల యుక్తుల నా రంభించితివి! ఒకదాని కొకటి కూర్చి వాదమునకుఁ దెంచుచున్నావు.

అంతియ కాని యొకటిరెండుమాటలతో నీయభిప్రాయమును వెల్ల డింపవు.

కు—చిత్తము. ఆగ్రహింపకుండు, వారు మంచివారైనను గౌరవాస్పదులవలెఁ గనఁబడు చున్నను నేను జెప్పినదుర్గుణము వారి కుండవచ్చును.

బగ్గు—నీ కుస్మారవ మెత్తు చున్నదా యేమి! ఇంకను నా యంశమునే సమర్థించు చున్నావే! నిజముగా వారు దొంగ లగుదురా?

కు—అవును. దొంగలే.

బగ్గు—(నవ్వుచు) కుటుంబరావు, నేఁడు వారిని దొంగ లన్నావు. జేపు నన్నందువు. మంచిపరిశోధకుఁడవే. పొరుగూళ్లకు బోయి వృత్తాంతము లరసి యపరాధకుల నరయుటకు మాఱుగా నీ యూరు విడలక గుఱ్ఱపుబండిపైఁ గూర్చుండి సర్వదా విహరించుచు, నే మేమైనఁ గోపింతుమేమో యని వచ్చి వారు దొంగ లనియు, [illegible] దొంగ లనియుఁ జెప్పెదవు. ఇఁక నీకు శక్తి లేదు. తిరుగుట [illegible] చక్కవ. ఇఁక నీ వుపకారవేతనము పుచ్చుకొని యొకమూలఁ గూర్చుండుట మంచిది. ఎదుటివారిగౌరవ మాలోచించి మాటాడము. అది మిక్కిలి ప్రమాదించును.

కు—చిత్తము. మీరు సావకాశముగా నామనవి వినుఁడు. నా కింకను జవసత్వము లుడుగ లేదు. బుద్ధి నశింప లేదు. అట్టిదశ వచ్చినప్పు డుపకారవేతనము పుచ్చుకొనుచు మూలనే పడి యుండెదను. నే నాడినవి పొల్లుమాటలు గావు. ఎదుటివారిగౌరవ మాలోచించియే చెప్పు చున్నాను. వా రపరాధు లగుట నిక్కము. అపరాధకు లీయూరనే యుండఁగనే నేను పొరుగూళ్లకుఁ బోయి యేమి చేయుదును? నే నీపురమునకు వచ్చినప్పటినుండియు వారిప్రవర్త

నము లరయు చున్నాను. నిశ్చయముగా నారాయణరావు మొదలగువారే యపరాధులు.

బగ్గు—నీవు చెప్పినది యేమియును సందర్భముగా లేదు. అంతటిధనసంపన్నులను, అంతటివిద్యాసంపన్నులను, నపరాధులన్నచో నెవ్వరు నమ్మెదరు?

కు—వారు విద్యాసంపన్ను లైనంగా నచ్చురు. కాని ధనసంపన్నులుమాత్రము కారు. ఒకవేళ ధనసంపన్ను లైన దొంగతనమువలననే యై యుండవచ్చును.

బగ్గు—దొంగలకు మోటారుబండి యేల? గుఱ్ఱపుబండ్లేల? నీవు చెప్పిన దేమియు నుచితముగా లేదు.

కు:—మీరు చక్కగా నాలోచించినచో సముచితముగానే యుండును. నేను మొదటనే చెప్పితిని. మన మన్వేషించు చున్న దొంగలు నాగరకశిఖామణులు గాని యనాగరకులు గారు. ఇది దొంగతనములోం గ్రొత్తరకము. అయ్యా! మఱియొకవిషయ మాలోచింపుడు. నారాయణరావు గర్భదరిద్రుడు. శ్రీనివాస మంతకంటెను బరమదరిద్రుడు. ఇట్టివారికి మోటారుబండ్లు లభించుటకు ధన మెక్కడిది. మఱియు నారాయణరావు నింట నున్న దివ్యవస్తుసముదాయము, విద్యుచ్ఛక్తిదీపములు మఱియే మందిరమందునుగూడ లేవని చెప్పవచ్చును. ఈమహావైభవమునకు విత్త మెక్కడిది?

బగ్గు:—ఆవైభవ మంతయుం జోరధనమువలననే సంప్రాప్తమైన దందువా యేమి?

కు:—కాక మఱేట్లు!

బగ్గు:—రామామణీనారాయణరావులు వైద్యవృత్తివలన ధన మమితముగా గణించు చున్నారు. తెలియునా?

క:—వా రార్జించునది యేమాత్రము? వారికట్టువస్త్రము
లకే చాలదు. దొరగారు పొరపడు చున్నారు. వారి కీవైద్యవృత్తి
వలన లభించెడిధనముకంటెఁ జౌర్యమువలన సంప్రాప్తమగుధనమే
యధికము. వారు కేవలము దంభాచారులు. మీసంపత్తియంత
యును వైద్యవృత్తివలననే లభించిన దని పైకిఁ జెప్పుదురు.

బగ్గు:—నీవు చెప్పినది సత్యముగాఁ దోఁప లేదు.

క:—మీ రాలోచింపకపోవుటచే నట్లు తోఁప వచ్చును.
వారికి వైద్యమువలనఁ బెద్దరాఁబడి లేదు.

బగు:—వా రెల్లకాలములందును రోగులకు మందు లిచ్చు
చునే యుందురు. అందువలన వారికిఁ రాఁబడి లేదందు వేమి?

క:—వా రూరివారిని మంచి చేసికొనుటకు గాఁ జాలమంది
కుచితముగానే మందు లిచ్చు చున్నారు.

బగ్గు:—అట్టిపరోపకారచింత యుండుట మంచిదే కాదా;

క:—కాని యది స్వార్థాభిలాషముచేఁ జేయు చున్నది.
[illegible]బుద్ధితోఁ జేయునది కాదు.

బ:—అందు స్వార్థమే మున్నది?

క:—ఉన్నది! పరోపకారమువలనఁ బ్రజాగౌరవము లభించు
ననియు నాగౌరవమునఁ దమలోపములను దాఁచుకొన వచ్చు
ననియు వారితలంపు.

బగ్గు:—నీవు చెప్పెడి దంతయు విపరీతముగా నున్నది.

క:—మీరు రహస్యముగా వారిప్రవర్తన మరయుదు రేని
నా చెప్పినది మీకు విపరీతము గాదు. కాని యీవృత్తాంతముమా
త్రము వారికిఁ దెలియనీయకుఁడు.

బగ్గు:—యుక్తాయుక్తజ్ఞానము లేక నీవు పల్కినయసంన

ర్థములన్నియు నామిత్రులచెవిని వేసి వారిమానసమును గలఁగించు వాఁడను గాను.

కు:—(తనలో) అదియే నాకుఁ గావలసినది. (ప్రకాశముగా) నే నిట్లను చున్నానని మీరు కోపింపకుఁడు. మఱియు నాదొక మనవి యున్నది.

బగ్గు:—అది యేమి?

కు:—వారిని బట్టి బంధించుటకు నాకనుజ్ఞాపత్రము దయ చేయుఁడు. సమయము చూచి వారిని బంధించెదను.

బగ్గు:—చాలు. చాలు. మంచిమనవియే. మొన్నమొన్ననే నారాయణరావున కవమానదుఃఖము గల్గించి విడిచి పుచ్చితిమి. అతఁడు నిరపరాధుఁడని తెలిసినప్పుడు న్యాయాధికారు లెట్లు చీవాట్లు పెట్టినారో తెలియునా? దాని కంతయుఁ గారకుఁడు శామ్యూల్సు. నీ విప్పుడు మరల వారిని బంధించి వారికిఁ బరాభవదుఃఖమును గల్గింపఁ జూచు చున్నావా? నే నందుల కంగీకరించువాఁడను గాను. మఱియు మాటిమాటికిని నిరపరాధు లగుటగుమా [illegible] చున్నచోఁ బ్రజలు మనల నిందింపరా? పైయధికారులు మనల నుద్యోగమునుండి తొలగింపరా?

కు:—మీ రట్లనుట ధర్మము గాదు. మీరు మాకుఁ గావలసినప్పుడెల్లను దోడుపడకున్నఁ గార్యములు నెఱవేఱవు. నారాయణరావు వెనుక నిరపరాధుఁడే. కాని యిప్పు డట్లు కాదు.

బగ్గు:—ఎట్లు నిశ్చయించుట? నారాయణరావుతోఁటలో శవము పూడ్పఁబడి యుండుటచే నతఁ డపరాధి యనుకొనుట కవకాశము లేకపో లేదు. కాని యాలోచింపఁ దుద కతఁడు నిరపరాధుఁడే.

కు:—అవును. అది యొక కపటనాటకము. దాని నాడించిన వారు శామ్యూ్యాలుదొరగారు. మీరు సావకాశముగాఁ జిత్తగించిన మనవి చేసెదను.

దొ:—మనశామ్యూ్యాలు గూడ ఘాతుకజనుఁడా! అంతమంచి వాఁడు మఱియొకఁడు లేడు. అతనిస్వభావ మెఱుఁగక యిట్లనుచున్నావు. ఒకలపై దోషారోపణ మొనర్చుట నీస్వభావము. కార్యకారణభావము చక్కఁగా నాలోచించి యపరాధము నిశ్చిత మైనప్పుడు గాని యాజ్ఞాపత్ర మొసఁగను. అది యంతయును వినుటకు నాకిప్పు డవకాశము లేదు. సాయంసమయమున నావిడిదికి ర"మ్మని చెప్పి యప్పటికే రమారమియొకగంట లగుటచే మోటారుబండి నెక్కి విహారార్థ మరిగెను.

కుటుంబరా వప్పటికి మరలి వచ్చి యుచితవస్త్రములు దాల్చి నిశ్చితసమయమునకు దొరగారియింటి కరిగెను. అతఁ డొకసేవకుఁడు తెచ్చి వేసినకుర్చీపైఁ గూర్చుండి దొరగారిరాక కెదురు చూచు [illegible]. కాని నాఁడు దొర యథాకాలమున కిల్లు చేర లేదు. [illegible]లు నుండగానే తొమ్మిది, పది గంటలు కొట్టెను. కాని [illegible] చేర లేదు. అంతరాత్రి యైనను నాఁ డతఁ డిల్లు చేరకుండుటకుఁ గారణ మే మో యని యూహించియుఁ దెలియఁజాలక యొకభటునిఁ బిలిచి దొరగారు నారాయణరావుగారియింట నున్నా రే మో తెలిసికొని ర"మ్మని పంప వాఁ డచ్చటి కరిగి వచ్చి "ఈదినము దొరగా రచ్చటికిఁ బోవనే లే దఁట!" అని చెప్పెను. అంతటఁ గుటుంబరావు నాఁటికి దొరగారిదర్శనము దుర్లభ మని యెంచి యింటికి మరలి వచ్చెను.

201

నాఁడు రామామణిని జూచివచ్చినప్పటినుండియు శామ్యూలధికో త్సాహభరితుఁడై యుండెను. తనకపటవచనము లామె విశ్వసించినదని యతఁడానందించెను. మాయామాటకము నాడించి యాయువతిని మోసపుచ్చినందుల కతఁడు తన్నుఁదానె మెచ్చుకొనెను. తాను మహాపరాధ మొనర్చినను నది మఱచి యాకాంత నాఁడు తనపై నత్యంతగౌరవాదరములు చూపినందులకు శామ్యూలానందించి యిఁక నామెకు విరుద్ధముగా వర్తించుట తగదని నిశ్చయించి తదీయధనమును నామె కిచ్చుటకు సిద్ధము చేసెను.

భానుఁడు పడమటిదిశ కరిగెను. శామ్యూలు కార్యస్థానమునుండి యింటికి వచ్చి యుచితవస్త్రములు ధరించి రామామణీసందర్శనార్థమరుగు చుండఁ గుటుంబరావతని కెదు రయ్యెను. పరస్పరవందన ప్రతివందనము లాచరించుకొన్నపిదపఁ గుటుంబరావు ... సంభాషించెను.

కు:—శామ్యూలుగారూ! మీనిమిత్తమే వచ్చుచున్నాను.

శా:—ఏమి సెలవు.

కు:—బర్కుదొరగారియుదంతమే మైనను దొరి...

శా:—లేదు. చుట్టుపట్లగ్రామములఁ దంతీవార్త... కాని యేమియును లాభము లేక పోయెను. ఆ యన ... గా మాయమైనాఁడు.

కు:—ఇదేమి? చిత్రముగా నున్నది...

శా:—ఈపురమునఁ గల...

...యనుగుట యాశ్చర్యము కాదా? ఆయననిమిత్తము ...వులకు భటులను బంపినాను.

కు:—ఆవిషయమై మనము తగినప్రయత్నము చేయవలెను. ఆదినమున నతఁడు మోటారుబండి నెక్కి విహారార్థ మరుగుట యెఱుఁగుదును. మోటారుబండి యెచ్చటనైన నున్నదేమో?

శా:—లేదు. అదియును గానరా లేదు.

కు:—ఇది చోరాచార్యులవారికృత్య మై యుండవలెను.

శా:—చోరవృత్తాంత మేమియుఁ దెలియ లేదు కదా!

కు:—లేదు. ఆప్రయత్నమునే చేయు చున్నాను. కాని మీ రిచ్చటి కేగు చున్నారు విహారార్థమా?

శా:—కాదు. ఒకవ్యవహారమును బరిష్కరించుటకు.

కు:—అది నాకుఁ దెలియ వచ్చునా?

శా:—త ప్పేమి? రామామణితండ్రి యుక్తవయస్సు వచ్చిన పిమ్మటఁ దనకుమారి కియ్యవలసిన దని నాకుఁ గొంతధన మిచ్చి ... బోవు చున్నాను. బగ్గుదార ... కార్యస్థానమునకు వచ్చువేళకు నే నచ్చట నుండ వలయును. మీరుకూడ నొకపరిఁ గార్యస్థానము నకు వత్తురా?

కు:—ఆటంకము లేదు. తప్పక వచ్చెదను.

...ంతరము కుటుంబరావు తనలో "దీపకాంతికి శలభమువలె ...మణీదివ్యసుందరరూపమున కితఁడు భ్రాంతి చెంది స్వరూప నాశన... నున్నాఁడు. ఆహా! మోహ మెంతయపాయకర మైనది. ...కిఁ జిరకాలపరిచితుఁడు. ఇతని సాయమున రామా ...ంచుకొనుట మంచి" దని యూహించి ...నకు వచ్చినప్పటినుండియు రామా

మణిగారిని సందర్శించి పరిచయమును సంపాదింపఁ దలంచు చున్నాను. కాని నా కది యింతవఱకును లభింప లేదు. మీతోఁ గూడ నన్నచ్చటికిఁ గొనిపోయి నాకు వారిదర్శనము చేయింతురా!" అని యడిగెను.

కుటుంబరావు మనోరథము శామ్యూ్యాలునకుఁ గష్టమని పించెను. కుటుంబరావు తనతో వచ్చినచోఁ దమరహస్యమునకు భంగము గల్గునేమో యని యూహించుచు శామ్యూ్యాలు మౌనము ద్రాంకితుఁడయ్యెను.

కుటుంబరా వూరకుండక "అయ్యా! శామ్యూ్యాలుగారూ! ఊర కున్నా రేమి? ఈనామనోరథము మీవలననే ఫలింపవలెను. నన్నుఁ గూడ మీతోఁ గొనిపొం" డని కోరెను.

"అయ్యా! సరియే. అట్లే చేయవచ్చును. కాని నా రా... వూర లేఁడు. మఱియొకపరియైనచో వా రిరువుర సందర్శ... జేయ వచ్చును. మీ రట్లు చేయరాదా?" అని శామ్యూ్య...

"డాక్టరుగారి నిదివఱకుఁ జూచి ...న్నాను. అతనితో న... బరిచయ మబ్బినది. నేఁడు రామామణి... ...నమును జేయింపు... ఇదియే నాకోర్కి" యని కుటుంబరావు క...

"నా కేమియు నభ్యంతరము ... ...యిలుగు చున్నాను. నన్నందులకే యా... ...చిక్కునో చిక్కదో" యని నాసందేహము.

"అట్లు శంకింపఁ బని లేదు. సమయము చిక్కనిచో ... వచ్చెదను. మీరుమాత్రము వెనుదీయక నన్నుగుఱించి యామెకుఁ దెలుపవలయు" నని కుటుంబరావు ప్రార్థించెను.

శామ్యూ్యా లందుల కంగీకరించెను. వా రిరువురును రామామణి మందిరమున కరిగిరి. కృతపరిచయుఁ డగుటచే శామ్యూ్యాలు ముం

దుగా మేడపై కెక్కి పోయి యామెను సందర్శించి యుచితమర్యాదలు పడసి "మీసందర్శనార్థము కుటుంబరావు వచ్చి వాకిట నిల్చియున్నాఁడని చెప్పెను. అతనిపేరు వినఁగానే రామామణిముఖము వెలవెలపోయెను. మనస్సున నాందోళన ముదయించెను. అయిన నామె సహజధైర్యవతి గావునఁ దనలోఁ గొంచెము యోజించి కుటుంబరావు వచ్చుగాక. అందువలన నాతలంపున కాటంకము లేదు. మఱియు నప్పని యతనిసముఖమున వర్తిల్లినచో నాకు మఱింతమంచి" దని యూహించి మందహాసముతో శామ్యూయెలును జూచి "అయ్యా! అతఁడు రహస్యాపరాధపరిశోధకుఁ డఁట కాదా! మాయింటిని బరిశోధించుటకు రాలేదుకదా?" అని పల్కెను.

"ఆమాట పల్కెదేవి? మీయింటిని బరిశోధింప నెవ్వరికి అతఁడు మంచివాఁడు. ఉద్యోగమున గొప్పవా రగుమీ...రిచ సంపాదించుకొన వచ్చెను. అంతకుఁదప్ప మ రేమియును" అని శామ్యూయెలనెను.

అది విని రామామణి లోనికి గొనిరండని పల్క శామ్యూయెలు ...దకి దిగివచ్చి కుటుంబరావును బిలిచెను. అతఁడు శామ్యూయెలును బలికెను. ఆయిరువురును మేడపై కెక్కి పోయిరి. అట్లు పోవునపుడు కుటుంబరా వతిజాగరూకతతో నలువలంకులు పరిశీలింపఁ దొడగెను. అతఁడు శామ్యూయెలుతో నరిగి మూర్తీభవించిన సౌందర్యమువలె నున్నరామామణిని సందర్శించెను.

౬

రామామణి సౌధ మతిసుందర మైనది. అందు విశాల మయి మనోహర మగుకచ్చేరీచావడియొకటి యున్నది. దాని కొక వైపున శయ్యాగృహము గలదు. దాని కిరుపార్శ్వములందును జిన్నకొట్టుగదు లుండెను. ఆ చావడిమధ్యభాగమున నతిసుందరమగుబల్లయొకటి యమర్పఁబడెను. దానిచుట్టును రుచిరాసనము లుండెను. ఒకవంక పుస్తకములతోనిండిన బీరువా లుండెను. మఱియు నది స్వదేశవిదేశవస్తుసముదాయముతోఁ జక్కఁగా శృంగారింపఁబడి యుండెను. దానిప్రక్క గదియం దున్నయంత్రమునుండి విద్యుచ్ఛక్తి ప్రసరించుటకై తీవెలు పలుతావులను సంఘటితములై యుండెను. విద్యుద్దీపముల కను వగుగాజబుడ్లతోను, బాదరసపుగోళములతోను, నతిరమణీయముగాఁ బ్రాకింపఁబడిన కృత్రిమపుష్పలతలతోను గూడి యుండలివితానము చూపఱకుఁ గన్నులపండువొనర్చు చుండెను.

రామామణి యాబల్ల కొకపార్శ్వ[illegible] నున్న యాసనమున నాసీన యై యాంగ్లభాషాగ్రంథమును జదువు [illegible]. నాఁడు రామామణి పాశ్చాత్యస్త్రీవేష[illegible] వపువున నతిమనోహరమగు సరి[illegible] దాడిగికొనెను. దీర్ఘవినీలకుటిల కేశభారము వేణీ[illegible] పశ్చాద్భాగమునఁ గాలాహిచాడ్పున వెలయు చుండెను. ఒకటి రెండుభూషణములుమాత్రమే యామె ధరించి యుండెను. కాని సహజసౌందర్యవిలాసవతి యగునామె కవి యలంకారములుగాఁ జూపట్టలేదు.

తన్ను సమీపించిన కుటుంబరావును జూచి రామామణి మందహాససుందరవదనారవింద యై కొండకు లెదురు చని యుచిత మర్యాదలు చేసి యొకయాసనమునఁ గూర్చుండఁజేసెను. శాముయ్యా లచ్చటి యొకయాసనమునఁ గూర్చుండ బోవ రామామణి చూచి "అయ్యా! మీరు నాకుఁ బిత్రుసమానులు. మిమ్ము గౌరవించుట కంటె నాకు ముఖ్యకృత్యము లేదు. ఇదిగో! మీ కీకుర్చీపై నుపవేశింపుఁడని పల్కి యొకనూతనాసనమున నుపవిష్టునిఁ గావించెను. రామామణి తనకుర్చీమీఁద గూర్చుండెను. కుటుంబరా వామె మృదుమధురవచనములకును, మర్యాదలకును, నానందించి తనలో "ఆహా! ఈమందిరవైభవమునేమని నుతింతును? ఇట్టిసుందరమందిరములో నీమనోహరవస్తుసముదాయమధ్యమున నీదివ్యసుందరగాత్రి యెదుటఁ గూర్చుండినప్పుడు యోగీంద్రునకైనను మనస్సు చలింపక మాన దని చెప్పవలసినప్పుడు బగ్గుదొర, శాముయ్యాలు, మొదలగు లఘుహృదయులసంగతి చెప్పవలయునా? ఆహా! ఈవైభవమును బొడఁగాంచినప్పుడు రామామణీనారాయణరావులు కూరకృత్యములాచరించువా రనియెవ్వ రైన ననుకొనఁ గలరా? కావుననే బగ్గుదొర నాతో నట్లువాదించి పలికెను" అని తలంచుచుఁ గూర్చుండెను. అప్పుడు వా రిట్లు సంభాషించిరి.

రా:—కుటుంబరావుగారూ! మీసందర్శనభాగ్యము నాకిన్నాళ్లకును లభింప లేదు. నేఁడు సుదినము. మీబుద్ధివిశేషమును మీయోగ్యతయు లోకాతీతము లని విందును.

కు:—అమ్మా! నే నంతబాగ స్థ కర్ముఁడను గాను. ఏదో సామాన్యముగా నావిహితకృత్యమునుమాత్రము నెఱవేర్చు కొందును.

రా—బగ్గుదొరగా రదృశ్యు లగుట వింత గా నున్నది. ఏ

క్రూరు లాతని కట్టియాపద గల్గించినారో, అతనిజాడ లేమయినను దెలిసినవా!

కు—లేదు. అతనియదృశ్యభావమునకుఁ గారణ మిదివఱకుఁ జేసపడినచోరసంఘమే యని చెప్పవలయును. ఆదురాత్ములచేతుల లోఁ బడి దొరగారు బ్రతికి వచ్చు టెక్కడ?

రా—అయ్యో! ఆదొంకు నాపై నెక్కుడుదయ. మఱతు మన్నను మఱవలే కున్నాను.

రామామణి కుటుంబరావుతో నట్లు సంభాషించుట శామ్యూ్యాలు సహింపలేక పోయెను. అతఁడు ప్రసంగమును మార్పనెంచి రామా మణినిఁజూచి" ఈగొర్రెతురూ్ప నెచ్చటనుండి తెప్పించితి" వని ప్రశ్నించెను.

శా—జపానుదేశమునుండి.

శా—(కుటుంబరావును జూచి) "అయ్యా! ఈరామామణి వంటివివేకవంతురాలు మఱియొకతె లేదు. సుందరవస్తుసంపాదనము నం దీమెకుఁ గలపట్టుదల మఱియొక [illegible] కదు" అని పొగడెను.

కు—అవును. ఆమె కట్టి [illegible] లిందలివస్తుసముద యమే చెప్పుచున్నది. (అని పల్కి) రా[illegible] "అమ్మా! నీ సందర్శనము నాకు లభించి[illegible]. నాకు మిక్కి[illegible]నెను. నేఁడు సుదినము. ఇఁక[illegible]

రా—"ఆహా! వెళ్లెదరా! మీరు మహాత్ము[illegible] వారు మాయింటికి వచ్చి యూరక పోరాదు. మాతోఁటలోని రెం డుమామిడిపండ్ల నొసంగెదను. ఉండుఁ" డని చెప్పి లోని కరిగెను.

శామ్యూ్యా లెప్పటియట్ల యాసనమునఁ గూర్చుండి యుండెను. కుటుంబరా[illegible] వతనిం[illegible] నేమో సంభాషింపనతనివంకఁ జూచెను. శామ్యూ్యా లెందుచేతనో త్రుళ్ళిపడెను. అదేమోయని కుటుంబరావు

వింతగాఁ జూడ సాగెను. ఇఁక నేమున్నది! శామ్యూలు వ్యాపార శూన్యుఁడయ్యెను. కనీనికలు చలింప లేదు. కాలుసేతు లాడలేదు. కుటుంబరావునకుఁ దొందరపాటు హెచ్చయ్యెను. అతఁడు చటాలున శామ్యూలును సమీపించి చేతితోఁ దట్టుచు "శామ్యూలుగారూ! శామ్యూలుగారూ!" అని పిలువ సాగెను. కాని యతఁడు మాటాడ లేదు. ఇంతలో రామామణి ఫలములు గొనివచ్చి శామ్యూలుస్థితి చూచి యాశ్చర్యమును నటించుచు "ఆఁ! ఇ దేమి! కుటుంబరావుగారూ! ఏమి జరిగినది?" అని యాఫలములను బల్లపై నుంచి చటాలున శామ్యూలును సమీపించి పిలిచి గుండె బాదుకొనుచు "అయ్యో! అయ్యో! ఇఁక నెక్కడి శామ్యూలు మృతి నొందినాఁడు. ఇంతవఱకును మాటాడుచుండినయితని కిట్టిదుర్దశ పట్టిన దేమి! ఇంతలోనే మరణమా?" (అని)యతని చేతినాడిని(బరిశీలించి "అయ్యో కుటుంబరావుగారూ! నా కేమియును దోఁపకున్నది. నాహృదయము కంపమొందుచున్నది. నా కాళ్లుసేతు లాడకున్నవి. ఈతనిరోగలక్షణ మేమియు నాకు బోధపడకున్నది. ఇది మూర్ఛాభేదములలో నొకటియై యుండుదే మో! ఇట్టిసమయమున నారాయణరావుగారుండిన బాగుండును. కాని యతఁడూర లేడు. మీరు త్వరపడి యొకవైద్యుని తీసికొని వచ్చెదరా? ఏసాధనముచేతనైనను నితఁడు బ్రతుకునేమో! నాయొద్ద దివ్యౌషధములు పెక్కు లున్నవి; కాని దీనికిఁ దగినమం దేదో తెలియకున్నది. మీరు త్వరగాఁ బోయి రా వలయును" అని దుఃఖాతిశయమున గద్గదకంఠియై పలికెను. కుటుంబరావునకది యంతయు నింద్రజాలమువలెఁ గన్పట్టుచుండెను. అతనిశరీరము కంప మొందఁ జొచ్చెను. రామామణి దుఃఖవచనములకు మోసపోయి వైద్యుని నిమిత్త మతఁడు పర్వెత్తెను.

అనఁడనుగాఁగానే రామామణిని పరిహాసముచేయుచు "కుటుంబరావూ! నీ వెంతో బుద్ధిమంతుడవనుకొన్నాను ఇదియా నీబుద్ధి" అని హేళనము చేయుచు, శామయ్యాయను సమీపించి "ఓయీ! ఇఁక నేమిచేయుదువు! ఇంకను నన్ను బాధింపఁ గలవా? నన్ను పలువిధముల బాధించినసీకిది యుక్తఫలమే కాదా? శామయ్యలు గారూ! మిమ్ము బెండ్లాడినఁ గాని సాధనము నాకీయరా? ఇకనైన నిచ్చెదరా?" అని పలుకుచు నాతని జేబులో నున్నధనమును దీసికొని లోపల దాఁచివేసి పైకి వచ్చెను.

అంతలోఁ గుటుంబరావు వైద్యునితో నచ్చటికి వచ్చెను. రామామణికి మరల దుఃఖముగూడ నావిర్భవించెను. ఆమె గద్గద కంఠముతో "అయ్యా! ఇదేమిరోగమో నాకు బోధపడకున్నది. ఆసనమున నున్నట్లుగానే యుండి యితఁడిట్టిదుర్దశకు వచ్చినాఁడు. పాపము. నాతండ్రి మృతినొందినతర్వాత నితడు నాకుఁ జేసినయుపకారమింతంత యన వీలు లేదు. అందుచే నాకు గాఢముదుఃఖము నకుఁ గారణము లేదు. "అయ్యా! మీరు ఘనవైద్యులు. త్వరపడుఁడు. చూడుఁడు. ధనమునకై వెనుదీయకుఁడు. మీరుకోరినంతధనమును సమర్పింతును. ఈతఁడు బ్రతుకునేమో చూడుఁడు. చేతినాడి పరిశీలింపుఁడు." అని యావైద్యుని త్వరచేసెను. అతఁడు చేతినాడిని బరిశీలించి "ఇఁక లాభములేదు. ఇతఁడు మృతి నొందెను. ఇతనిమృతికి హృదయరోగము కారణమని తోఁచుచున్నది." అని చెప్పి వెడలి పోయెను.

కుటుంబరా వింటికి మరలి వచ్చుచు, "ఉన్మత్తునకవంటి శామయ్యాయనకు హృదయరోగమా! ఆశ్చర్యమాశ్చర్యము! రామామణిమాయాచాతుర్యముచేతనే యితఁడు చచ్చియుండునా! అట్ల

నటకుఁ జాప మాసమయమున నాసమీపమునం దైనను ఆమె లే దే! ఇది యన్నింటికంటెను మిక్కిలి యద్భుతకార్యము" అని యోజించుకొనఁ జొచ్చెను.

౧౦

కుటుంబరావు రాత్రి భోజన మొనర్చి చావడిలో సుఖాసనోపవిష్టుఁడయి చోరు లొనర్చుచున్న దుష్కృత్యములఁ దలపోయు చుండెను. అంతట శ్యాములుఁడు వచ్చి కూర్చుండెను. కుటుంబరావతనిఁ జూచి "శ్యాములా దురాత్ము లగు నాచోరుల దురంతకృత్యములు హెచ్చి పెరిగి పోవుచున్నవి. ఇఁక వాని నడ్డుపెట్టినఁ గాని లోకులకును మనకును హితము కలుగ నేరదు. మనము కష్టపడి పలుప్రయత్నములు సల్పి "దురాత్ములిఁకఁ బట్టుపడి" రని సంతసించు సమయమున నేదోవిఘ్నము సంభవించు చున్నది. అందుచే నామనస్సు పరిపరివిధములఁ బరితపించు చున్నది. నాఁడు గోపాలరావు విషయమై యెంతశ్రమపడితిమి? వాఁ డట్లు మరణించెను. పఠనమందిరమున నాదుష్టులు నిశ్చయముగాఁ బట్టుపడి రని యూహించితిని. కాని వారును మాయమై పోయిరి. తుదకు శామ్యూలు దోషి యని నిశ్చయించునప్పటి కతనిప్రాణవాయువు లాకస్మికముగా నెగిరి పోయినవి. ఇఁక నేమిచేయుటకును గాలుసేతు లాడకున్నవి" అని పల్కెను.

శ్యా—పోనిండు. మనమూలమున దుష్టు లొక్కొక్కరే నశించుచున్నారు. అది మనకుఁ జాలదా?

కు—ప్రాణముతోఁగూడ దుష్టులను బంధించి దొరతనము వారి కప్పగించినప్పుడు కదా మనగొప్పతనము.

శ్యా—అవును. దైవ మట్టిగొప్పతనము మనకుఁ దక్కనిచ్చునట్లు లేదు.

కు—నీయత్న మే మయినది.

శ్యా—లాభము లేకపోయెను. ఆయువతి శామ్యూలువలన ధనసంగ్రహము చేసినది. శామ్యూలు దుశ్చరిత్ర మామెయెదుట వర్ణింపఁజేసి "శామ్యూలు నిష్కారణముగా నిన్నుఁ జెఱిచి తానిపుడు రామామణిని మరలఁ బ్రేమించుచున్నాఁడు. నీ వతనిపై నభియోగము దెచ్చుటకుఁ బ్రయత్నింపుము. శామ్యూలు భార్యవని నీవు స్థాపించుకొందువేని యతని యాస్తియంతయు నీకుఁ దక్కఁగల" దని పలువిధముల బోధింపఁ జేసితిని.

కు—దాని కామె యేమన్నది?

శ్యా—"శామ్యూలునందు నాకుఁ బ్రేమ లేదు. ధనమునకే యతనిని బ్రేమించితిని. వానియిష్టముచొప్పున వర్తించి యెట్లయిన నేమి నాకోర్కె దీర్చుకొంటిని. నేసంగ్రహించినధనముకంటె నాతని కితర మగు నాస్తి యతనికే మియును లేదు. అతఁ డేమయినను నాకు విచారములే" దని చెప్పినదఁట.

కు—అది గడుసుముండ. సామాన్యముగా నది మనకు లొంగునా? లొంగినను శామ్యూలు చావనే చచ్చెను. మన కిపుడేమి ప్రయోజనము?

శ్యా—శామ్యూలురోగమునకు హృదయరోగమే కారణమందురా?

క:—అది నా దని చెప్పఁగలను. కాని తన్మృతికారణ మేమియో యింతవఱకును బోధ పడలేదు. చుట్టును బరిశీలించుటకైనను నవకాశము లేకపోయినది.

శ్యా—మీరు మృతియొక్కయు స్థలములను జూచినచో మరణకారణమును గ్రహింపఁ గలరని నానమ్మకము.

క:—నిశ్చయమే. కాని యీదురాత్ములు నన్నుఁ గూడ బ్రదుకనిచ్చునట్లు లేదు. వారలు నా పైఁ గన్ను వేసినారు.

శ్యా—ఏమి చేయ నున్నారు?

క:—ఇదివఱకు శ్రీనివాసము నారాయణరావు మొదలగు వారు నా కగపడినఁ జాటునకుఁ బోవుచుండెడివారు. ఇప్పుడు వారు నా కెదురుగా వచ్చి మందహాసపూర్వకముగా నన్నుఁ బలుకరించి మిక్కిలిగౌరవించుచున్నారు. శామ్యూలును దొరగారినిఁ జేసినట్లు నన్నును జేయఁ దలచినారు. ఆదురాత్ములు పోలీసువారిని స్వరూపనాశము చేయనున్నట్లున్నది.

శ్యా:—అట్లయినఁ గష్టమే. మీరు జాగరూకతతో వర్తింపవలెను.

క:—లేకపోయిన నే నీపురమున జీవింపఁ గలనా?

శ్యా:—ఏమి చేయ నిశ్చయించితిరి?

క:—ఏమైనను సరియే సాహసించెదను.

శ్యా:—వారిని బంధింతురా?

క:—ఇంకను సమయము రా లేదు.

శ్యా:—ఏమీ? వారు దుష్టు లని మనము దృష్టాంతీకరింప లేమా?

క:—కలము. కాని యీచోరసంఘమున కాయుస్థాన మెు

కంటి యున్నది. అది గనుగొనునంతకును వారిని బంధింపరాదు. బంధించినచో మనకార్యము సంపూర్తి యగును.

శ్యా:—ఈలోపున వెనుకటివలె వీరును మరణించినచో?

క:—వీరట్లు చేయువారు కారు. మిగిలినమనలను గూడ నేదో యుపాయమునం జంపి యీపురమున నిర్భయముగా జీవింపం దలంచి యున్నారు.

శ్యా:—మఱి యాలోచన మేమి?

క:—"న సాహస మనారుహ్య నరో భద్రాణి పశ్యతి" యని బుధు లందురు.

శ్యా:—ఏమి చేయుదురు?

క.—కొలంది దినములనుండి శ్రీనివాసను నాతో స్నేహము చేసి నచ్చికబుచ్చిక లాడు చున్నాండు. నేనును నతనిస్నేహమును హృదయపూర్వకముగా నంగీకరించు చున్నాను. నేను నిజముగా వారివలలోం జిక్కితి నని యే వారు నమ్ము చున్నారు. నన్ను విహారార్థము గొనిపోయి బగ్గువారకువలెనే నాకును నేదో యుపాయమును గావింప నున్నారు. వారొనర్చు దారుణకృత్యము నెఱుఱ్ఱుంగుదును.

శ్యా:—అగ్గిలో నుఱుకుటయే?

క:—కాకున్న మానవునిధైర్యము వెలువడదు.

శ్యా:—ముందుగా వారిని బంధించి వారిని నానా విధముల బాధించినచోం గార్యకారి కాదా?

క:—కాదు. వారు బహుక్రూరులు మహాధైర్యవంతులు. అంతమాత్రమున లొంగువారు కారు. చెట్టును వేళ్ళతోం బెల్లగింపవలెను. కొమ్మలు కొట్టివేయుచున్నచో లాభ మేమి. అవి మరలం జిగుర్చును. ఇంక నీ విందుల కడ్డంకులు పెట్టకుము.

శ్యా:—మీయట్టి మహామహులు లాముష్కులచేతులకుఁ జిక్కి పోయిన లోకమునకు నష్టమని నాయభిప్రాయము.

శ:—ఓయీ! నీవన్నంత మహామహిమయే కలవాఁడనైన చో నాదురాత్ములకుఁ జిక్కిపోను. లేనిచో నేమయినను విచారము లేదు. ఒకవేళ నపాయము సంభవించు నేని నాయనంతరము నీ వీప నికిఁ బూనుము. ఎట్లో కార్యమును సాధించుటయే నాకోర్కి. నీవు జాగరూకుఁడ వయి వర్తింపుము. అని చెప్పి శ్యామలుని బంపి వేసెను.

౧౭

కుటుంబరావట్లు మృత్యుదేవతావనగహ్వరంబును బ్రవేశించి రావలెనని దృఢసంకల్పుఁ డయ్యెను. అతఁడు సర్వదా నానావిధయుద్ధ పరికరములను గుప్తముగా ధరించి యాదురాత్ములు తన్నెప్పుడు పిలిచిన నప్పుడే వారితోఁ గలసి విహారము సల్పుటకు నడుముకట్టు కొని యుండెను.

ఒకనాఁటిసాయంసమయమునఁ గుటుంబరావు నారాయణరావు వైద్యశాలసమీపమునుండి పోవుచుండెను. అది చూచి శ్రీనివా సము చేతులుతట్టి కుటుంబరావును బిలిచెను. అతఁడును వైద్యశాల లోని కరిగి వారు చేసిన మర్యాదలను బొంది యుచితాసనమున నా సీనుఁ డయ్యెను. శ్రీనివాసనారాయణరావులును నుపవిష్టు లయి యతనితో నిట్లు సంభాషించిరి.

శ్రీ—కుటుంబరావుగారూ! దొరగారిజాడలు దెలియవచ్చినవా?

కు—అయ్యా! లేదు.

నా—(కుటుంబరావుఁ జూచి) అయ్యా! దొరగారు నాకుఁ బ్రాణమిత్రులు. వారిదురవస్థకు మిగుల విచారించు చున్నాను. ఇప్పటి కాయన జీవించియుండు నని మీకు నమ్మక మున్నదా?

కు—ఏమో! ఎవ్వరు చెప్పఁగలరు?

శ్రీ—ఆయన కట్టియాపద గల్గించినవా రెవ్వరై యుందురో?

కు—అది తెలిసినచోఁ గావలసిన దేమి!

నా—ఈప్రాంతమున సుప్రసిద్ధు లగుదొంగ లున్నారు. వారే యతని కాయాపద గల్గించియుందు రేమో?

కు—కావచ్చును.

శ్రీ—ఆదుష్టులదారుణకృత్యముల కంతము లేకున్నది. నాఁడు గోవిందరావు గూడ దొరగారివలెనే మాయమయ్యెనఁట. ఆ గోవిందుఁడు నాకుఁ బరమాప్తుఁడు. అంతమంచివాఁడు మఱియొకఁ డుండఁడు.

కు—నిశ్చయమే?

శ్రీ—అతనివృత్తాంతముగూడ నేమియుఁ దెలియలేదు కాదా? మీరు బాగుగాఁ బ్రయత్నించినచో నాదొంగలను బట్టుకొనుట యెంత? భయకరమగు కొండలోయలో లభించిన కాగితపుముక్కలవలన వస్త్రాపహారుఁ డగుపక్షికాలమాధిపతిని బట్టుకొన్నారు! మీ బుద్ధిచాతుర్య మప్రమేయము.

కు:—చోరాధ్యక్షుని బట్టుకొన్నప్పుడుకదా యీమీప్రశంసకుఁ బాత్రుఁడను.

కుటుంబరావు వారివృత్తాంతము తన కేమియుఁ దెలియనివిధము గానే నారాయణరావు మొదలగువారితో సంభాషించెను. అచ్చటి నుండి వెడలిపోవుట కతఁడు లేచి నిలువఁబడెను. శ్రీనివాస మది చూచి "అయ్యా! వెడలిపోవుదురా? ఇప్పుడు మీ కేమైనను బని యున్నదా! లేనిచోఁ గొంచెమునే ఫుండుఁడు. మోటారుబండి పై గొంతదూరము విహారార్థము పోయి వత్తము. మీవంటి యుత్త మపురుషులసహవాసము మాబోంట్లకు సామాన్యముగా లభింపదు." అని వినయముగాఁ బ్రార్థించెను. కుటుంబరావు వారివృత్త మెఱిఁగి రాఁబోవునాని కెదురుచూచుచున్నాఁడు. గావున మనస్సున సుంతే నియు జంకు వహింపక యతనిప్రార్థనమున కంగీకరించెను.

అందులకు వారిరువురు నమందానందము చెందిరి. వారిలో శ్రీని వాసరావు మోటారుబండిని గొనివచ్చునెపమున లోనికిఁ బోయెను. నారాయణరా నతనిని వెంబడించెను. అపుడు వా రిట్లు ప్రసంగిం చుకొన్నిరి.

నా:—ఓయీ! బగ్గుదొరను మోసపుచ్చి యిదేవిధమునఁ గొనిపోయి గమ్యస్థానమునఁ జేర్చితిని. రామామణి మాయోపాయ ముచే నాకు హృదయశల్యమగుశామ్యూలును జంపినది. మనకుఁ బ్రతిభటుఁడై వర్తించు నీకుటుంబరావొక్కఁడున్నాఁడు. వీనిని దునుమట్టించుపని నీవంతు. వీని నట్లొనర్చితివా మన మీప్రాంతమున నిరంకుశులమై వర్తింపవచ్చును.

శ్రీ:—నే నందుల కంగీకరించితిని. కాని యితని నేమిచేయు దము. ఆఘోరకుఁ జేసినదండన మితనికిఁ జాలదా?

నా:—చాలును. వీనినిగూడ నక్కడ బధించి యొక యింటిలోఁ బడవేయుదుము.

శ్రీ:—అట్లే చేసెదను.

అని చెప్పి మోటారుబండిని వీథిలోనికిఁ గొనివచ్చెను. అతఁడు దాని నచ్చట నిల్పి కుటుంబరావును బిల్చి యందుఁ గూర్చుండఁ గోరెను. అతఁ డట్లుచేయుచు "ఏమీ మనమిత్రులు నారాయణరావుగారు రారా?" అని యడిగెను.

"రాఁడు. అతఁడు రోగులను జూడఁ బోవవలయు నఁట! మన మిరువురమే పోయి వత్తము."

"సంతోషము. అట్లే చేయుదము" అని కుటుంబరావు బండిలోఁ గూర్చుండెను. శ్రీనివాసరావు మోటారుబండిని నడిపింప నారంభించెను. ఆబండిని నడుపుటలో శ్రీనివాసమున కున్నంతచాతుర్యము వేఱొకరికిఁ గల్గదు. అది వాయువేగమనోవేగముల కెనయై పోవుచుండెను. కొన్నినిమిషముల కాలములో బండి పురమును విడిచి చాలదూరము పోయెను. శ్రీనివాస మచ్చట నుండి బండిని మార్గము తప్పించి నడప నారంభించెను. కుటుంబరా వది చూచి "శ్రీనివాసరావుగారూ! బండిని దప్పుదారిని బోనిచ్చుచున్నారేల? ఇట్టి విషమప్రదేశమున బండిని నడిపించినచో నది చెడిపోవును" అని పల్కెను.

"అయ్యా! మీ రన్నది సత్యమే. కాని యీమార్గ మంతయు నిదేవిధమున లేదు. ఇఁక రెండడుగులు పోయితిమేని మంచి దారిని బడుదుము" అని పల్కి బండిని బోనిచ్చుచుండెను. వా రట్లు సుమా రొకక్రోసుదూరము పోయిరి. ఆప్రదేశ మంతయు సాంద్రారణ్యములచే దుర్గమమై చూపట్టుచుండెను. అయిన నాసాంద్రాటవీమధ్యమున బండి పోవునంతటి సన్నని మార్గము గనఁబడుచుండెను. బండి యాదారి ననుసరించి పోవుచుండెను. ఇరుపార్శ్వములందును మహోన్నతవృక్షములును, ముండ్లపొదలును గ్రిక్కిఱిసి చీమదూఱుటకుఁ దగినంత యవకాశ మైనను లేక యుం

డెను. అది మిక్కిలి భయంకరముగా నుండెను. కుటుంబరావు శ్రీనివాసముతో "అయ్యా! ఇది మహారణ్యమువలె నున్నది. అవతల చీకట్లు క్రమ్ముకొని వచ్చుచున్నవి. ఇఁక బురమునకు బండిని మరలింపలేక పోయితిరా?" అని పల్కెను.

అది శ్రీనివాసము విని తనలో "ఓకుటుంబరావూ! నేఁడింకను బురమునకుఁ బోఁదలంచుచున్నావా! ఇఁక నెక్కడికిఁ బోఁగలవు? శ్రీనివాసముచేతులలోఁ జిక్కికొని తప్పించుకొనిపోవ నీతరమా? ఇఁక బోయిన యమపురమునకుఁ బోవుదు వేమో" యనుకొని కుటుంబరావును జూచి "అయ్యా! భయము వలదు. ఇందలిమార్గము లన్నియును మాకుఁ గరతలామలకములు. ఈదారి చుట్టిచుట్టి వచ్చి క్రమముగా మనపురికే పోవును. ఒకటిరెండునిమిషములోపక పెట్టుదు రెని మనగంతవ్యస్థానమును జేరఁగల" మని బదులు చెప్పి బండిని యథాప్రకారముగాఁ బోనిచ్చుచుండెను. అగాధారణ్యమును జీల్చుకొని బండి జోరుగాఁ బోవుచునే యుండెను. కుటుంబరావింకఁ దడసిన లాభములేదని శ్రీనివాసమును జూచి "అయ్యా! బండి నిలుపుఁ" డని పలికెను.

శ్రీ:—తొందర యేల?

కు:—నిలువుదురా? నిలుపరా?

శ్రీ:—ఊరకుండెను.

కు:—(ఆగ్రహముతో) మీరు నిలుపనిచో నేనే నిల్పెదను.

శ్రీ:—అది మీతరము గాదు.

కు:—నన్నట్లుగా భావించుచున్నావా? అని పలికి శ్రీనివాసముచేతులను దోసివేసి బండిని టక్కున నిలువఁ బెట్టెను. ఇంతలో శ్రీనివాసరావు త్వరపడి కుటుంబరావును బండినుండి క్రిందికి లాగి తనశక్తికొలఁదిని సందిటను బట్టి బిగించి నేలఁ బడవయిచు

టకు యత్నించెను. కాని యతనియాటలు సాగినవి కావు. కుటుం బరావు సులభముగానే యతనిపట్టు విడిపించుకొని చటాలున నతని కుత్తుకను బట్టుకొని నేలఁ బడఁద్రోచి గుండెలపైఁ గూర్చుండి "ఓరీ! నీపాపము పండినది. నీమాయలును నీబలమును, కుటుం బరావునొద్ద సాగవు. కదలక యట్లే యుండు. కదలితివేని నీకత్తి వ్రేటుచే నీకుత్తుకను ఖండించి వేసెదను" అని పల్కి తనమొల నున్న కండువాను జించి వైచి యొకభాగముచే వానికాలుచేతులు బంధించి యొకచెట్టుక్రిందఁ బాఱవైచెను. ఒకవేళ నావస్త్రబాధ మును దంతపటుత్వమున ఛేదించుకొని పాఱిపోవునేమో యని యూహించి దృఢ మగుతీవెలను గొన్ని సంగ్రహించి యతనికాలు చేతులు తాని మెదగాని స్వాధీనము కానివిధమున నిర్దయుఁడై బం ధించి తిరిగి వచ్చి మోటారుబండిలోఁ గూర్చుండి తనలో "కానిమ్ము. నాకంఠములో జీవ మున్నంతసేపు దుష్టశిక్షణ కై యత్నించెదను. ఇదివఱకు దైవ మధర్మమునకుఁ దోడు చూపెను. ఇప్పటినుండియు దైవ మిఁక ధర్మపక్షావలంబి కాక మానదు. ఈమార్గ మిప్పు డెచ్చ టికిఁ బోవునో చూచెద" నని తలపోయుచు నయ్యరణ్యము ప్రతి ధ్వను లిచ్చునట్లు బండిని ముందునకు నడపించుకొని పోసాగెను.

ప్రళయకాలమృత్యుదేవతాగర్భకుహరంబువలె నతికరాళం బగునా
మహారణ్యంబును జొచ్చికొని కుటుంబరావు ముందునకుఁ బోవ నారం
భించెను. అతఁ డట్లు కొంతదూర మరుగ నాయరణ్యమధ్యమున
నొకకొండపార్శ్వమం దొకచిన్నమైదానమును దన్మధ్యమునఁ గొన్ని
కుటీరంబులును గలవు. కుటుంబరావది యొకబోయపల్లె యై యుండు
నని భావించి బండిని నడిపించుకొని పోయి యొక చెట్టునీడను
నిల్పెను. నిల్పుటయే తడవుగాఁ బదిపదినేనుగురుమనుష్యు లాయుధ
పాణు లై బండిని జుట్టు ముట్టిరి. వారందఱును మోటువాం డ్రగు
నాటవికులవలెఁ గనఁబడు చుండిరి. వారి శరీరములు కాటుక కాంతి
గల్గి భయమును గొల్పుచుండెను. ఆయుధపాణు లగునావనేచరు
లొక్కపరిఁ దన్నుముట్టడించుటఁ గాంచి కుటుంబరావు వారందఱును
దొంగ లనియు, "జోరాచార్యుని సహచరు లనియు నవలీల
గ్రహించినాఁడు. తన కేదో యాపద సంభవించుట నిక్క మని
తెలిసికొనియుఁ జంచలచిత్తుఁడు కాక ధీరుఁ డై కాఁగలపని కెదురు
చూచు చుండెను. అతఁ డాబండిని ద్రిప్పి జోరుగాఁ బర్వెత్తించి
నచో నాఁడు వారివలన నతని కపాయము గల్గనేరదు. అయిన నత
నికిఁ దనప్రాణరక్షణమం దాశ లేదు. చిరకాలమునుండి లోకము
నకు మహాపకార మొనరించుచున్న చోరసంఘవృత్తాంతమును దెలి
సికొని తన్నాశము గావించి తీరవలయు ననియే యతని పట్టుదల.
అతఁడు ధైర్య మవలంబించి బండి పై నట్లే కూర్చుండెను. అది
చూచి వారు "ఓరీ! వీఁ డెవఁడో క్రొత్తవాఁడు మనరహస్యము

లరయవచ్చిన దుర్మార్గుడు. కొట్టుడు. నఱకుడు. చంపుడు" అని సింహనాదములు చేయ నారంభించిరి. అప్పుడు కుటుంబరావు వారిని గాంచి "మీరు త్వరపడకుడు. నాప్రశ్నములకు సదుత్తరము లిండని యిట్లడిగెను.

కు:—నన్నెవరిని భావించుచున్నారు.

చో:—మారహస్యము లరయవచ్చిన కూ్రరుఁడవు.

కు:—కాదు.

చో:—మే మెట్లు నమ్మునట?

కు:—ఈబండి యెవ్వరిది?

చో:—(చూచి) నారాయణరావుగారిది.

కు:—నారాయణరావుగారే నన్నీబండితో నిచ్చటికి నారు. నేను మీయధ్యక్షునకుఁ బరమాప్తుఁడను. మీసంఘములో జేరినవాఁడను. నన్ను శంకింపకుఁడు.

చో:—కుటుంబరావుతోఁ గూడ శ్రీనివాసముగారిచ్చటికి వత్తు రని మాకు వార్త వచ్చినదే! అతఁడు రాలే దేమి?

కు:—ఈదినమున డాక్టరుగారికి శస్త్రచికిత్స చేయవలసిన పని యుండెను. శ్రీనివాస మాకస్మికజ్వరపీడితుఁడై యుండెను. నేఁడు కుటుంబరావు మనకు లభింపలే దని మీకుఁ దెలిపిరావలె నని యధ్యక్షులు కోరగా నిట్లు వచ్చితిని. నేను గొ్రత్తవాఁడ నయి నచో నతిగుప్త మగుమీయరణ్యమార్గము నాకుఁ దెలియుటెట్లు. మీరే యోజింపుఁ"డని పల్కెను.

కుటుంబరావు వారిని మాటలచే మోసపుచ్చఁ దలంచెను. కాని వా రట్లు మోసపోలేదు. బండి నారాయణరావు దని తెలిసినను వా రాతనిమాటలు విశ్వసింప లేదు. వా రతనితో "ఓయీ! నీవు మాయధ్యక్షునికి శతు్రుఁడవో మిత్రుఁడవో మాకుఁ దెలియదు.

నిన్నమే మిదివఱకెన్నఁడును జూచియుండ లేదు. ఇప్పుడు మాలోఁ గొందఱము పోయి నారాయణరావుగారిని నీనృత్తమడిగి వచ్చెదము. అంతవఱకును నీవిచ్చటనుండి తీఱవలె” నని పల్కిరి.

“ఓయీ! మీరు వెళ్లవలసినచోటు చాలదూరము. మీరు వెళ్లివచ్చునప్పటి కెంతసేపు పట్టునో! మీరు వచ్చి యీమోటారు బండిలోఁ గూర్చుండుఁడు. మనము కలిసి నారాయణరావుచెంతకుఁ బోవుదము. అతఁడు నన్ను వదలనాజ్ఞాపించిన నట్లుచేయుఁడు” అని పలికెను.

కాని వారందులకు సమ్మతింప లేదు. “ఈబండితోఁ గొనిపోయి మ్మ పోలీసువారి కప్పగించిన మే మేమిచేయఁగలము. నిన్ను నమ్మ” మని వారు బదులు చెప్పిరి.

“ఓయీ! మీ కాయనుమాన మున్నచో మీరు తెలిసికొని రండు. అంతవఱకు నిక్కడనిల్చి పోయెదను.” అని కుటుంబరావనెను.

అనంతరము వారిలో నల్వురు మనుష్యులు రాజనుహేంద్రవరమున కరిగిరి. కుటుంబరా వచ్చట నారాత్రి యుండక తీఱినదికాదు. ఆమనుష్యులు నారాయణరావుచెంత కరిగి వచ్చునప్పటి కయిదారు గంటలకాలము పట్టు ననియు నీలోపున నెట్లో తప్పించుకొని పోకయున్నఁ దనప్రాణములు దక్క వనియు నతఁ డెఱుఁగును. అతఁ డందుల కుపాయ మరయుచుండ రాత్రి చాలవఱకతిక్రమించెను. ఆయుధపాణు లగుభటులు నల్వురు తన్నుఁ గాచికొని యుండుటచే గదలుటకయిన నతని కవకాశము చిక్క లేదు. తుదకుఁ గుటుంబరావు గాఢనిద్ర చెందినవనువున గుఱ్ఱుపెట్ట నారంభించెను. అది చూచి రక్షకభటులును మేను వాల్చిరి. నిద్రపోకుండ నుండ మనియే వారితలంపు. కాని వారికి, దెలియకుండఁగనే నిద్రాదేవి వారి

నావహించెను. ఆపల్లెయంతయు నిశ్శబ్దముగా నుండెను. తనప్రాణ రక్షణమున కను వగుసమయ మదియే యని కుటుంబరావు మెల్లన లేచి పురాభిముఖుఁ డగుటకు నిశ్చయించియు బగ్గుదొరగాని గోవిం దరావుగాని యచ్చట నుండునేమో యన్నయాశయంకురించుటచే మెల్లగ నొకయింటిచెంత కరిగి నిప్పుపుల్ల వెలిగించి చూచెను. అచ్చటఁ గొందఱుపురుషులు నిద్రించి యుండిరి. ఇట్లే యతఁడు రెండుమూఁడిండ్లు పరిశీలించునప్పటి కొకయింటిలో దృఢతరపాశ బద్ధుఁ డగుబగ్గుదొర యతని కగపడెను. తనయందు గాఢ మగున సూయగల్గి మాటిమాటికిఁ దన్ను నిందించు బగ్గుదొరనుజూచి చేతి కట్టుమందు గుప్తముగా నుంచిన కత్తిని దీసి తదీయ బంధనచ్ఛేద ము గావించెను. అది చూచి దొరగా రమితమగునానందాశ్చర్యము లను జెందిరి. కాని యేమియును లాభము లేకపోయెను. ఇంతలోఁ గావలిభటులు మేల్కొని జరిగినమోసమును దెలిసికొని నిద్రగతు లగుతనవారిని మేల్కొల్పి యాయుధపాణు లయికుటుంబరావు నెదుర్కొనిరి. వారు పెక్కండ్రు. ఆయుధపాణులు. తా నొక్కఁడు దొరగారు బంధవిముక్తులైనను నశనికిఁ గాలుచేతు లేమి యును స్వాధీనములు కా లేదు. అందుచే నతఁడు కుటుంబ రావునకు సాయపడ లేకపోయెను. ఆచోరులలోఁ గొందఱు కుటుం బరావుతోఁ బోరాడుచుండ మఱికొందఱు దొరగారి నెప్పటియట్ల బంధించి వేసిరి. అప్పుడు కుటుంబరా వొక్కఁడయ్యును ధీరుఁడై కత్తినిబట్టుకొని వారి నెదిరించెను. వారు పరస్పరము ఖడ్గములతోఁ బోరాడ నారంభించిరి. ఆసమయమున నొకయాటవికుని ఖడ్గఘాత ము కుటుంబరావు కుడిముంజేపైఁ దగిలినందున నతనిచేతిలోని కత్తి నేలఁ బడిపోయెను. అయ్యది జూచి యాదురాత్ములతని పైఁ గవి సి నేలకుఁ బడద్రోసి గుండెలపై గూర్చుండిరి. వాండ్రు తాళ్లె

దెచ్చి యతనిఁ గూడ బంధింప యత్నించు చుండఁ గుటుంబరావు మెల్లగా నవకాశము గల్గించుకొని తన్ను నదిమిపట్టియున్న వారిని విదిల్చికొని చట్టున లేవఁ బోవుచుండ వా రతని పై మరల గవిసిరి. వారు కత్తులతోఁ దన్ను ముట్టడించుటఁ జూచి కుటుంబరావు పిస్తోలు దీసి ధా మ్మను శబ్దము వెడలునట్లు కాల్చి "ఓరీ దురాత్ములారా! మీకు ముందునకు వచ్చితిరేని మీప్రాణములు మీకుఁ దక్క" వని పలికి చిటుతుపాకితోఁ దూటాలు దట్టించునంతలో నాదొంగలు వెనుకటివలెఁ గుటుంబరావును గదిసి పట్టుకొన యత్నించిరి. అప్పు డతఁ డింక దడసిన లాభము లే దని మూడునాల్గుపర్యాయములు తుపాకిని గాల్చెను. ఆదెబ్బకుఁ దాళఁజాలక యిర్వురు నేలఁ బడిరి. అది చూచి తక్కినవారు ప్రాణములు దక్కించుకొనఁ బర్విడి పోయిరి. అదయే సమయ మని దొరగారిబంధనములను మరల ఛేదించి యతనితోఁ బైకి వచ్చుచుండ నతనిమనోదర్పణమున గోవిందరావు వృత్తాంతము ప్రతిఫలించెను. గోవిందరావు గూడ బద్ధుఁడై యాయిండ్లలో నెచ్చట నైన నున్నాఁడేమో యని తలంచి చూడ నొకయింటిలో శల్యావశిష్టుఁ డగు నతఁ డగ పడెను. తోడనే కుటుంబరా వమితానందము నొంది యతనిని విముక్తుని గావించి వారిరువురతోను మోటారుబండి యున్నతావునకు వచ్చెను. ఆబండిపై వారితోఁ గూర్చుండి పోవలయు నని కుటుంబరావు నుద్దేశము. కాని యతనితలంపు వ్యర్థ మయ్యెను. ఏదో సమయమున మోటారుబండి నెక్కి యతఁడు పాఱిపోవునేమో యని యెంచి యాచోరు లాబండిని స్థలాంతరమున దాచివేసిరి. కుటుంబరా వచ్చట దడయక పురమార్గ మనుసరించెను. దొరగారును గోవిందరావును గూడ లేనిధైర్యమును దెచ్చుకొని కుటుంబరావును వెంబడించిరి. వారు కొంతదూరము మరుగునప్పటికి వెనుకఁ బాఱిపోయిన

దొంగలు గుమిగూడి వచ్చి యాయరణ్యమార్గము దాటులోపల వారిని దునుముట్టింప నిశ్చయించి వెనుకకట్టున దాకిరి. ఇంతలో నారాయణరావుచెంత కరిగినమనుష్యులు వడివడి వచ్చుచు వారినిగాంచి ప్రమాదము సంభవించిన దని గ్రహించి వారి మార్గ మరికట్టి పోరాడ సాగిరి. ఇట్లుభయపార్శ్వములనుండియు దొంగ లెదుర్కొన్నను వారెంతమాత్ర మధైర్యము చెందక దొంగల నెదుర్కొనిరి. దొరగారు చిఱుతుపాకిని బుచ్చుకొని యొకవంక దుష్టులను శిక్షించుచుండ ఖడ్గపాణి యై కుటుంబరావు రెండవవంకఁ జోరసాగెను. వారిలో గొందఱు గుండ్లదెబ్బలు దిని కూలిరి. మఱికొందఱు కుటుంబరావు ధాటికోర్వఁజాలక పఱవిడిరి. ఇట్లు కుటుంబరావు, మృత్యువునోటిలోఁ బడి వచ్చిన ట్లపాయమును దప్పించుకొని కార్యమును సాధించి పురమును జేరుకొనెను.

౧౩

కుటుంబరావు తమమాయావాగురలోఁ జిక్కెనని నారాయణరావమితానందము నొందఁ జొచ్చెను. కాని యెంతసేపు వేచియున్నను, శ్రీనివాసరావు మరలి రాలేదు. "ఇత్కారణ మూహింపఁజాలక యతఁడు తహతహపాటొంద నారంభించెను. కుటుంబరావును మోసపుచ్చఁ దలఁచి శ్రీనివాసమే యతనిమోసములోఁ జిక్కుకొనెనేమో యని యతని కనుమాన మంకురించెను. ఆయనుమానభూత మావేశించుటచే నతనికి నిద్రాహారములం దాసక్తి లేక

పోయెను. రాత్రి రెండవయామము ముగియుచున్నను నతనికి నిద్రి పట్టలేదు. ఇంతలో నడవికంటి యాతని యనుచరులు వచ్చి తద్వృత్తాంతమును విన్నవించిరి. తోడనే కుటుంబరావువలన శ్రీనివాసమునకు సంభవించిన దురవస్థ దెలిసికొని వారినిం జూచి "ఓయీ! ప్రమాదము సంభవించినది. మనశ్రీనివాసమును దోడిచ్చి కుటుంబరావును మీచెంతకుం బుచ్చితిని. కుటుంబరావు మనశ్రీనివాసరావు ప్రాణము లపహరించి యుండును. ఇంక మీ రాలస్యము చేయక యాకుటుంబరావును ఖండఖండములు చేయుండు. మీ తెలివికి సంతసించితిని. మాయావి యగుకుటుంబరావు మాటలను నమ్మి నాచెంతకు వచ్చుటయా! మంచిపని చేసితిరి. నేం జెప్పినట్లు చేసి వెంటనే తత్ఫలితమును నాకు విన్నవింపుండు. పొండు. వేగముగాం బొండు" అని పంపివేసెను. కుటుంబరా వరణ్యమధ్యమున వంటయింటిని జొచ్చినకుందేటివలెం జిక్కుకొనిపోయె ననియుం దనవా రతనిని వధించి తీఱుదు రనియు విశ్వసించి శ్రీనివాసరావునకై మిక్కిలి విచారించుచుం బండుకొనెను. కాని యతనికి నిద్ర పట్టలేదు. ఇంతలో మఱికొంద ఱనుచరులు వచ్చి జరిగినసమాచారము నంతను దెలియం జెప్పిరి. అది విని నారాయణరావు పిడుగడచినట్లు నేలకుం గ్రుంగిపోయెను. ఇంకం దనకుం బ్రమాదము సంభవింపక మానదని గ్రహించెను. తనయనుచరులను జూచి "ఓయీ! ఇప్పుడు మనమేమిచేసినను లాభము లేదు. దైవము మనకుం బ్రతికూలమయ్యెను. ఇంక మీరు నలుదిక్కులకుం జెదరిపోయి గూఢవృత్తితోం గాలము గడపుండు. బ్రదికియున్నచో మరలం గలిసికొందము. మీరు త్వరగాం బోయి యచ్చటిధనమును పంచుకొనుండు. అందులో నాకు వంతు వలదు. ఇదివఱకే నేను విశేషధనమును వెచ్చించుకొన్నాను, పొండు. మీ రిక బొండు" అని పంపివేసెను.

అనంతరము నారాయణరావు రామామణిని జూచి "ప్రియురాలా! ఇఁక మనరహస్యములన్నియు బయటికిఁ బొక్కుచున్నవి. ఇఁక మనము నిరపాయముగా నుండుట కష్టము. ఇఁక నొకక్షణములో మనలను బోలీసువారు బంధింతురేమో యని భయపడుచున్నాను. మనమిదివఱకుఁ బ్రత్యక్షముగా నపరాధము చేసినట్లు సాక్ష్యము లేకపోయినను, బరంపరాసంబంధములచే మనయపరాధము వెల్లడికాక మానదు. ఇపుడు కర్తవ్య మేమి?" యని యడిగెను.

అది విని రామామణి "నాథా!" పరంపరాసంబంధముచే మీ రపరాధు లయినఁగావచ్చును. కాని పోలీసువారు నాయపరాధము నెట్లు వెల్లడింపఁ గలరు? శామ్యూల్వధ కుటుంబరా వెదుటనే జరిగినది. అతని నెట్టుచంపితినో మనకుఁ దప్ప మఱి యెవ్వరికిని దెలియదు. ఒకవేళ వారు నా పై నపరాధము మోపినచో కుటుంబరావుసాక్ష్యమును గోరుకొందును. నాకేమియును బ్రమాదము లేదు. మీసంగతి యోజించుకొనుడు." అని ధైర్యముతోఁ బల్కెను.

ఆమెధైర్యమునకు సంతసించి నారాయణరావు! నీకేమియుఁ బ్రమాదము రాదు. నేనుగూడ రహస్యముగా నీభవనమందే దాగియుండెదను. ఆపత్సమయమునం దుండఁదగిన రక్షకస్థలమును మనమిదివఱకే యేర్పఱిచికొన్నాము. నీవు జాగరూకతతో నుండుము. పోలీసువారు రాగానే యందు దాగెదను. తదితరకాలములందు మనము యథేచ్ఛముగా నుండ వచ్చును. మనము పాఱిపోయినను లాభము లేదు. పోలీసువా రెట్లో మనలను బట్టుకొనక మానరు. కావున నా కిదియే యుత్తమపద్ధతిగాఁ దోఁచుచున్నది. ఇంతకు మన మొకరినొకరము మొఱఁబాసియుండ నక్కఱలే"దని చెప్పినది విని యామెయు నందుల కంగీకరించెను.

కుటుంబరావు నౌరగారితోను, గోవిందరావుతోను సురక్షితముగాఁ బురము ప్రవేశించెను. బగ్గునౌరగారియహంభావ మిప్పు డంతరించి పోయెను. కుటుంబరావు మేధాసంపన్నుఁ డనియు, ధైర్యసాహస వంతుఁ డనియు, గార్యనిపుణపరుఁ డనియు గ్రహించి యతని నెక్కుడుగా గౌరవించి యాదొరగారు "నీగొప్పతనమును దెలిసికొనఁ జాలక నిన్ను బలుసారులు దిరస్కరించితిని. ఆనాయపరాధమును మన్నింపుము. నీవు కోరినప్పుడే నారాయణరావును బంధించినచో నింత ముట్టకపోవును. నాబుద్ధిహీనతకు నాకుఁ దగినదండన మయినది" అని నాఁడు నారాయణరావు దన్నువంచించి కొనిపోయిన వృత్తాంతమును జెప్పి మన మిప్పు డేమిచేయుద మని కుటుంబరావు నడిగెను.

అది విని కుటుంబరావు "అయ్యా! గతమునకై విచారింపకుఁడు. ఈకష్టము ననుభవించినను మన మాచోరులయునికిపట్టును గనుగొనఁ గల్గితిమి. శ్రీనివాసరావు నన్నుఁ గొనిపోయి బంధించి యటఁ బడవేయ నుంకించెను. కాని యావంచకుని కట్టిపెట్టి కాలు సేతులు బంధించి యడవిలో నొకచెట్టునకుఁ గట్టితిని. అతనిని మనము వెంటనే కొనిరావలయును. మనము భటవర్గముతోఁ యాబోయపల్లె నున్నవారిని బట్టుకొనవలెను. ఒకవేళ నాదుష్టులు పట్టుపడక పోయినను ధన మైన నచ్చట లభించు నేమో, కావున మనలో నొకర చ్చటికి బోవలయును. ఇట రామామణీనారాయణరావులను మనము వెంటనే బంధింప వలయు. ఆలసించిన వారు పాఱిపోవుదు" రని పల్కెను.

అది విని "ఓయీ! నేను మిక్కిలి యలసట చెందియున్నాను. నే నాయరణ్యమునకు మరలఁ బోఁజాలను. భటవర్గముతో నీవే యచ్చటికిఁ బొమ్ము నే నిచ్చటిపని సాధించెద" నని దొర పలికెను "మంచి దట్లే చేయుఁడు కాని మీ రిప్పుడే పోయి బంధింపవలెను. మీ రాలసించిన కార్యము వితథ మగును" అని కుటుంబరావు బోధించి దొరగారియొద్ద సెలవు గైకొని కొంతభటవర్గముతో నర ణ్యమున కలిగెను.

ఇంకను డెల్లవాఱకమునుపే బగ్గుదొర తనభటులతోఁ బోయి నారాయణరావుమందిరమును ముట్టడించెను. అతఁడు తనభటుల నారామభవనముచుట్టును కావలి యుంచి తాను లోని కరిగెను. బగ్గుదొర సజీవుఁడై మరలి వచ్చినాఁడని విని పురప్రజ లమితా నందము నొంది యాశ్చర్యముతో నచ్చటికి వచ్చి కాఁగలకార్యమున కెదురుచూచు చుండిరి. దొరగారు లోపలికి వచ్చుటఁ జూచి రామా మణి యానందాశ్చర్యములను సూచించుచు నతని సమీపించి "అయ్యా! మి మ్మెవరో చోరులు బంధించుకొని పోయిరని కొందఱును సంహారము గావించి రని కొందఱును జెప్పగా విని నే నెంతయును దుఃఖించితిని. మిమ్ము నిరపాయులనుగాఁ జేసినందు లకు భగవంతునికి నమస్కారములు. చిరకాలమునకుఁ దమదర్శన భాగ్య మబ్బినందుల కమితానందము నొందితిని" అని యెంతో ప్రేమ యుట్టిపడునట్లు పలికెను. బగ్గుదొర యామెవచనములను సరకుగొనక "రామామణీ! నీకపటప్రేమను చాలింపుము. నారా యణరా వెచ్చట నున్నాఁడో చెప్పుము. అతఁ డంత దుష్టహృద యుఁడని భావింప లేకపోయితిని. చతురవచనములచే నమ్మించి నన్ను మోసపుచ్చిన యాతుచ్ఛుఁ డిఁక నెట్లు బ్రతికిపోఁగలఁడో చూతము!" అని పల్కెను.

రామామణి "అయ్యా! అతఁడు దుష్టహృదయుఁడు కాఁడు. మీ కపకారము చేసె నన్ననవసరమై నాకు లేదు" అని యేమేమో పలుకుచుండ దొరగారు ముందు నారాయణరావును రప్పింపు మని చెప్పెను.

"అయ్యా! ఆయనజాడ నాకేమియును దెలియదు. అతఁడు నిన్నరాత్రి యింటికి రానే లేదు. మీ కనుమాన మున్నచో మా యిల్లంతయుఁ బరిశోధింపుఁడు" అని చెప్పి దొరగారిచేయి పట్టుకొని యాభవనము నంతను జూపెను. నారాయణరా వెచ్చటను గనఁబడ లేదు. దొరగా రందులకు మిక్కిలి విచారించుచుఁ గొందఱు పచ్చట నుండి తనభటుల నటఁ గావలియుంచి తా నింటికిఁ బోయెను. ఇంత లోఁ గుటుంబరావు బద్ధుఁడయినశ్రీనివాసును గొని మరలివచ్చి నారాయణరావు తప్పించుకొని పోయినట్లు విని మిక్కిలి దుఃఖితుఁడై దొరగారిని సందర్శించి నిట్టూర్పు పుచ్చి "అయ్యా! అచ్చట మాప్రయాసము వ్యర్థ మైనది. అచ్చట నెవ్వరును లేరు. ఆయిండ్లన్నియు శూన్యములై యుండెను. ఇచ్చట నారాయణరావు గూడఁ బాఱిపోయెనఁట గాదా? చిరకాలమునుండి నాచేసినకృషి యంతయును నిరర్థక మైనది." అని పలికెను.

"కుటుంబరావూ! నీవు చెప్పినట్లే చేసితిని. అతఁడు నిన్నరాత్రి యింటికి రానే లేదఁట!" ఆయిల్లంతయును బరిశోధించితిని. మఱేమియును లాభము లేకపోయినది" అని దొర పలికెను.

"పోనిండు. రామామణి యున్నదా?"

"ఉన్నది"

"అట్లయిన నామెను బంధించి కారాగారమున నుంపవలయును"

"సరియే, నీవు పోయి యట్లు చేయుము"

కుటుంబరావు వెంటనే పోయి రామామణిని బంధించి గారాగారమున నుంచెను. ఆమె గృహమునకు సర్వదా రక్షకభటవర్గమును గావలి యుంచెను.

౧౫

కుటుంబరావునందు దొరగారికిఁ గ్రమక్రమముగా గౌరవ మతిశయించుచుండెను. అతఁడేకార్య మాచరించినను గుటుంబరావుతో నాలోచింపకుండఁ జేయలేదు. అంతియకాక కుటుంబరావు చేయుకార్యమునకు దేనికి నడ్డు పెట్టలేదు. కాని యమాయకురాలును నిరపరాధురాలు నగు రామామణి బంధింపఁ గుటుంబరావెందులకుఁ గోరెనో దొరగారికిఁ దెలియ లేదు. అందుచేఁ గుటుంబరావును జూచి దొరగా రిట్లు ప్రసంగించిరి.

దొ:—కుటుంబరావూ! రామామణి కీక్రూరకృత్యములతో సంబంధ మున్నట్లు నీకు దృఢవిశ్వాసము కలదా!

కు:—నావాక్యములందుఁ దమకు నమ్మక మున్నచో నామె చేసినంత ఘోరములు పరు లెవ్వరును జేయలేదు.

దొ:—ఆమె మృదుసంభాషణమును, వినయమును, జూడఁగా నామె మిగుల నమాయికురా లని భావించుచున్నాను.

కు:—సామాన్యదృష్టి కామె యట్లే కనఁబడును. కాని యంతటి మాయావిని మఱి పుట్టదు. ఆమెయం దెంతసౌందర్య మున్నదో యంత క్రౌర్య మున్నది.

దొ:—నీ వెట్లు పరిశీలించితివి?

కు:—ఆమె చేష్టలచేతనే పరిశీలించితిని. అంతటి దుష్టురాలు మఱి యుండదు. ఆమె యేయుపాయముచేఁ జంపినదో చెప్పలేను. కాని శామ్యూల్యాలు ప్రాణములుదీసిన దామెయే. అతఁడు హృదయరోగముచేఁ జావలేదు. హృదయరోగ మైనను గొన్నినిమిషములకుఁ గాని ప్రాణము తీయదు. ఇది యట్లు కాదు. ఱెప్పపాటుకాలములోనే యతని ప్రాణము లెగిరి పోయినవి. అయిన నేమి? న్యాయస్థానములో ఋజువుపఱుచుట కాధారము లేమియును దొరకవు.

దొ:—ఇప్పుడు మనము చేయవలసిన దేమి?

కు:—రామామణిమందిరము నొకమాఱు పరిశోధించి రావలెను. శామ్యూల్యాలువధకుఁ గారణము తెలియక నామనస్సు మిక్కిలి తహతహపాటొందుచున్నది. ఆసౌధమును సావకాశముగాఁ బరిశీలించి వత్తము.

దొ:—మంచిది.

అనంతరము వారిరువురును, ఆరామమందిరమున కరిగిరి. కుటుంబరావు దానితలుపులు తెఱచి దొరగారిని కచ్చేరీచావడిలోనికిఁ దీసికొనిపోయి నాటివృత్తాంత మంతయు దెలిపెను. శామ్యూల్యాలు కూర్చున్నయాసనమును జూచి యతఁడచ్చటివస్తువులను బరిశీలించి "అయ్యో! కారణము దెలిసినది. రామామణి యెంతపని చేసినది" అని యాశ్చర్యపడఁ జొచ్చెను.

దొ:—ఓయీ! ఆకారణ మేమిటి!

కు:—ఈకుర్చీకాలికిఁ దీఁగెచుట్టుకొని యున్నది చూచితిరా!

దొ:—అవును.

కు:—అదియే శామ్యూల్యాలు ప్రాణములు దీసినది.

దో:— ఎట్లు?

కు:— చూడుడు. ఈతీగె పక్కగదిలో నున్న విద్యుచ్ఛక్తి యంత్రమున కమర్పఁబడి యున్నది. ఆమె తన న్యాలమున విద్యుచ్ఛక్తిని బ్రసరింపఁజేసి శాముల్యాలును జంపినది. లేకపోయిన నంత సులభముగా మరణము సంభవింపదు."

అని బోధించి యామందిరమం దున్నగదులన్నియుఁ బరిశీలించి చూచి "దొరగారూ! ఇం దెవ్వరును లేరు. ఈగదుల నన్నిటిని పరిశోధించి చూచి తలుపుల నేనే బంధించితిని. కాని యిందు మను ష్యసంచార మున్న ట్లున్నది. వంటయింటిలో నీదినము భుజించిన గురుతు లగపడు చున్నవి. కావున నారాయణరా వీగృహమునదాగి యున్నాఁ డన్నయనుమానము తలచూపు చున్నది." అని చెప్పి యాగదు లన్నియుఁ బరిశీలించిరి. మూలమూలలు వెదకిరి. కాని యేమియును లాభము లేకపోయెను. అనంతరము వారు యథాప్రకారముగాఁ దలుపులు బంధించి కార్యస్థానమున కరిగిరి. అక్కడఁ గుటుంబరావు దొరను జూచి "అయ్యా! నారాయణరావు దాగియున్నస్థలము రామామణికిఁదప్పక తెలియును. ఆమెను నిర్దయచిత్తముతో బాధించినచో నామె తద్వృత్తాంతమును దెలుపక మానదు. కావున నామెను మనభటుల కప్పగింపవలెను." అని చెప్పెను. దొరగారతఁడు చెప్పినట్లు చేసిరి.

పోలీసువారిబాధలు సామాన్యములు కావు. అవి భూలోకమందలి యమబాధలు. సుకుమారాంగి యగురామామణి యాబాధలను సహింపలేకపోవు చుండెను. ఆమె శరీరము మిగులఁ గృశించిపోయి యుండెను. ఆమె యట్టికష్టము లెన్నఁడు ననుభవింపకపోవుటయే కాక చూచి యైన నుండలేదు. ఆబాధ లనుభవించుటకంటె మరణమే మేలు. కాని యామెకు మరణింప నిష్టము లేదు. ఆబాధల

ను సహింపలేదు. దొరగారిదయను సంపాదించి యెట్లయినను దద్బాధలను దొలఁగించుకొనఁ గడుంగడు ప్రయత్నించెను. కాని లాభము లేకపోయెను. కేవలము దొరగారైనచోఁ దదీయ సౌందర్యవిలాసలకుఁ జిక్కియున్నవాఁడు కావున నామెకుఁ గొంతసాయపడియుండును. కాని యిప్పుడు తత్కార్యభారము దొరగారిపై లేదు. కుటుంబరావు వహించి యుండెను. అందుచే నామె నెఱవేఱుట కవకాశము లేకపోయెను.

ఒకనాఁడు దొర యామెను జూచి "రామామణీ! ఇఁక నీవు నారాయణరావుపై నాశ వదలుకొనుము. నీ వతనివృత్తాంతము చెప్పకపోయినను మేమే యెట్లో యతని నరసి పట్టుకొనక మానము. అతనిని దండింపక మానము. అతనితోఁ గూడి నీవు కాపురము చేయుట నట్టిది. ఇఁక నీవు ప్రతిదినమును మాభటులు పెట్టు బాధ లనుభవింపవలసినదే. బాగుగా నాలోచింపుము. నారాయణరావున్నతావు దెలుపుము. నీ వెన్నియో ఘోరకార్యము లాచరించినట్లు కుటుంబరావు నిదర్శనపూర్వకముగాఁ జెప్పుచున్నాఁడు. వానికి నీవు ఘోరదండనలపాలు గావలసివచ్చును. ఇంతయేల? నీవు మా కతని నప్పగించితివేని నీ కట్టిదండనములు గల్గకుండఁ జేయుదును. నామాటయందు నమ్మక ముంచి మా కీయుపకారము చేసి ప్రతిఫలము నొందుము" అని యిట్లా దొర మాటిమాటికిని బోధింప నారంభించెను.

అనంతరము రామామణి దూర మాలోచించి తా నాదొర చెప్పినప్రకారము చేయకపోయినఁ దన కాబాధలు తప్ప వని గ్రహించి క్రమక్రమముగా నారాయణరావునందలి ప్రేమపాశమును భేదించి యతనియెదుటఁ జేసినశపథము నుల్లంఘించి, తనప్రాణములు దక్కించుకొనవచ్చు నన్నయాశతో, దొరతనమువారి యున్నతోద్యో

గులలో నొకఁడగు బగ్గు హోరగారి ప్రేరిమ కిమ్మగావచ్చు నన్నకోర్కె తో, మృత్యువునోటిలోఁ బడనున్న నారాయణరావు తన్నేమియుఁ జేయలేఁ డన్న ధైర్యముతో నతఁడు దాగియున్న స్థలమును జెప్పివేసెను.

అంత కుటుంబరావు భటవర్గముతో నారాయణరావు మందిర మునకరిగి రామామణి చెప్పినట్లు నిలువుటద్దము తీసి చూడఁగా నారాయణరావు దాగియున్న భూవివరమునకు దారి గనఁబడెను. ఆదారికి నిలువుటద్దమే తలుపుగా నమర్పఁబడెను. అందుచే నది సాధారణముగాఁ బరులకుఁ దెలియరాలేదు అనంతరము కుటుంబరావు నారాయణరావును బంధించెను.

౧౭

చోరసంఘములోఁ బ్రధానులగు శ్రీనివాస నారాయణరావులు బద్ధులయిరి. న్యాయసభలో వారిని విమర్శించిరి. తప్పించుకొనననువగు మార్గము లేకపోవుటచే వారాయపరాధములు చేసిన ట్లంగీకరించిరి. హోరగారు మొదట రామామణికిఁ జేసిన వాగ్దానప్రకారమామెను విముక్తురాలిని గావింప యత్నించెను కాని కుటుంబరావాదుల కంగీకరింపలేదు. శామ్యూయేలును జంపిన దామెయే యని నిశ్చయించి యామెపై హత్యాపరాధమును మోపెను. ఆయపరాధమును ప్రత్యేకముగా విమర్శింపవలసి యుండెను. అదిగాక రామామణి చోరసంఘమునఁ జేరిన దన్నయంశముగూడ విమర్శింప

వలసి యుండుటచే నామెయు శ్రీనివాసనారాయణరావులతోఁ బాటు న్యాయసభకు వచ్చి యపరాధులు నిల్చుచోటున నిలిచి యుండెను. వాదప్రతివాదములవలన నామె చోరసంఘమునకుఁ జేరియుండలే దని నిర్ణయించి విడుదల చేసిరి. హత్యాపరాధమును మఱునాఁడు విమర్శింప నిశ్చయించుకొనిరి. పోలీసువారు న్యాయాధికారుల యనుమతిచొప్పున రామామణి నెప్పటియట్లు కారాగారమునకుఁ దీసికొనిపోవ నుండిరి.

విశ్వాసఘాతుకురా లయిన రామామణివలననే తన కట్టియిక్కట్టు సంభవించిన దని నారాయణరావు క్రోధానలముచే లోలోపలఁ గుతకుత యుడికిపోవు చుండెను. ఆవిమర్శనము కాఁగానే నారాయణరా వొకప్రక్కకుఁ దనచూపు పఱపెను. తనయపరాధవిమర్శనము నతిజాగరూకతతో వినుచు తననిమిత్తము నాటినాటి కశ్రుబిందువులు గార్చుచు రూపొందిన పతివ్రతవలె, మూర్తీభవించిన దుఃఖమువడువున నున్నకామాక్షి యతనికంటఁ బడెను. ఆమెను జూడఁగానే నారాయణరావు దుఃఖ ముద్రేకించెను. తనసన్నిధానమం దున్నరామామణిని జూడఁగానే క్రోధ మతిశయించెను. తోడనే యతనిహృదయసముద్రమున భావతరంగములు మహోన్నతములై విజృంభించి యొండొంటఁ గొట్టుకొన నారంభించెను. ఇఁక నతఁడు దుఃఖోద్రేకమును బట్టఁజాలక పోయెను. అతఁడు రామామణిని జూచి "ఓసీ విశ్వాసఘాతుకురాలా! ఎంతపని చేసితివి? అయ్యో! నీనిమిత్తమే కదా పతివ్రతాతిలక మగుకామాక్షిని విడిచితిని. నీనిమిత్తమే కదా కామాక్షిని మోసపుచ్చి ధనము తెచ్చితిని. అక్కటా! నీనిమిత్తమే కదా క్రైస్తవమతస్వీకారము గావించితిని. ఓసీ విశ్వాసహీనురాలా! సమస్తమునకును నిన్నే నమ్ముకొని వచ్చి నిన్నుఁ బెండ్లాడిన పాపిని విభునకుఁ జేసిన యుప

కారణ మిదియా? నీవు పోలీసువారికి నావృత్తమును జెప్పకపోయిన నా కిట్టికష్టము సంప్రాప్త మగునా? నీమైత్రి నపేక్షించి నీవే సర్వస్వ మని నమ్మికొన్న పతిప్రాణములు దీయఁ బాల్పడుటకంటె నిష్కపటానురాగము గలదాన వైనచో నీవు ప్రాణత్యాగము చేయరాదా? విద్యుచ్ఛక్తిసాయమున శ్యామ్యాలు ప్రాణములు పుచ్చుకొన్న దుష్టాత్మవు. అట్టినీవు నీచప్రాణరక్షణార్థము ప్రాణత్యాగము చేయ లేక పోతివా! నీవు చిరకాలము జీవింపఁ గోరుచున్నావా! ఓసీ హీనురాలా! ఎంత ఘోర మాచరించితివి? అయ్యో! మోసపోతిని. చెడితిని" అని పల్కుచు హరిణిపైకి లంఘించిన భీకరహర్యక్షంబుపగిది రామామణిని సమీపించి చేతియినుపసంకెలలతో గట్టిగా నామెతల పై మోఁదెను. నారాయణరావాఘోరణి వినుచు నేమఱిపాటున నున్న వారగుటచేఁ బురరక్ష భటు లాతని నిర్బంధింప లేక పోయిరి. అదివఱకే మిక్కిలి కృ చిపోయిన రామామణి వెంటనే నేలఁ బడిపోయెను. ఆమెన రక్తము చిమ్ముచుండెను. రక్షకభటులు చికిత్సనిమిత్త వైద్యశాలకుఁ గొనిపోయిరి.

అప్పుడు న్యాయాధికారి నారాయణరావు ర్యము చెంది "

దండింపఁ దలంచుకొనిరి. కాని యామెను భగవంతుఁడే దండనము చేసెను. నారాయణరావు కొట్టిన దెబ్బలవలన నామె మరణించెను.

తనభర్త యగునారాయణరావు దండితుఁడైనట్లు వినగానే బాలయోగిని మిగుల విచారించుచుఁ దీర్థయాత్రలకై పోయెను.

అంతకుమునుపే బఘ్నవారగారితోఁ జెప్పి కుటుంబరావు నిరపరాధు లగునవంతరావు మొదలగువారిని విముక్తులఁ గావించెను. వా రతనికిఁ గృతజ్ఞతను జూపుచుఁ బలువిధముల నతని ప్రతిభను నుతింపఁ జొచ్చిరి. కుటుంబరావు తనకుమారికను గోవిందరావున కిచ్చి వివాహము చేసె నని వేఱె చెప్ప నక్కఱ లేదు.

సమాప్తము

సాహితీపత్రిక. 239

సంవత్సరము చందా రు 3-0-0.

ఇది ఆంధ్రదేశములో 5 సంవత్సరములనుండి అవిచ్ఛిన్నముగా నడపబడు చున్న భాషావిషయిక మాసపత్రిక. ఈపత్రికలో మంచిమంచికథలు మనోజ్ఞమైనగీతములు ప్రకటింపబడు చుండును. ఆధునికకవితాపద్ధతులు తెలుసుకొనవలెనన్న సాహితి చదివితీరవలసినపత్రిక. ఈపత్రిక ననేకసార్లు భారతి, జన్మభూమి, ఆంధ్రపత్రిక మొదలగు తెలుగు దేశపత్రికారాజములు వేనోళ్ళపొగడి యున్నవి. తెలుగు దేశములో నున్న సుహృదయులెల్లరు ఈపత్రికనుగూర్చి సదభిప్రాయములను వెల్లడించియున్నారు. ఈపత్రికలపాతసంచికలు సంవత్సరములవరుసను సంపుటములుగా బైండుచేయబడి కొలదిప్రతులు మాత్రమే విక్రయమునకు సిద్ధముగా నున్నవి.

మొదటిసంపుటము (3సంచిక లేకలవు) దక్కనిబైండు	0-12-0
రెండవసంపుటము.	1-4-0
మూడవసంపుటము దక్కనిబైండింగు (6,7 సంచికలు లేవు)	2-8-0
నాల్గవసంపుటము (దక్కనిబైండు పూర్తిగావుంది)	3-6-0

కావలయువారు:—

మేనేజరు, శారదాభాండాగారముద్రాశాల, బెజవాడ

అని వ్రాయవలయును.

ఆంధ్రవాణీగ్రంథమాల, (అడ్రా)

240

నియమములు.

1. అపరాధపరిశోధక సాంఘికాదినవరస భరితంబులగు నవలలు, ప్రదర్శనార్హములగు చరిత్రాత్మక స్వకపోలిత దృశ్యకావ్యములు నాల్గుమాసముల కొకటిచొప్పున వెలువడుచుండును.

2. ఇందుఁ బ్రకటింపఁబడు గ్రంథములన్నియుఁ గొనుటకు నొప్పుకొనువారు శాశ్వతపు చందాదారులగుదురు.

3. శాశ్వతపు చందాదారులు ప్రవేశరుసుము నాల్గణాలుముందు చెల్లించినఁ జెల్లింపవచ్చును. లేదా, ప్రథమ వి. పి. తో రాఁబట్టుకొందుము.

4. ఈగ్రంథమాలకైదుగురు చందాదారులఁజేర్చు భాషాభిమానుల కిందు బ్రచురింపఁబడు గ్రంథములలోఁ దాముగోరుగ్రంథ ముచితముగా నిచ్చెదము.

5. గ్రంథములఁబంపుటకగు అంచెకూలి మొదలగు ఖర్చులన్నియును చందాదారులే భరింపవలయును.

6. కాబోవుచందాదారులు వెనుకటిగ్రంథములన్నియుఁ దప్పకకొనవలయునని నియమ మెంతమాత్రమునులేదు. వారుకోరుగ్రంథములు మాత్రమే చందాదారులవెలకుఁ బంపెదము. కాని క్రొత్తగా వెలువడు గ్రంథములు తప్పక పుచ్చుకొనవలయును.

దివాకర్ల సత్యనారాయణమూర్తి.
మేనేజరు, ఆంధ్రవాణీగ్రంథమాల.
అడ్రా, మాన్భూమ్‌జిల్లా.

* * ఉత్తమగ్రంథమాల * *

శ్రీ శివశంకర శాస్త్రి సంపాదితము

241

*

సంస్కృతము, ప్రాకృతము, పాలీ, జిందు మొదలగు ప్రాచీనభాషల యందలి యుత్తమగ్రంథములు క్రిందిశీర్షికల ప్రకారముగా నాంధ్రీకరించి యిందుఁ జేర్పఁ బడును. ప్రతిపుస్తకమునకు ఉపోద్ఘాతము, టిప్పణములు, అనుక్రమణికలు మొదలగునవి యుండును. ఆయా విషయములందుఁ బ్రవీణు లాంధ్రీకరించినవే ప్రకటింపఁబడును.

*

దర్శనములు, ధర్మగ్రంథములు, అలంకార కామ శిల్ప శాస్త్రములు, నాటక చంపూ పద్య గద్య కావ్యములు.

*

౧

ధర్మపదము

పాలీభాషనుండి ఆంధ్రీకృతము

ఇది శ్రీ౧౦౮ బుద్ధదేవ ముఖవినిర్గతము. ప్రపంచమునందలి మహోత్కృష్టధర్మగ్రంథసంజాతములోనిది. "త్రిపిట" కాంతర్గతము.

౨

కావ్యాలంకారసూత్రవృత్తి

శ్రీ వామనాచార్య విరచితము

సంస్కృతభాషనుండి తెలిఁగింపఁ బడినది. నూతనపద్ధతులపై రచించిన వ్యాఖ్య కలదు. ఎల్లరకును సుబోధమగు సరళశైలి.


[ఈ రెండు గ్రంథములును అచ్చులో నున్నవి.]

ప్రకాశకులు: సాహితీసమితి. తెనాలి



సరస్వతీ పవర్ ప్రెస్

రాజమహేంద్రవరము.



ఈముద్రాయంత్రము భాషాగ్రంథములు తెలుఁగు—సంస్కృతము—అరవము—ఇంగ్లీషుభాషలలో ముద్రింపఁదలఁచువారికి మిక్కిలియనువుగ నుండును. ఇందు పుస్తకములు చక్కఁగ సంస్కరించుపండితులు గలరు. మిక్కిలిచక్కఁగా ముద్రింపఁ దలఁచువా రందఱు నీముద్రాయంత్రమునఁ దమ గ్రంథములు ముద్రించుట మంచిది. మఱియు నితరములగు నచ్చుపను లన్నియు నిందు మిక్కిలిబాగుగఁ జేయఁబడును. అన్నిరకముల అచ్చుపనులు, ఎంగ్రేవింగుపనులు, బైండింగు పనులు మిక్కిలిసుందరముగాఁ జేయఁబడును.

విశేషాంశములు తెలిసికొనఁగోరువారు:—

శ్రీఅద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారు

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమహేంద్రవరము

243

సరస్వతీగ్రంథమండలి
రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు—నవలలు

ముచ్చటైన బొమ్మలతో-ముద్దులొలుకు క్యాలికోబైండుతో

రెండుమాసముల కొక్కటిగా వెలువడు చుండును.

నిబంధనలు.

1. ఇందుఁ జందాదారులుగఁ జేరువారు ప్రవేశరుసుముక్రింద ముందుగా రు 0-4-0 లు చెల్లింపవలయును.

2. ఇందు రెండేసిమాసముల కొక్కటిగ వెలువడుచుండు క్యాలికోబైండుగల ప్రతిగ్రంథమును రు 1-0-0 వెలకుఁ జందాదారులకుఁ బంపుచుందుము.

3. గ్రంథములఁ బంపుటకగుపోస్టేజి మొదలగు కర్చులన్నియును జందాదారులే భరింపవలయును.

4. చందాదారు లగువారు వెనుకటిగ్రంథముల నన్నియుఁ గొనవలయు నను నియమములేదు. కాని వారు కోరినచో వెనుకటి పుస్తకములు కూడ, జందాదారులవెలకే పంపుచుందుము. క్రొత్తగ వెలువడుచుండు గ్రంథములు మాత్రము చందాదారులు తప్పక పుచ్చుకొనుచుండవలెను.

5. ఇందుఁ బ్రకటింపఁబడు ననుబంధములు చందాదారులు తప్పక పుచ్చుకొనవలయునను నియమము లేదు. కోరినవారి కేపంపుచుందుము.

6. సంవత్సరము చందా అనగా ముందు ప్రకటింపఁబడుఆఱు పుస్తకములకు రు 7-2-0 లు ముందుగఁ బంపువారికి ఆఱుపుస్తకముల వఱకు ప్రతిపుస్తకమును అన్ రిజిష్టర్డుపార్శిలుగా పంపుచుందుము. అట్లు పంపినవారికి ఆఱుపుస్తకములకు చెల్లింపవలసిన మని ఆర్డరు కమీషను 0-12-0 లును రిజిష్టరు కర్చు 0-12-0 లును రు 1-8-0 కూడివచ్చును.

ఇం దీవఱకు ప్రకటింపఁబడిన గ్రంథములు. 244 చిత్రపటశోభితములు

ప్రేమసుందరి నవరసభరిత మగుసాంఘికనవల క్యాలికో బయిండు 272 పుటలు వెల చందాదారులకు రు 1-0-0 ఇతరులకు రు 1-8-0.

చోరశిఖామణి లోమహర్షకమగు డిటెక్టివునవల క్యాలికో బయిండు 197 పుటలు వెల చందాదారులకు రు 1-0-0 ఇతరులకు రు 1-8-0.

లక్ష్మీప్రసాదము నవరసభరితమగు సాంఘికనవల. ఇందుమూఢురాండ్రగు స్త్రీలవలన కుటుంబములందు సంభవించు కలహములును నాకలహములవలనఁ గలుగు కష్టపరంపరలు చక్కగా వర్ణింపఁబడినవి. క్యాలికో బయిండు 346 పుటలు వెల చందాదారులకు రు 1-0-0. ఇతరులకు రు 1-8-0.

హత్యారహస్యము జటిలమగు ఇతివృత్తముగల డిటెక్టివునవల. తుదివరకుదోషు లెవరో కనుగొనుటకువీలు లేకుండునటులదుండగులు పన్నినపన్నాగము లత్యంత భయంకరములు. వెల చందాదారులకు రు1-0-0 ఇతరులకు రు1-8-0

ఫాస్టు (ప్రథమభాగము) అధికారదుర్వినియోగము-అభేద్యములైనకోటలందుదురాచారుల దురంతములు-మహాప్రళయము రహస్యమువలన గలిగిన తీవ్రమనో వేదనము మున్నగు చిత్రవిచిత్రకల్పనా చమత్కృతులుగల యీసంపుటమున ప్రతిపుటయందు క్షణక్షణము బాలకమహాశయుల జిత్తరువులఁ గావించుచుండును. వెల చందాదారులకు 1-0-0 ఇతరులకు రు 1-8-0.

ఫాస్టు (ద్వితీయభాగము) ఈశ్వరకృపాతిశయము, భక్తసంరక్షణము, భాగవతవిజయము, విమలప్రేమాభిరాములగు సాధుయువతీయువజనుల కల్యాణము మున్నగు సత్యద్భుత ఘట్టము. వెల చందాదారులకు రు 1-0-0. ఇతరులకు రు 1-8-0



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA129B109
పుస్తకం పేరు	రహస్యభేదనము
తారీఖు	30/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	237
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	166,168,87
లేని పేజీలు	1,2.143 TO 146,123,124
తయారు చేసినది	Sowmya
పేజీలు విడదీసినది	Sowmya
స్కాన్ చేసినది	S. Lakshmi
పరీక్ష చేసినది	NANDINI
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good